www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 23 12 - 2024 | సంపుటి : 21 | సంచిక : 96 | పేజీలు : 12 + 8వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## అల్లు అర్జున్ ఇంటిపై
# రాళ్ల దాడి..

### జూబ్లీహిల్స్‌లో టెన్షన్ టెన్షన్..
### విద్యార్థుల ఆందోళన, అరెస్ట్



- రూ.10కోట్లు ఇస్తే పోయేదేముంది
- మనిషి చనిపోయాక ఐకాన్ స్టార్ అయితే ఏంటీ? సూపర్‌స్టార్ అయితే ఏంటీ?
- అల్లు క్షమాపణలు చెప్పాలి: మంత్రి వెంకట్‌రెడ్డి
- అల్లు అర్జున్, మోహన్ బాబు ఇష్యూలపై.. డీజీపీ జితేందర్ హాట్ కామెంట్స్
- రేవంత్ వ్యాఖ్యలపై స్పందించిన అల్లు ఫ్యాన్స్ మండిపాటు

పుష్ప 2 సినిమా హీరో అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి జరిగింది. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంపై గుర్తు తెలియని కొందరు దుండగులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ దాడికి పాల్పడిందెవరనే వివరాలు తెలియాల్సి ఉంది. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం, ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో అల్లు అర్జున్ ఎపిసోడ్ రోజుకో మలుపు తిరుగుతోంది.

తాజాగా అసెంబ్లీలో సంధ్య థియేటర్ వద్ద తోపులాట ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించడం, అల్లు అర్జున్ వైఖరిని తప్పుపట్టడంపై అల్లు అర్జున్ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. రేవంత్ వ్యాఖ్యలపై స్పందించిన అల్లు అర్జున్ తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని, శాసనసభలో రేవంత్ చెప్పినవన్నీ అవాస్తవాలని సీఎం పేరు ప్రస్తావించకుండా చెప్పారు. తనపై ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందన్నారు. అల్లు అర్జున్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలంటూ కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ దశలో అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి జరిగింది. ఓయూ జెఏసి విద్యార్థులు ఈ ఆందోళనకు దిగినట్లు తెలుస్తోంది.



### బౌన్సర్లకు సీపీ వార్నింగ్

12

సినిమాకు రూ.2వేలకోట్లు వసూలు చేశారని.. రూ.10కోట్లు ఇస్తే పోయేదేముందని ప్రశ్నించారు. ఐకాన్‌స్టార్‌ని అరెస్ట్ చేస్తారా? అని అంటున్నారని.. మనిషి చనిపోయాక ఐకాన్ స్టార్ అయితే ఏంటీ? సూపర్‌స్టార్ అయితే ఏంటీ? చట్టానికి ఎవరూ చుట్టాలు కాదన్నారు.

-మంత్రి వెంకట్‌రెడ్డి



02

---

### సజీవ దహనానికి
# యత్నం..

**రైతుపై రూ. 9.91 లక్షల జరిమానా!**

తమ భూమికి పరిహారం కోరుతూ సజీవ దహనానికి ప్రయత్నించిన రైతుపై రాజస్థాన్ పోలీసులు ఏకంగా రూ.9.91 లక్షల జరిమానా విధించారు. ఈ మేరకు నోటీసులు పంపించిన పోలీసులు వారంలోగా రైతు స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

2

స్థానిక మీడియా కథనాల ప్రకారం, ఝుంఝున్నూ జిల్లాకు చెందిన రైతు విద్యాధర్ యాదవ్, ఆయన కుటుంబసభ్యులు తమ భూమి తీసుకున్న శ్రీ సిమెంట్ కంపెనీ నుంచి పరిహారం కోరుతూ డిసెంబర్ 10న నిరసనకు దిగారు. నడిరోడ్డుపై చితి పేర్చుకుని సజీవ దహనానికి యత్నించారు. వారి ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. భారీగా బందోబస్తు ఏర్పాటు చేసి రైతు కుటుంబం యత్నాన్ని విఫలం చేశారు.



---

### మెదక్ చర్చిని సందర్శించిన
## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**మెదక్,(నినాదం):**

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మెదక్ జిల్లాలో పర్యటించారు. మెదక్ చర్చి ప్రారంభమై 100 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నుంచి వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో మెదక్ చర్చిని గవర్నర్ సందర్శించారు. చర్చిని మైత్రాన్ని కలియ తిరిగిన జిష్ణుదేవ్ వర్మ అక్కడ జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.



02

---

### దేశ ఇంధన వనరులను తీర్చడంలో
# సింగరేణి కీలక పాత్ర
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**పెద్దపల్లి,(నినాదం)**

దేశంలో ఇంధన వనరులను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మికులకు, సిబ్బంది, అధికారులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించి, మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కార్మికులు శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని కోరారు.

---

### చెన్నై ఎగ్మోర్
## రైలులో మంటలు..
గద్వాల స్టేషన్‌లో నిలిపివేత



➤ 2వ పేజీలో..

---

### కువైట్ ప్రధానిని
## ఆహ్వానించిన మోదీ



**ఢిల్లీ, (నినాదం):**

ప్రధాని నరేంద్రమోదీ కువైట్ ప్రధాని షేక్ అహ్మద్ అల్ అబ్దుల్లా అల్ అహ్మద్ అల్ సబా ను భారత దేశానికి ఆహ్వానించారు. కువైట్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ షేక్ అహ్మద్ అల్ అబ్దుల్లాతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశంపై ఆ సమావేశంలో చర్చించారు. రాజకీయ, వాణిజ్య, ఇంధన, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఎడ్యుకేషన్, టెక్నాలజీ, సాంస్కృతిక భాగస్వామ్యాలపై వీరిమధ్య చర్చ జరిగింది.

---



వసుంధర రాజే కాన్వాయ్‌లోని
## వాహనం బోల్తా..
పోలీసులకు గాయాలు

2

---

## నువ్వేమైనా పరామర్శించావా?

- అల్లుకు అండగా కేంద్రమంత్రి బండి సంజయ్..
- నువ్వేమైనా పరామర్శించావా..రేవంత్‌పై ఫైర్

**హైదరాబాద్, (నినాదం):**

సినీ ఇండస్ట్రీపై సీఎం రేవంత్ రెడ్డి పగబట్టారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. అనవసరంగా అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని మండిపడ్డారు. సంధ్య థియేటర్ ఘటనలో మహిళ మృతిచెందడం బాధాకరమని అన్నారు. ఆ విషయాన్ని అందరూ ఖండించారని తెలిపారు. మృతురాలి కుటుంబానికి అందరూ బాసటగా నిలిచారని చెప్పారు. శ్రీతేజ్ కోలుకోవాలని అంతా కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

voice



02

---

## సిగ్గుపడాలి...

అక్కడ ఒక ప్రాణం పోతే సినిమా వాళ్లు ఒక్కరైనా వెళ్లి పరామర్శించారా అని మండిపడ్డారు. ఇది సిగ్గుపడాల్సిన విషయమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తర్వాత మంత్రులు, కాంగ్రెస్ నాయకులు కూడా సినీ ఇండస్ట్రీపై రెచ్చిపోయి కామెంట్లు చేశారు. ఈ క్రమంలోనే జగపతి బాబు క్లారిటీ ఇస్తూ వీడియో పెట్టడం గమనార్హం.

voice



02

---

### భయం గుప్పిట్లో
# మన్యం

- వేడెక్కిన ఏజెన్సీ ..
- పోలీసుల ఆధీనంలో అటవీ గ్రామాలు
- రహదారులపై తనిఖీలు

### నివురుగప్పిన నిప్పులా ఏజెన్సీ
### ఆందోళనలో అటవీ గ్రామాల ప్రజలు



మావోయిస్టులకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహిస్తున్న ఆదివాసీలు

కొంతకాలంగా ములుగు జిల్లా ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న వరుస సంఘటనలతో ఏజెన్సీ ప్రాంతమంతా భయం గుప్పెట్లో ఉంది. ఒక రకంగా చెప్పాలంటే ఈ ప్రాంతంలో గత కొద్ది రోజులుగా అప్రకటిత రెడ్ అలర్ట్ కొనసాగుతున్నది. మన్యమంతా పోలీసు గుప్పెట్లో ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలంతా బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ మధ్య కాలంలో జరిగిన నక్సలైట్లు, పోలీసుల పరస్పర సంఘటనల తో ఏజెన్సీ అంతా నివురుగప్పిన నిప్పులా ఉంది.

-మంగపేట, (నినాదం)

మంగపేటలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నపోలీసులు



**వేడెక్కిన ఏజెన్సీ ..**

ఓ ప్రక్క పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో నక్సల్స్ ఆదివాసీ లను హత్యచేయడం, మరో ప్రక్క పోలీసులతో జరిగిన ఎదురు కాల్పులలో మావోయి స్టులు మృతి చెందడం, వీటికి తోడు ఏటూరు నాగారం ఏజెన్సీ ప్రాంతంలో పులి సంచరించడం వంటి సంఘటనల నేపథ్యంలో గతకొద్ది రోజులుగా ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతం వేడెక్కింది. నవంబర్ 21 న పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో వాజేడు మండలం పెనుగోలు కాలనీలో

➤ 2వ పేజీలో..

---

### ఇలాంటి ఘటనలను ఎవరూ ప్రోత్సహించకూడదు
### అల్లు అరవింద్



**హైదరాబాద్, (నినాదం):**

సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓయూ జేఏసీకి చెందిన పలువురు నాయకులు విధ్వంసం సృష్టించారు. ఇంటి ప్రహరీ గోడ దూకి.. ఇంటి లోపలికి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. రేవతి మృతికి కారణం అల్లు అర్జున్ అంటూ నినదించారు. ఆ తర్వాత సమాచారం అందుకున్న పోలీసులు సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని.. స్టేషన్‌కు తరలించారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడారు.

➤ 2వ పేజీలో..

---

### పోలీసు సంక్షేమానికి
# ప్రాధాన్యత
### రాష్ట్ర డిజిపి డా' జితేందర్

కరీంనగర్‌లో ఏసీ కన్వెన్షన్ హాలు, కెఫే ప్రారంభం

సిపి మహంతికి డిజి ప్రశంస



**కరీంనగర్, (నినాదం):**

పోలీసుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని డిజిపి జితేందర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన కరీంనగర్ కమిషనరేట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు కుటుంబాలకోసం స్థానికంగా ఏర్పాటుచేసిన నూతన అస్త్ర కన్వెన్షన్ సెంటర్,ది కాప్ కెఫేలను డిజిపి ప్రారంభించారు. అనంతరం సందర్భాన్నుద్దేశించి ఆయన మాట్లాడారు.

➤ 2వ పేజీలో..

---

## తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తోంది: ఎమ్మెల్సీ కవిత

తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని.. ఈ చర్యను యావత్ తెలంగాణ సమాజం కలిసికట్టుగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ మహిళలను, పండుగలను అవమానించారని ధ్వజమెత్తారు.

తెలంగాణ తల్లి అందరి అమ్మ వంటిదని.. ఆ తల్లిని కాపాడు కుందామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఎన్నారై విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈఆన్‌లైన్‌సమావేశంలో వివిధ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎన్నారై విభాగం మహేశ్ బిగాల సమన్వ యకర్తగా వ్యవహరిం చారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైలు పోషించిన పాత్రను

➤ 2వ పేజీలో..



---

### టిక్‌టాక్‌కు వరుస షాక్‌లు..
అల్బేనియాలోనూ నిషేధం..!

యాప్‌లో చెత్త మాత్రమే కనిపిస్తుందని ప్రధాని..!




➤ 2వ పేజీలో..

నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, తెలంగాణ
23 డిసెంబర్ 2024
www.ninadam.co.in

# తెలంగాణ అస్థిత్వాన్ని ప్రభుత్వం దెబ్బతీస్తోంది

మరవలేమ న్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో అవహేళనలకు గురైనా కూడా తెలంగాణ తల్లి మనతో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లికి ఉద్యమ కారులు, కవులు, కళాకారులు కలిసి రూపం ఇచ్చారని, అలాంటి తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జొన్నలు, మక్కలు విదేశాల్లో కూడా పండుతాయని, అలాంటప్పుడు అవి తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమంటూ ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. విగ్రహం మార్చడం విషయంలోనూ ప్రభుత్వం గోప్యత పాటించిందని, ప్రజల ఆమోదం ఉన్నట్లయితే గోప్యత ఎందుకు పాటించినట్లని ప్రశ్నించారు.

ఉద్యమ తెలంగాణ తల్లి కోసం మరొక పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లిపై ప్రేమతో విగ్రహ ప్రతిష్టాపన కోసం అనేక గ్రామాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని వెల్లడించారు. కొత్త తెలంగాణ తల్లికి గెజిట్ జారీ చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భారత మాత, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు కూడా గెజిట్ ఉందా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నారైలు మాట్లాడుతూ బతుకమ్మకు పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడానికి ఎమ్మెల్సీ కవిత ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని తిప్పికొట్టడంలో తాము కూడా భాగస్వాములవుతామని ప్రకటించారు.

ప్రపంచవ్యాప్తంగా వివిధ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండగుతామని, మన సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం కృషి చేస్తామన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లిని రక్షించుకునే క్రమంలో తమ వంతు సాయం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, జాగృతి రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, వివిధ దేశాల బీఆర్ఎస్, జాగృతి నాయకులు జ్యోతి ముద్దం, నవీన్ రెడ్డి, నాగెందర్ రెడ్డి, సుమన్ బల్మూరి, నాగరాజు గుర్రాల, కల్యాణ్ కాసుగంటి, నందిని, అనిల్ శ్రీకర్, శేఖర్, కిశోర్, ప్రభాకర్, సంపత్, రవి దన్నపునేని, హరి ప్రసాద్, శ్వేత, ఆదర్శ, సుకృతి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# నువ్వేమైనా పరామర్శించావా?

ఎంఐఎంతో కలిసి సినిమా లెవల్‌లో సీఎం రేవంత్ రెడ్డి కట్టు కథ అల్లారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. సమస్య ముగిసిన తర్వాత కూడా ఎంఐఎం సభ్యుడితో సీఎం మళ్లీ లేవనెత్తారని చెప్పారు. పక్కా ప్లాన్ ప్రకారం అసెంబ్లీ వేదికగా సినీ ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేశారని ఆరోపించారు. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలుచేశారని మండిపడ్డారు.

గురుకులాల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు చనిపోతున్నారని.. వారిని ఏనాడైనా పరామర్శించారా అని సీఎం రేవంత్ రెడ్డిని బండి సంజయ్ ప్రశ్నించారు. ఆ మరణాలకు మీరు బాధ్యత వహించారా అని నిలదీశారు. మీకో న్యాయం.. ఇతరులకో న్యాయమా అని మండిపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ కక్ష సాధింపులు మానుకోవాలని హితవు పలికారు.

# సీఎంకు అల్లు క్షమాపణలు చెప్పాలి.. మంత్రి వెంకట్‌రెడ్డి

సినీ నటుడు అల్లు అర్జున్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తన ఇమేజ్ డ్యామేజ్ చేశారంటూ సీఎం వ్యాఖ్యలపై ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు లీగల్ టీమ్ ఒప్పుకోలేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే ఇమేజ్ దెబ్బతిన్నదని అంటున్నారని విమర్శించారు. తెలంగాణలో ఇక సినిమాల బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. మహిళా కుటుంబానికి అల్లు అర్జున్ పరిహారం కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. సినిమాకు రూ. 2వేలకోట్లు వసూలు చేశారని.. రూ. 10కోట్లు ఇస్తే పోయేదేముందని ప్రశ్నించారు. ఐకాన్‌స్టార్‌ని అరెస్ట్ చేస్తారా? అని అంటున్నారని.. మనిషి చనిపోయాక ఐకాన్ స్టార్ అయితే ఏంటీ? సూపర్‌స్టార్ అయితే ఏంటీ? చట్టానికి ఎవరూ చుట్టాలు కాదన్నారు. హీరో అయినా.. ఎమ్మెల్యే అయినా చట్టానికి అందరూ సమానమేనన్నారు. బాధిత కుటుంబానికి రూ. 20కోట్లు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీరు రూ.వేల కోట్లు ఖర్చు పెట్టి సినిమా తీస్తే మాకేం సంబంధం అని ప్రశ్నించారు. దేశభక్తులు, తెలంగాణపై సినిమాలు తీస్తేనే బెనిఫిట్స్ కల్పిస్తామన్నారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. ఎవరు చెప్పినా వినేది లేదన్నారు. అల్లు అర్జున్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా స్పందించిన విషయం తెలిసిందే.

### అల్లు,మోహన్ బాబు ఇష్యూలపై.. డీజీపీ జితేందర్ హాట్ కామెంట్స్



కరీంనగర్: సినిమా నటులు అల్లు అర్జున్, మంచు మోహన్ బాబు ఘటనలపై తెలంగాణ డీజీపీ జితేందర్ స్పందించారు. మహిళలు ,పిల్లల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు. బాధితులకు మేము సపోర్ట్ చేసి సాయం అందిస్తామని అన్నారు. హీరోలు స్థానిక పరిస్థితులకు అనుకులంగా వ్యవహరించాలని అన్నారు. అత్యుత్సాహం ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మోహన్ బాబుది వారి కుటుంబ సమస్య అని తెలిపారు. వాళ్ళు వాళ్లు మాట్లాడుకుంటే పర్వాలేదని అన్నారు. ఇంటి సమస్య కాబట్టి వాళ్లే పరిష్కరించుకోవాలని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు.

#### విద్యార్థుల ఆందోళన, అరెస్ట్

సంధ్య థియేటర్‌లో తోపులాట ఘటనకు, రేవతి మృతికి అల్లు అర్జున్ కారణమంటూ ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో అల్లు అర్జున్ ఇంటిముందు ఆందోళణ నిర్వహించారు. ఇంటి లోపలకి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించారు. కొందరు దుండగులు అల్లు అర్జున్ నివాసంపై రాళ్లు విసిరారు. రేవతి చావుకు అల్లు అర్జున్ కారణమంటూ నినాదాలు చేశారు. రేవతి కుటుంబానికి తక్షణమే రూ.కోటి సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిరసనకారులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

#### అల్లు అర్జున్ ఎపిసోడ్‌పై పోలీసుల క్లారిటీ

డిసెంబర్4వ తేదీన సంధ్య థియేటర్‌కు అల్లు అర్జున్ రావడంతో భారీగా అభిమానులు తరలివచ్చారని, థియేటర్ లోపలకు వెళ్లేందుకు, హీరోను చూసేందుకు ఫ్యాన్స్ ప్రయత్నించడంతో తోపులాట జరిగిందని ఏసీపీ సంతోష్ చెప్పారు. తోపులాటలో దురదృష్టవశాత్తు ఓ మహిళ మృతి చెందిందని, ఓ బాలుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారనే విషయాన్ని అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్‌కు చెప్పామన్నారు. అల్లు అర్జున్‌కు విషయం చెప్పేందుకు ప్రయత్నించగా థియేటర్ యాజమాన్యం, మేనేజర్ అంగీకరించలేదని, తాము సమాచారం చేరవేస్తామని చెప్పి చేరవేయలేదన్నారు. తొక్కిసలాట తర్వాత థియేటర్ నుంచి బయటకు వెళ్లిపోవాలని అల్లు అర్జున్‌కు ఎంత చెపపినా వినిపించుకోలేదన్నారు. డీసీపీ ఆదేశాలతో తాను అల్లు అర్జున్ దగ్గరకు వెళ్లి విషయం చెప్పామన్నారు. సినిమా చూసిన తర్వాత వెళ్తానని చెప్పారని, ఆ తర్వాత 10 నుంచి 15 నిమిషాల సమయం ఇచ్చామన్నారు. చివరకు డీసీపీతో వెళ్లి అల్లు అర్జున్‌ను బయటకు తీసుకువచ్చామని ఏసీపీ రమేశ్ తెలిపారు.

#### జూబ్లీహిల్స్‌లో..

కాంగ్రెస్ నేత, హైదరాబాద్ మాజీ డిజ్యూటీ మేయర్ బాబా పసియుద్దిన్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండలో అల్లు అర్జున్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అల్లు అర్జున్ తన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ కేటీఆర్ డైరెక్షన్‌లో నటిస్తున్నారని బాబా పసియుద్దిన్ విమర్శించారు. మీడియా సమావేశంలో అల్లు అర్జున్ మాట్లాడిన స్క్రిప్ట్ కేటీఆర్ రాసిచ్చిందేనన్నారు. జైలు నుంచి విడుదలయ్యాక అల్లు అర్జున్‌తో కేటీఆర్ టచ్‌లో ఉన్నారని ఆరోపించారు. డ్రామారావు నాటకాలు ఎలా ఉంటాయో 20 ఏళ్ల పాటు తాను దగ్గరగా చూశానన్నారు.

## ఇలాంటి ఘటనలను ప్రోత్సహించకూడదు

సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓయూ జేఏసీకి చెందిన పలువురు నాయకులు విధ్వంసం సృష్టించారు. ఇంటి ప్రహరీ గోడ దూకి.. ఇంటి లోపలికి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. రేవతి మృతికి కారణం అల్లు అర్జున్ అంటూ నినదించారు. ఆ తర్వాత సమాచారం అందుకున్న పోలీసులు సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని.. స్టేషన్‌కు తరలించారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ మా ఇంటి ముందు జరిగిన ఘటన అందరూ చూశారన్నారు. తాము సంయమనం పాటించాల్సిన సమయమని.. అందుకే అదే పాటిస్తున్నామన్నారు. ఇంటికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారని.. దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఎవరైనా గొడవ చేయడానికి వస్తే పోలీసులు తీసుకెళ్లడానికి సిద్ధంగానే ఉన్నారని తెలిపారు. ఎవరూ ఇలాంటి దుశ్చర్యలను ప్రేరేపించకూడదని.. ఇలాంటి ఘటన ఎవరికీ జరుగకూడదన్నారు. తొందరపడి ఎలాంటి చర్యలకు దిగొద్దని.. దయచేసి అర్థం చేసుకోవాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు.

## కువైట్ ప్రధానిని ఆహ్వానించిన మోదీ

ప్రధాని నరేంద్రమోదీ కువైట్ ప్రధాని షేక్ అహ్మద్ అల్ అబ్దుల్లా అల్ అహ్మద్ అల్ సబా ను భారత దేశానికి ఆహ్వానించారు. కువైట్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ షేక్ అహ్మద్ అల్ అబ్దుల్లాతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశంపై ఆ సమావేశంలో చర్చించారు. రాజకీయ, వాణిజ్య, ఇంధన, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఎడ్యుకేషన్, టెక్నాలజీ, సాంస్కృతిక భాగస్వామ్యాలపై వీరిమధ్య చర్చ జరిగింది. రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ సమావేశంలో ఇరు దేశాల అధినేతలు నిర్ణయించారు. వివిధ రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్ఠం చేసుకునేందుకు కువైట్ బృందం ఒకసారి భారత్‌లో పర్యటించాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆహ్వానించారు. భారత విదేశాంగ శాఖ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించింది.

## వసుంధర రాజే కాన్వాయ్‌లో..

**జైపూర్:** బీజేపీ సీనియర్ నాయకురాలు వసుంధర రాజే కాన్వాయ్‌లోని పోలీస్ వాహనం బోల్తా పడింది. ఈ సంఘటనలో నలుగురు పోలీసులు గాయపడ్డారు. వెంటనే స్పందించిన ఆమె గాయపడిన పోలీసులను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. రాజస్థాన్‌లోని పాలి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మాజీ సీఎం వసుంధర రాజే ఆదివారం ఆ జిల్లాలోని బాలి గ్రామానికి వచ్చారు. మంత్రి ఒటారం దేవాసి తల్లి మరణంపై సంతాపం తెలిపారు. అనంతరం వసుంధర రాజే తన కాన్వాయ్‌లో తిరుగు ప్రయాణమయ్యారు. కాగా, రోహత్, పానిహరి క్రాస్‌రోడ్ సమీపంలో బైక్‌ను తప్పించే క్రమంలో వసుంధర రాజే కాన్వాయ్‌లోని పోలీస్ వాహనం బోల్తాపడింది. దీంతో ఆ వాహనంలోని నలుగురు పోలీసులు గాయపడ్డారు. ఇది గమనించిన వసుంధర రాజే వెంటనే తన కారు ఆపించి కిందకు దిగారు. గాయపడిన పోలీసులను అంబులెన్స్‌లో బాలి ఆసుపత్రికి తరలించేందుకు ఆమె సహకరించారు. పాలి జిల్లా ఎస్పీ ఈ విషయాన్ని ధృవీకరించారు.

## అధికారం ఉందని అసెంబ్లీ సాక్షిగా ..

**హైదరాబాద్:** అధికారం ఉందని అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెబితే నిజమవుతాయా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ కాలేదని రైతన్నలు ఇంకా రోడ్డెక్కుతున్నారని చెప్పారు. వందశాతం రుణమాఫీ అయిందని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని శాసన సభ సాక్షిగా సవాల్ విసిరితే స్వీకరించకుండా ప్రభుత్వం తోక ముడిచిందని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతన్నలకు సర్కార్ ఏం సమాధానం చెబుతుందని నిలదీశారు. రుణమాఫీ జరిగితే రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేయాల్సిన కర్మ రైతన్నలకు ఎందుకన్నారు. పోరాటాల గడ్డ ఇంద్రవెల్లి, అడవుల తల్లి ఆదిలాబాద్‌కు రా పోదామని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ధనోరా రోడ్డు మీద కూసున్న రైతుల ముందే మీ మాయల మాఫీ లెక్కలు తేల్చుదామన్నారు. రుణమాఫీ మాయ, రైతుభరోసా రూ. 7500, తులం బంగారం, మహిళలకు రూ. 2500 , ఆసరా పింఛన్లు రూ. 4 వేలు , దివ్యాంగుల ఫించన్లు రూ. 6 వేలు అంతా మాయ అంటూ ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు.

## సజీవ దహనానికి యత్నం..

అయితే, రైతు కుటుంబం ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడటంతో ఆ మొత్తం చెల్లించాలంటూ విద్యాధర్ యాదవ్‌కు నోటీసులు పంపించారు. నిరసనను అదుపు చేసేందుకు ఏఎస్పీ, డీఎస్పీ సహా 99 మంది పోలీసులను మోహరించాల్సి వచ్చిందని తమ నోటీసుల్లో పేర్కొన్నారు. పోలీసు వాహనాలను కూడా ఏర్పాటు చేయాల్సి వచ్చిందని చెప్పారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పడిందన్నారు. కాబట్టి, సదరు రైతు రూ. 9,91,577 నగదును ఎస్పీ కార్యాలయం అకౌంట్స్ బ్రాంచ్‌లో జమ చేయాలని ఆదేశించారు. ఈ మొత్తం చెల్లించని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అయితే, రైతు నిరసనల నేపథ్యంలో సిమెంట్ కంపెనీ పరిహారం కింద రూ. 3 కోట్లు చెల్లించేందుకు అంగీకరించింది. ఈలోపు పోలీసులు ఇలా నోటీసులు జారీ చేయడంతో రైతు కుటుంబానికి షాక్ తగిలింది. ఈ అంశంపై జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిబంధనల ప్రకారమే నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు. రైతుకు ఏడు రోజుల సమయం కూడా ఇచ్చినట్టు చెప్పారు. అయితే, సజీవ దహనానికి యత్నించిన కేసులో ఇంతటి జరిమానా విధించడం రాష్ట్రంలో ఇదే తొలిసారి కావడంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

# రేవతి కుటుంబాన్ని నేను పరామర్శించా..

### సీఎం రేవంత్ రెడ్డికి జగపతి బాబు క్లారిటీ

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణిస్తే సినిమా వాళ్లు ఒక్కరైనా వెళ్లి పరామర్శించారా అని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు జగపతి బాబు స్పందించారు. ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించానని బయటపెట్టారు. కానీ ఈ విషయాన్ని తానెక్కడ పబ్లిసిటీ చేసుకోలేదని వివరించారు. ఈ మేరకు ఒక వీడియోను రిలీజ్ చేశారు. ” సినిమా షూటింగ్ ముగించుకుని ఊరి నుంచి రాగానే బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆస్పత్రికి వెళ్లానని జగపతిబాబు ఆ వీడియోలో తెలిపారు. చికిత్స పొందుతున్న బాలుడి తండ్రి, సోదరిని పలకరించాలని అనిపించి అక్కడికి వెళ్లానని చెప్పారు. అందరి ఆశీస్సులతో త్వరగానే బాలుడు కోలుకుంటాడని వారికి భరోసా ఇచ్చానని పేర్కొన్నారు. అందరికంటే ఎక్కువ ఎఫెక్ట్ అయ్యింది ఆ కుటుంబమే కాబట్టి తన వంతుగా సపోర్టు చేయాలని అనుకున్నానని తెలిపారు. కాకపోతే దాన్ని పబ్లిసిటీ చేయలేదని క్లారిటీ ఇచ్చారు. అందుకే ఈ విషయం ఎవరికీ తెలియలేదని అన్నారు. దానిపై క్లారిటీ ఇచ్చేందుకే ఈ వీడియో పెడుతున్నానని చెప్పారు. జైలు నుంచి వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు సినిమా వాళ్లు ఇంటి ముందు క్యూ కట్టారని మండిపడ్డారు. అల్లు అర్జున్‌కు కాళ్లు పోయాయా? చేతులు పోయాయా? కిడ్నీలు పాడయ్యాయా? ఎందుకు ఆయన్ను పరామర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఒక ప్రాణం పోతే సినిమా వాళ్లు ఒక్కరైనా వెళ్లి పరామర్శించారా అని మండిపడ్డారు. ఇది సిగ్గుపడాల్సిన విషయమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తర్వాత మంత్రులు, కాంగ్రెస్ నాయకులు కూడా సినీ ఇండస్ట్రీపై రెచ్చిపోయి కామెంట్లు చేశారు. ఈ క్రమంలోనే జగపతి బాబు క్లారిటీ ఇస్తూ వీడియో పెట్టడం గమనార్హం.

## చెన్నై ఎగ్మోర్ రైలులో మంటలు..

### గద్వాల స్టేషన్‌లో నిలిపివేత

గద్వాల, గద్వాల రైల్వేస్టేషన్‌లో చెన్నై ఎగ్మోర్ రైలును అధికారులు నిలిపివేశారు. అకస్మాత్తుగా రైలు ఎక్స్‌ప్రెస్ బోగీలో నుంచి దట్టంగా పొగలు వ్యాపించాయి. దాంతో అధికారులు వెంటనే రైలును ఆపి.. ప్రయాణికులను దింపివేశారు. కాచిగూడ నుంచి చెన్నైకి బయలుదేరిన రైలులో మంటలు చెలరేగాయి. ఎక్స్‌ప్రెస్ రైలులోని ఎనిమిదో నెంబర్ ఏసీ బోగీలో పొగలు అలుముకున్నాయి. ఈ ఘటనతో ఒక్కసారిగా ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో తెలియక కేకలు వేశారు. ఆ తర్వాత అధికారులు ప్రయాణికులను బోగీల నుంచి ప్రయాణికులను దింపారు. అసలు రైలులో పొగలు రావడానికి కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం అధికారులు ఘటనపై విచారణ జరుపుతున్నారు.

## ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించిన కవిత..



**హైదరాబాద్, (నినాదం):** బీఆర్ఎస్ పార్టీ కీలక నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఆదివారం ఉదయం సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారుల వేదమంత్రాల ద్వారా అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో ఇటీవలే అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠాపన జరిగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ కవిత తన పరివారంతో కలిసి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో తొట్టెల ఊరేగింపు ఘనంగా జరిగింది.

# మెదక్ చర్చిని సందర్శించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**మెదక్:** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మెదక్ జిల్లాలో పర్యటించారు. మెదక్ చర్చి ప్రారంభమై 100 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నుంచి వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యం లో మెదక్ చర్చిని గవర్నర్ సందర్శించారు. చర్చిని మెుత్తాన్ని కలియ తిరిగిన జిష్ణుదేవ్ వర్మ అక్కడ జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంత రం యేసుక్రీస్తు, చర్చిని ఉద్దేశించి ప్రసంగిం చారు. ఆ తర్వాత అక్కడ్నుంచి కొల్చారం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చేరుకు న్నారు. గవర్నర్‌కి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఘనస్వాగతం పలికారు. పాంశాలకు చేరుకున్న జిష్ణుదేవ్ వర్మ అక్కడ విద్యార్థులను కలిసి ముచ్చటిం చారు. ఆహారం, వసతి సహా పలు అంశాలపై ఆరా తీశారు. అనం తరం విద్యార్థులతో కలిసి గవర్నర్ భోజనం చేశారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లా డుతూ.. “శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మెదక్ చర్చిని దర్శించుకో వడం చాలా సంతోషంగా ఉంది. చర్చి వందేళ్లు పూర్తి చేసుకోవడం చాలా గొప్ప విషయం. యేసుక్రీస్తు ప్రేమను ఈ చర్చి వందేళ్లుగా పంచు తోంది. జీసస్ ఏ విధంగా మనల్ని ప్రేమి స్తాడో, అదే విధంగా మనం ఇతరులను ప్రేమించాలి. బాలికలకు రెసిడెన్షియల్ స్కూల్స్ బంగా రు భవిష్యత్ ఇవ్వాలని మనసారా కోరు తున్నా. మంచి సంస్కృతి, సంప్రదాయా లతో విద్యార్థులు సమాజంలో ఎదగాలి. కలలు సాకారం చేసుకునేందుకు నిరం తరం శ్రమించాలి. క్రీడలలో బ్యాడ్మింటన్ క్రీడ అంటే నాకు చాలా ఇష్టం. నాకు భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శం. దేశ భవిష్యత్తుకు మీరు పునాదిలాంటి వారు. సమస్యలను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించాలి. విద్యాలయాలు దేవాలయాలతో సమానం. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో మెసుగుతూ అభివృద్ధిలోకి రావాలి. మంచి ప్రవర్తనతో చిన్నారులు భవిష్యత్‌కు మార్గనిర్దేశం చేసుకోవాలని” చెప్పారు. కాగా, మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ఈనెల 25న క్రిస్మస్ సందర్భంగా జరిగే వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొనున్నారు. ఆదివారం నుంచే వందేళ్ల పండగ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఇప్పటికే వివిధ ప్రాంతాల నుంచి చర్చికి పెద్దఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఈనెల 23న సోమవారం నాడు చర్చి ఆవరణలో ప్రత్యేక కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో జీసస్ జన్మ వృత్తాంతాన్ని తెలిపే నాటక ప్రదర్శనలు, ప్రత్యేక ప్రార్థనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# భయం గుప్పిట్లో మన్యం



మావోయిస్టులకు వ్యతిరేకంగాధర్నా నిర్వహిస్తున్న ఆదివాసీలు





ఉయిక రమేష్ , ఉయిక అర్జున్ అనే ఇద్దరు ఆదివాసీలను మావోయిస్టులు గొడ్డళ్ళతో నరికి హత్య చేశారు. నవంబర్ 30 న ఏటూరునాగారం మండలం చల్పాక గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో ఏడుగురు మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు కీలక నేత బద్రు అలియాస్ పాపన్న హతమయ్యారు. మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసీ ఐక్య వేదిక పేరుతో మంగపేట, వాజేడు మండలాలావు పలు చోట్ల పోస్టర్లు వెలిశాయి. డిసెంబర్ 2 నుండి డిసెంబర్ 8 వరకు పీ.ఎల్.జీ.ఏ వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు. పౌరహక్కుల సంఘాలకు, మావోయిస్టులకు వ్యతిరేకంగా ఏటూరునాగారం ఐటీడీఏ ఎదుట ఆదివాసీలు రోడ్డుపై బైటాయించి ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించారు. ఇలాంటి సంఘటనలు ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతంలో ఇటీవల చోటు చేసుకున్నాయి.

#### పోలీసుల ఆధీనంలో అటవీ గ్రామాలు.. .

ఈ వరుస ఘటనల నేపథ్యంలో ఏటూరునాగారం సబ్ డివిజన్ లోని పలు అటవీ గ్రామాలు పోలీసుల ఆధీనంలోకి వెళ్ళిపోయాయి. ఏజెన్సీలోని అటవీ గ్రామాలలో పోలీసు బలగాలు నిత్యం తిరుగుతున్నాయి. అటవీ ప్రాంతాలలో ముమ్మరంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. గొత్తి కోయ గూడెంలపై ప్రత్యేక దృష్టి సారించారు. కొత్త వ్యక్తులు, అనుమానితులు సంచరిస్తున్నారా అనే దానిపై కూడా నిఘా పెట్టారు.

#### రహదారులపై తనిఖీలు.

మావోయిస్టులకు ఒకప్పుడు గట్టి ప్రాబల్యం ఉన్న ఖమ్మం, కరీంనగర్, వరంగల్ ( కేకే డబ్ల్యూ ) ఏరియాలోని ఎక్కువ ప్రాంతం ఇప్పుడు ఏటూరునాగారం ఏజెన్సీలోనే ఉంది. దీంతో మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం ( నూగూరు ) మండలాలలోని గొత్తికోయ గూడెంలలో కార్డన్ సెర్చ్, రహదారులపై వాహన తనిఖీలు చేపడుతున్నారు. అనుమానిత వ్యక్తులెవరైనా కనిపిస్తే పోలీసులకుసమాచారం ఇవ్వాలని చెపుతున్నారు. ఫెర్రీ పాయింట్లపై కూడా పోలీసులు దృష్టి పెట్టారు.

#### నివురు గప్పిన నిప్పు.

పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో నక్సల్స్ ఆదివాసీలను హత్యచేయడం, పోలీసులతో జరిగిన ఎదురు కాల్పులలో మావోయిస్టులు మృతి చెందడం, ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతంలో పులి సంచరించడం వంటి సంఘటనల నేపథ్యంలో ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతం భయం గుప్పిట్లో ఉంది. వరుస సంఘటనల నేపథ్యంలో తమ ప్రాంతంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఏజెన్సీలో పరిస్థితిలు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయని చెప్పవచ్చు.

# పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత




పై రెండు సౌలభ్యాల ఏర్పాటు కరీంనగర్ పోలీసుల సంక్షేమ చర్యల్లో భాగమే అన్నారు. అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన సదరు కన్వెన్షన్ సెంటర్, కెఫేల్లోని సేవలు అధికారులు, సిబ్బందికి అత్యంత తక్కువ ధరల్లో అందనున్నట్లు తెలిపారు. దీనికి కృషిచేసిన కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతితో పాటు సిబ్బందిని డిజిపి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సిపి అభిషేక్ మొహంతి మాట్లాడుతూ అస్త్ర కన్వెన్షన్ సెంటర్ నగరం నడిబొడ్డున గల కమిషనరేట్ కేంద్రంలో 1100 గజాల స్థలంలో 6500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించామన్నారు. ఈ హాలును సిబ్బంది వారి కుటుంబ శుభకార్యాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా రోజు వారి విధుల్లో నిత్యం బిజీగా వుండే పోలీసు అధికారులు, సిబ్బందికి అత్యంత నాణ్యతతో కూడిన ఆహారం, స్నాక్స్ , అల్పాహారం అందించేలా 4000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ది కాప్ కేఫ్ ని నిర్మించామన్నారు. ఈ రెండింటిని కేవలం రెండు నెల్ల వ్యవధిలోనే పూర్తిచేసినట్లు తెలిపారు. నేటి నుండే ఈ రెండు కరీంనగర్ పోలీసులకు అందుబాటులోకి రానున్నాయని స్పష్టంచేసారు. కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , కమిషనరేట్ లోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, అన్ని విభాగాల అధికారులతో పాటు సీపీఓ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# టిక్‌టాక్‌కు వరుస షాక్‌లు.. అల్బేనియాలోనూ నిషేధం..!

## యాప్‌లో చెత్త మాత్రమే కనిపిస్తుందని ప్రధాని..!

టిక్‌టాక్‌కు మరో షాక్ తగిలింది. ఈ చైనీస్ యాప్‌ను అల్బేనియా సైతం నిషేధించింది. ఆ యాప్‌లో అంతా బురద, చెత్త మాత్రమే కనిపిస్తుందని ఆ దేశ ప్రధానమంత్రి ఈడీ రామా పేర్కొన్నారు. టిక్‌టాక్‌ను కనీసం 2025 నుంచి సంవత్సరం నిషేధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పీఎం ఈడీ రామా టిరానాలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సైకాలజిస్టులతో సమావేశం నిర్వహించారు. ఏడాది పాటు ఈ యాప్‌ను బ్యాన్ వదించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ఓ కార్యక్రమాన్ని సైతం ప్రారంభించనున్నది. దాంతో తల్లిదండ్రులకు చేయతనిచ్చేలా ప్రణాళికలు రూపొందించనున్నారు. చైనాలో పాఠ్యాంశాలు, విద్య సంబంధిత కార్యక్రమాల కోసం టిక్‌టాక్‌ని ఉపయోగిస్తున్నారన్నారు. అయితే, చైనా వెలుపల మనకు టిక్‌టాక్‌లో అంతా బురద, చెత్త మాత్రమే మనకు కనిపిస్తుందన్నారు. ఆ యాప్ అవసరం మనకు ఎందుకు? అని ప్రశ్నించారు. ఇది పిల్లలకే కాదని.. మొత్తం సమాజానికి సంబంధించిన సమస్య అని పేర్కొన్నారు.

ఇటీవల, టిరానాలో సోషల్ మీడియా ఘర్షణలో 14 ఏళ్ల విద్యార్థి మరణించాడు. ఈ క్రమంలో సోషల్ నెట్‌వర్కింగ్ యాప్‌ను బ్లాక్ చేయడానికి చర్య చేపట్టారు. ఆ తర్వాత సోషల్ నెట్‌వర్కింగ్ ప్రభావంపై దేశంలో చర్చ ప్రారంభమైంది. ఇదిలా ఉండగా..




ఇప్పటికే టిక్‌టాన్‌ను ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు నిషేధించాయి. ఇందులో భారత్ సైతం ఉన్నది. టిక్‌టాక్‌తో సహా చైనాకు చెందిన 58 యాప్‌లను 2020లో భారత్ నిషేధించింది. అలాగే, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, ఇండోనేషియా, కిర్గిస్థాన్, ఆస్ట్రేలియా, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, బెల్జియం, డెన్మార్క్, కెనడా, న్యూజిలాండ్, తైవాన్, మాల్టా, ఫ్రాన్స్, నార్వే, లాట్వియా సైతం టిక్‌టాక్‌ను నిషేధించాయి. ఇప్పటికే అమెరికాలో యాప్‌ను నిషేధించాలని చట్టసభ్యులు డిమాండ్ చేశారు. భారతీయ–అమెరికన్ రాజా కృష్ణమూర్తితో సహా ఇద్దరు యూఎస్ చట్టసభ సభ్యులు వచ్చే వారం టిక్‌టాక్‌ను యాప్ స్టోర్‌ల నుండి తొలగించాలని ఆపిల్, గూగుల్ సంస్థలను కోరారు.

సంపాదకీయం

### అన్నదాత ఆత్మహత్యలను

# ఆపలేమా !

### "రైతు దినోత్సవం" సందర్భంగా..



మట్టిని ఆహారంగా మార్చగల నైపుణ్యం రైతులకు మాత్రమే స్వంతమని మనకు తెలుసు. రైతు తన చెమటను అన్నంగా మార్చగల నేర్పరి. అన్నదాతగా పేరొంది, తను ఆకలితో ఉన్నా లోక ఆకలి తీర్చగల త్యాగశీలి కర్షకుడు. కర్షకుడి కడుపు మాడితే దేశానికదే శాపం. రైతుకు విశ్రాంతి లేదు. సాగుబడి కొనసాగుతేనే పల్లెంలోకి పలు రుచుల ఆహార పదార్థాలు చేరుతాయి. దేశానికి వెన్నెముక తానే అయినా తన వెన్నెముక అప్పుల కుప్పలు మోయలేక బక్కచిక్కి వంగి పోతుంది. దేశ ఆర్థికాభివృద్ధి హలధారి చేతలతో రచించబడుతున్నది. రైతు ఆనందమే దేశ సౌభాగ్యం. రైతుకు చేయూతనివ్వని ప్రభుత్వం నిరాదరణకు గురవుతుందని చరిత్ర రుజువు చేస్తున్నది. నాగలికి విశ్రాంతి ఇస్తే దేశం అన్నం కోసం అలమటిస్తుంది. అతివృష్టి, అనావృష్టి విపత్తుల్లో నసిగిపోయే ఏకైక జీవి రైతు మాత్రమే.

దేశ రైతుల్లో 80 శాతం చిన్న, సన్నకారు రైతులే:

దేశవ్యాప్తంగా దాదాపు 150 మిలియన్ల రైతులు ఉన్నారని, 55 శాతం ప్రజలు వ్యావసాయ రంగం కేంద్రంగా జీవితాలను గడుపుతున్నారని తెలుస్తున్నది. భారతంలోకి యూపీలో రైతాంగం అత్యధికంగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రైతుల్లో దాదాపు 80 శాతం మంది చిన్న, సన్నకారు రైతులే ఉన్నప్పటికీ, వారి అధీనంలో 47 శాతం సాగు నేల మాత్రమే ఉందని తెలుస్తున్నది. గత మూడు దశాబ్దాల్లో భారతదేశం ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడానికి ఏకైక కారణం మన రైతన్నల శ్రమశ్వేదమే అని మరిచి పోరాదు. దేశవ్యాప్తంగా దాదాపు 51.09 శాతం వరకు (394 మిలియన్ ఎకరాలు) నేల వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నది. దేశంలోని మొత్తంలో వ్యవసాయ రంగంలో 46 శాతం శ్రమ జీవులు లేదా వర్క్ ఫోర్స్ పని చేస్తున్నారు.

కిసాన్ దినోత్సవం–2024 థీమ్:

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ హలధారి శ్రేయస్సును కోరుతూ పలు రైతుల హిత పాలసీలను తీసుకువచ్చిన భారత 5వ మాజీ ప్రధానమంత్రి (1979–80) చౌదరీ చరణ్‌సింగ్ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా "రైతు లేదా కిసాన్ లేదా ఫార్మర్స్ దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా మారింది. రైతు దినం–2024 థీమ్‌గా "సుస్థిర వ్యవసాయం కోసం రైతులను బలోపేతం చేద్దాం" అనబడేఅంశాన్ని తీసుకున్నారు. వ్యవసాయ రంగంతో సాంకేతికలను అనుసంధానం చేస్తూ, రైతు సమస్యలకు పరిష్కారాలు చూపుతూ, రైతు హిత పాలసీలకు పదును పెడుతూ, కర్షకుడి వెతలకు వీలయినంత విరామమిస్తూ హలధారి కుటుంబంలో సంతోష హరివిల్లులు విరిసే విధంగా మన పథకాల రచన జరగాలి. ప్రతి ఒక్కరు రైతుకు మన మనసుల్లో కృతజ్ఞతాభావాన్ని నింపుకోవాలి.

గ్రామాభివృద్ధి అంటేనే రైతుల శ్రేయస్సు:

గ్రామాభివృద్ధి అంటేనే రైతు సంతోషం అని తెలుసు కోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు బలోపేతం అయినపుడే దేశాభివృద్ధి పరుగులు పెడుతుంది. వ్యవసాయం ద్వారా ఆర్థికాభివృద్ధి, గ్రామీణాభివృద్ధికి ఊతం ఇవ్వడం, సుస్థిర సాగు పద్ధతులను ఆచరించడం, రైతు కష్టాన్ని మనస్ఫూర్తిగా గుర్తించడం, ఆదర్శ రైతులను గుర్తించి కృతజ్ఞతగా పూర్వకంగా సన్మానించడం లాంటి అంశాలను రైతు దినోత్సవ వేదికల్లో చర్చించడం జరగాలి. సాగుబడి సరళీకరణకు ప్రభుత్వ ప్రభుత్వేతర యంత్రాంగాలు కృషి చేయాలి. రైతు కేంద్రంగా పలు వృత్తుల ప్రజలు తమ జీవితాలను గడుపుతారని మరువరాదు. నేడు కర్షక లోకం సమస్యల విష వలయంలో చిక్కి బక్కచిక్కి పోతున్నది.

రైతాంగ సమస్యల కుప్పలు:

సాగు నీటి కొరత, పరిమిత ప్రభుత్వ చేయూత, వ్యవసాయ యంత్రీకరణ పరిమితులు, సరైన మద్దత్తు ధరల డిమాండ్, ప్రైవేట్ అప్పుల తిప్పలు, బలహీన మార్కెటింగ్ వ్యవస్థలు, నేల నాణ్యత తరిగి పోవడం, ధాన్యం అమ్మకాల్లో మోసాలు, వ్యవసాయ మౌళిక వనరుల కొరత, భూయాజమాన్య హక్కుల చిక్కులు, చిన్న చిన్న భూయాజమాన్యాలు, వాతావరణ ప్రతికూల మార్పులు, అతివృష్టి, అనావృష్టి, పంటల భీమా సమస్యలు, రైతు రుణాల పరిమితులు, నీటి డిమాండ్ పెరగడం, ఎరువుల కొరత, నాణ్యమైన విత్తనాల అలభ్యత, సాగుబడి లాభాలు తరగడం, ధాన్యం నిలువ చేసే యంత్రాంగాల కొరత లాంటి అనేక సమస్యలు రైతుల ఊపిరి తీస్తున్నాం పని చేస్తున్నాయి.
వ్యవసాయం లాభసాటి కాకపోవడంతో తీసుకున్న అప్పులకు వడ్డీ సహితం చెల్లించలేక హరధారి ఆత్మహత్యలు సహితం చేసుకోవడం, పురుగు మందులను సేవించి తుది శ్వాస విడవడం ఒక ప్రధాన సమస్యగా చూసేతున్నాం.

చిన్న సన్నకారు రైతుల పక్షపాతి చౌదరీ చరణ్ సింగ్:

23 డిసెంబర్ 1902న మీరట్ జిల్లాలో జన్మించిన చౌదరీ చరణ్ సింగ్ ఆగ్రా యూనివర్సిటీలో పిజీ పూర్తి చేశారు. యూపీ అసెంబ్లీలో ఎంఎల్ఏగా, యూపీ రాష్ట్ర కెబినెట్ మంత్రిగా, యూపీ ముఖ్య మంత్రిగా, జనతా పార్టీ ద్వారా ప్రధాన మంత్రిగా సేవలు అందించారు. తన జీవితకాలంలో భూ సంస్కరణలు, జమిందారీ విధాన రద్దు, పేదరిక నిర్మూలనకు సాగుకు మెరుగు పరచడం, సాగు చేసిన వారికే భూహక్కుల కల్పన లాంటి పలు కర్షక హిత పాలసీలను తీసుకు వచ్చి అమలు చేయడానికి కృషి చేశారు.

భారత దేశం ఆహార ధాన్యాలతో నిండి ఉన్నప్పటికీ అన్నదాత కుటుంబాలు మాత్రం రెండు పూటల తినడానికి అన్నం కరువు అవుతున్న వేళ కర్షకుల కుటుంబ శ్రేయస్సు మన నిత్య నినాదంగా వారి అభ్యున్నతికి పునాదులు వేద్దాం. చిన్న సన్నకారు రైతుల పక్షపాతిగా పేరొందిన చరణ్ సింగ్ జీవిత లక్ష్యాలను అర్థం చేసుకొని, రైతు రాజ్య స్థాపనకు ప్రతిన బూనుదాం, సాగు రైతు సంతోషానికి కారణమవుదాం.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# వీణ పై ప్రతి వాణిని పలికించిన వైణికుడు ఈమని

## ఈమని శంకరశాస్త్రి వర్ధంతి

**శంకరాభరణం శంకరశాస్త్రి అంటే తెలియని వారు ఉండరేమో గాని, ఈమని శంకరశాస్త్రి గురించి ఈ నాడు చాలా మందికి తెలియక పోవచ్చు. వీణలో మహామహోపాధ్యాయుడ్కెన ఈమని శంకరశాస్త్రి (సెప్టెంబర్ 23, 1922 – డిసెంబర్ 23, 1987) సంగీత కచేరీలు విన్నవారికి ఆయన గొప్పదనం ఎటువంటిదో తెలిసినదే. వాద్య సంగీతంలో శంకరశాస్త్రితో పోల్చదగిన వ్యక్తులు ఆనాడూ, ఈనాడూ కూడా చాలా తక్కువమందే కనిపిస్తారు. గమక విన్యాసంలోనూ, రాగ ప్రస్తారంలోనూ ఆయనది అద్వితీయమ్కెన ప్రతిభ. వీణ మీద ఎన్ని రకాల శబ్దాలు పలికించ వచ్చునో పరిశోధించి, శోధించి నిరూపించిన అనన్య సామాన్య కళాకారుడాయన. కారణాలేవ్కెనప్పటికీ ఇంత గొప్ప కళాకారుడికి రావలసిన ఖ్యాతి మాత్రం రాలేదు.**



సీతారామ కల్యాణం (రావణుడు వీణ వాయించే ఘట్టం), వెంకటేశ్వర మహత్యం (సరస్వతి "వాచస్పతి" రాగం వాయించే సీను) మొదల్కెన కొన్ని తెలుగు సినిమాల్లో శాస్త్రి వీణ నేపథ్యం వినబడుతుంది.

కచేరీలలో అప్పుడప్పుడూ పాట పాడి వినిపిస్తూ అవే సంగతులను వీణమీద పలికించే అలవాటుండేది. మంత్రపుష్పం వంటివి వాయిస్తున్నప్పుడు "ప్రజా"వంటి పదాలను ఉచ్చరిస్తూ కుడిచేత్తో అందుకు అనుగుణంగా డబుల్ మీటు వేసేవారు. ఇక కుడి చేత్తో ఆయన తీగలను మీటే పద్ధతి కూడా చాలా గొప్పగా ఉండేది. సందర్భాన్నీ, అవసరాన్నీ బట్టి ఆయన తన కుడి చేతి పొజిషన్‌నూ, తీగను మీటే స్థానాన్నీ పలు రకాలుగా మార్చేవారు. ఆయన పలికించిన తానం అనితర సాధ్యం. మూడో తీగనూ, నాలుగో తీగనూ బొటన వేలితో మీటుతూ మంద్ర, అనుమంద్ర స్థాయిల్లో స్వరాలను అత్యద్భుతంగా వాయించే వారు. మామూలుగా ఉండే మూడు తాళం తీగలే కాక మరొక రెండు ఏర్పాటు చేసి, వాటిని రాగంలోని స్వరాలకు శ్రుతిచేసి మొత్తం మీద ఒక ఆర్కెస్ట్రావంటి ప్రభావాన్ని కలిగించేవారు. కేవలం ఒక్క వీణతోనే అరుదైన రాగాలను ఎంతో డ్రమటిక్‌గా, పెద్ద సింఫొనీ స్థాయిలో వాయించేవారు. ఈ టెక్నిక్‌ల మాట ఎలా ఉన్నా సంగీత కారునిగా ఆయనది ఎంతో పరిక్వత చెందిన మేధస్సు. రాగ స్వభావాన్ని గంభీరంగా, హుందాగా, ఎటువంటి వెకిలి తనమూ లేకుండా వినిపించడం ఆయన ప్రత్యేకత. ఏ మాత్రమూ వేగాన్నీ, ఆర్భాటాన్నీ ప్రదర్శించకుండా స్వరకల్పనలో ఎంతో ఉద్వేగాన్నీ, ఆర్తినీ సునాయాసంగా సృష్టించేవారు. తాను పూర్తిగా రాగభావంలో లీనమ్కె, ప్రేక్షకుల ఉనికిని కూడా గమనించ కుండానే వారిని సంగీతపు అలలలో ఓలలాడించే వారు. ఆయన కచేరీకి ఎన్నిసార్లు వెళ్ళినా, అద్వితీయ మ్కెన ఆయన ప్రతిభ అందరినీ ఆశ్చర్య చకితులను చేస్తూ ఉండేది.

రవిశంకర్, హలీమ్ జాఫర్‌ఖాన్ వంటి సితార్ విద్వాంసులతోనూ, గోపాల్‌కృష్ణ వంటి విచిత్రవీణ కళాకారుల తోనూ జుగల్‌బందీ కచేరీలు చెయ్యడం ఆయన చేశారు. సూర్‌దాస్ భజనలకూ, ఇతర గీతాలకూ ఆయన పహాడీ మొదల్కెన హిందూస్తానీ రాగాల్లో స్వర రచన చేశారు. రేడియోలో అనేక గీతాలకు లలిత సంగీతం సమకూర్చారు. అందులో "న జానే క్యా లాచారీ హై" అనే హిందీ పాటను బాలమురళీకృష్ణ గుజరీతోడీ రాగంలో పాడారు. అలాగే దేవులపల్లివారి రచన "ఒదిగిన మనసున పొదిగిన భావము" అనే పాటకు శాస్త్రి మిశ్ర కాఫీ రాగంలో స్వర పరిచారు. చేశారు. ఢిల్లీలో రేడియో చీఫ్ ప్రొడ్యూసర్ గానూ, నేషనల్ ఆర్కెస్ట్రా కంపోజర్ కండక్టర్ గానూ ఆయన ఎన్నో అద్భుతమ్కెన సంగీత రచనలు చేసి వాద్యబృందాన్ని నిర్వహించారు. వాటిలో శిఖరారోహణం, భ్రమర విన్యాసం, సౌమ్య పురుష మొదల్కెనవి పేరు పొందాయి.

ఆయన 1942–50 మధ్యలో మద్రాసులోని జెమినీ స్టూడియోలో సాలూరు రాజేశ్వరరావుకు సంగీత దర్శకత్వంలో సహాయకునిగా ఉన్నారు. ఆ కాలంలోనే చిట్టిబాబు ఆయనకు శిష్యుడయాడు. 1951లో పి.బి.శ్రీనివాస్‌ను సినీ గాయకుడుగా పరిచయం చేసినది ఈమనే.. 1940లో తిరుచ్చి రేడియో కేంద్రంలో మొదటగా వీణ కచేరీ చేశాక ఆయనకు పేరు లభించ సాగింది. ఆకాశవాణి డైరక్టరేట్ లో సంగీత విభాగంలో చీఫ్ ప్రొడ్యూశర్ గా పనిచేసి, వైణికులుగా లబ్ధ ప్రతిష్ఠులైన శంకరశాస్త్రి ఢిల్లీలో సముచిత గౌరవాన్ని పొందారు.

న్యూయార్క్ లో, వీణావిర్చ్టో బిరుదుతో అమెరికా ప్రభుత్వం 1973లో సత్కరించింది. రష్యా, ఆస్ట్రియా దేశాలు ప్రత్యేక అతిథిగా గౌరవించాయి. ఐక్యరాజ్య సమితి, యునెస్కో అవార్డులు వరించాయి. ప్యారిస్, రోమ్‌లో జరిగిన పలు కచేరిల్లో పాల్గొని సత్కారాలు పొందారు. కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందించింది. రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్రసంగీత విద్యాంసునిగానూ, టీటీడీ ఆస్థాన సంగీతకారునిగా పనిచేశారు. గుంటూరులో జరిగిన ఓ కార్యక్రమంలో స్వర్ణ కంకణ ధారులై, తిరిగి చెన్నైకి రైల్లో వెళుతూ, ఈమని 1987 డిసెంబర్ 23న ర్కెలు ప్రయాణంలోనే కన్ను మూశారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# కవితా కళానిధి బలిజేపల్లి

## బలిజేపల్లి లక్ష్మీకాంతం జయంతి

కాలం ఎదైనా, ప్రజల వినోదం కోసం అత్యధికంగా ఆదరింపబడిన కళ నాటకం. 20 వ దశ కారంభంలో ఒకరు నాటకీకరించిన కథనే స్వీకరించి పలువురు అనువదించ డం, అదే కథనే నాటకాలుగా రాయడం జరిగింది. నాటకాలలో పద్యాలకు, పాటలకు ప్రాధాన్యత అధికంగా ఇచ్చిన కాలమది. ఈ విధంగా పలు పలువురు రచయితలు అత్యధికంగా రాసి ప్రదర్శనలకు అవకాశం కల్పించిన నాటకం సత్య హరిశ్చంద్ర. అందునా బలిజేపల్లి లక్ష్మీకాంత కవి హరిశ్చంద్ర నాటకం మిగుల ప్రజాదరణ పొందింది. ఎందరో నాటక రచయితలకు సినిమా నిర్మాత దర్శకులకు స్ఫూర్తిని కలిగించిన లక్ష్మీకాంత కవి గురించి తెలియ పరిచే చిరు ప్రయత్నం ఇది.
బలిజేపల్లి లక్ష్మీకాంతం లేదా లక్ష్మీకాంత కవి (డిసెంబరు 23, 1881 – జూన్ 30, 1953) స్వాతంత్ర్య సమరయోధులు, అవధాని, నాటక రచయిత, రంగస్థల, సినిమా నటులు.
"తిరమై సంపదలెల్ల వెంట నొకరీతిన్"...'మాయామేయ జగంబె నిత్యమని, సంభావించి'... 'చతురంభోధి పరీత భూధరణీ రక్షాదక్ష' ... సాగిరావు ఏరికిన్ ఏసరికి యేపాటు విధించెనో... "దళమౌ పయ్యేదలో నడం గియు...లాంటి హరిశ్చంద్ర నాటకంలోని పద్యాల మాధుర్యాన్ని ఒకసారైనా ఆస్వాదించని తెలుగు నాటక అభిమానులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ఇవి అన్నీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవి విరచిత 'సత్య హరిశ్చంద్రీయము' నాటకం లోనివే.
భారతీయ భాషల్లో 'హరిశ్చంద్ర' నాటకానికి ఒక ప్రత్యేక స్థానముంది. మూకీ యుగంలో నాలుగు సార్లు, టాకీ యుగంలో ఇరవై సార్లు వెండి తెర కెక్కిన ఒకే ఒక కథ ఇది. 1913లో చలనచిత్ర పితామహుడు దాదా సాహెబ్ ఫాల్కే 'రాజా హరిశ్చంద్ర' సినిమాను పూర్తిస్థాయి మూకీ చిత్రంగా మరాఠీలో నిర్మిం చిన తరవాత అదే కథను 'సత్య వాది రాజా హరిశ్చంద్ర' పేరుతో మరాఠీలోనే 1917లో లఘు చిత్రంగా నిర్మించారు. ఇదే మూల కథను 'సత్యవాది రాజా హరిశ్చంద్ర' పేరుతోనే రుస్తుంజీ ధోతీవాలా కూడా బెంగాలీ భాషలో నిర్మిం చాడు. తెలుగులో 1935లో ఒకసారి 1956లో మరొక సారి 1965లో చివరి సారి హరిశ్చంద్ర సినిమా వచ్చింది. ఇన్నిసార్లు ఇదే కథను సినిమాగా మలచడానికి కారణం... ఆ నాటికే ముందే ఆ నాటకం ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేయడమే. ఆ నాటక కర్త కవితా కళానిధి బలిజేపల్లి కావడం తెలుగు వాళ్లకు గర్వకారణం. ఆ నాటకంలోని పద్యాలు, సంభాష ణలు నాడు వెలుగు



వారి నోళ్లలో నిరంతరం నానుతునే ఉండేవి.

1935లో తెలుగు తొలిటాకీ చిత్రం 'భక్త ప్రహ్లాద' నిర్మించిన స్టార్ ఫిలిం కార్పొరేషన్ సంస్థ 'హరిశ్చంద్ర' సినిమాను తెలుగులో నిర్మించి నప్పుడు బలిజేపల్లి నాటకాన్ని స్ఫూర్తిగా తీసుకోవడం గమనార్హం. ఆ చిత్రానికి మాటలు, పాటలు, పద్యాలు బలిజేపల్లి కవే సమ కూర్చడం విశేషం.
1936లో అదే ఈస్ట్ ఇండియా కంపెనీ వారు సి. పుల్లయ్య దర్శకత్వంలో 'సతీ అనసూయ', 'ధృవ విజయము' జంట సినిమా లను నిర్మించారు. ఈ చిత్రాల నిర్మాణం కలకత్తాలోనే జరిగింది. ఈ చిత్రాలకు కథ, మాటలు, పాటలు, పద్యాలు రాసేందుకు బలిజేపల్లిని చిత్తజల్లు పుల్లయ్య కలకత్తాకు ఆహ్వానించారు. తెలుగులో వచ్చిన తొలిబాలల చిత్రం ధృవ విజయం కావడం విశేషం.
1938లో జయా ఫిలిమ్స్ సంస్థ చిత్రపు నరసింహారావు దర్శకత్వంలో తొలి చిత్రంగా 'కృష్ణ జరాసంధ' సినిమాను నిర్మించింది. వేలూరి శివరామశాస్త్రి రచించిన కథకు బలిజేపల్లి పాటలు, పద్యా లు సమకూర్చారు. 1939లో జగదీశ్ ఫిలిమ్స్, అధినేత వై.వి.రావు (యరగుడిపాటి వరద రావు) దర్శకత్వంలో 'మళ్ళీ పెళ్లి' అనే సాంఘిక చిత్రాన్ని నిర్మించారు. ఆ చిత్రానికి మాటలు, పాటలు బలిజేపల్లి రాశారు.

1921–23 ప్రాంతాల్లో కాళ్ళకూరి నారాయణ రావు వరకట్న పిశాచిని నిరసిస్తూ 'వరవిక్రయం' అనే నాటకాన్ని రచించారు. ఆ నాటకానికి బలిజేపల్లి మాటల తోబాటు అందుకు అవసరమైన పాటలు కూడా రచించి మంచి స్క్రిప్టును తయారు చేశారు.

పుల్లయ్య కోరికమీద అందులో బలిజేపల్లి పిసినిగొట్టు భూస్వామి 'సింగరాజు లింగరాజు' పాత్రను పోషించారు.
1940లో బలిజేపల్లి ఎ.వి.ఎం వారు నిర్మించిన 'భూకైలాస్', న్యూటన్ స్టూడియో తరఫున వై.వి.రావు నిర్మాణ దర్శకత్వంలో వచ్చిన 'విశ్వమోహిని' సినిమాలకు సంభాషణలు సమకూర్చారు.
శ్రీజగదీశ్ సంస్థ బ్యానర్ మీద దర్శకనిర్మాత సమర్పించిన రెండవ చిత్రం 'విశ్వమోహిని'. ఈ చిత్రానికి మాటలు, పాటలు సమకూర్చింది బలిజేపల్లి లక్ష్మీకాంతం.
1942లో "జీవన్ముక్తి" చిత్రానికి మాటలు పాటలు సమకూర్చిన బలిజేపల్లి 'రాజగురు' పాత్రను పోషించారు. బుర్రకథను ఆధారం చేసుకొని బాలనాగమ్మ' చిత్రాన్ని నిర్మించగా, బలిజేపల్లి అద్భుతమైన కథను సమకూర్చి, దానికి సంభా షణలు, పాటలు రాశారు. ఇందులో బలిజేపల్లి నవభోజరాజు పాత్రను పోషించడం విశేషం.
1944లో శ్రీజగదీష్ ఫిలిమ్స్ వై.వి.రావు 'తహసిల్దార్' అనే చిత్రాన్ని నిర్మించగా బలిజేపల్లి 'సీతయ్య', 'పానకాలు' అనే రెండు పాత్రలను పోషించారు.
బలిజేపల్లి రచించిన నవల 'బ్రహ్మరథం' ఆధారంగా 1947లో శ్రీవెంకట్రామా పిక్చర్స్ బ్యానర్ మీద మీర్జాపురం రాజావారు ప్రధమ కానుకగా చిత్రపు నారాయణమూర్తి దర్శకత్వంలో 'బ్రహ్మరథం' చిత్రాన్ని నిర్మించగా, చిత్రానికి కథ, మాటలు, పాటలు బలిజేపల్లి సమకూర్చారు.

బలిజేపల్లి కథ, మాటలు, పాటలు సమకూర్చి నటించిన చివరి సినిమా 'రక్షరేఖ' (1949). ఆర్. పద్మనాభన్ నిర్మించి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అక్కినేని నాగేశ్వరరావు, భానుమతి, అంజలీదేవి, కస్తూరి శివరావు, వంగర వెంకటసుబ్బయ్య, కనకం, గంగారత్నం ముఖ్య తారాగణం. ఇందులో బలిజేపల్లి ప్రతాప మహారాజు పాత్రను పోషించారు. అక్కినేని ఆయన కొడుకు సుధాకరుడుగా నటించారు.
గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా ఇటికంపాడులో 23 డిసెంబర్, 1881 సంవత్సరంలో నరసింహ శాస్త్రి, ఆదిలక్ష్మమ్మలకు జన్మించిన బలిజే పల్లి 30 జూన్,1953న కాళహస్తిలో పరమ పదించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

### బహుభాషావేత్త పి.వి. నరసింహారావు

పి.వి.నర్సింహరావు
వర్ధంతి సందర్భంగా..



తెలంగాణ ముద్దు బిడ్డ పాములపర్తి వేంకట నరసింహారావు, బహుభాష కోవిదుడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పుతూ పతనం అవుతున్న దశలో ప్రధాని పగ్గాలు చేపట్టి, చక్క దిద్దిన ధీశాలి. దక్షిణ భారతదేశం నుండి మొట్టమొదటిగా ప్రధాని పీఠం అధిష్టించిన వారు పీవీ నరసింహారావు, పీవీ నరసింహారావు తెలంగాణ ఖ్యాతి చాటి చెప్పిన మహా మేధావి, బహుభాషా కోవిదుడు. బహుముఖమైన వీరి ప్రతిభ అనన్య సామాన్యం, రాజకీయరంగంలో శాసనసభ్యుడిగా, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, ముఖ్యమంత్రిగా, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడిగా, కేంద్ర విదేశాంగ ప్రధానమంత్రిగా దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించిన మహా మేధావి, పీవీ నరసింహారావు, కవిగా అనువాదకుడిగా, పాత్రికేయుడిగా, కథకుడిగా , నవల రచయితగానే కాకుండా 14 భాషలు మాట్లాడగలిగిన బహుభాషావేత్తగా సుపరిచితులు,పీవి పుట్టింది. భూస్వామ్య కుటుంబంలోనే అయినా భూస్వామ్య పోకడలకు దూరంగా తనకు వారసత్వంగా సంక్రమించిన భూమిని భూదానోద్యమానికి దానమిచ్చి ఔదార్యాన్ని చాటుకున్నాడు. 1977లో పీవీ నరసింహారావు కేంద్ర రాజకీయాలు ప్రవేశించి హనుమకొండ నుండి లోకసభ సభ్యునిగా ఎన్నికై కీలకమైన హోం, విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. భారతదేశంలో సాహితీ పరిమళాలు వేదజల్లిన అతి కొద్ది మంది రాజకీయవేత్తలలో పీవీ నరసింహారావు ఒకరు 1948లో కాకతీయ పత్రిక స్థాపించి తొలి తరం పత్రిక రచయితలలో ఒకడయ్యాడు. కాకతీయ పత్రికలో "జయ" అనే మారుపేరు అనేక రచనలు చేశాడు. విశ్వనాథ సత్యనారాయణ రాసిన వేయి పడగలు, నవలను హిందీలోకి "సహస్రఫణ్ " పేరుతో అనువదించి ఇవి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందాడు. దేశ హితాన్ని కోరిన మహా మనిషి స్థితప్రజ్ఞుడు. దేశ ఆర్థిక వ్యవస్థను ఒడ్డుకు చేర్చిన అసామాన్యుడు. 23 డిసెంబర్ 2004లో గుండెపోటుతో కన్నుమూశాడు. పాములపర్తి వెంకట నరసింహారావు, భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన సేవలు సదా స్మరణీయాలు.

-దేవులపల్లి రమేశ్,
ఎంజేపీ, తెలుగు అతిథి ఉపాధ్యాయుడు.
9963701294

# వ్యవసాయం ఉద్యమంలా ముందుకు సాగాలి

### జాతీయ రైతు దినోత్సవం

జాతీయ రైతు దినోత్సవం డిసెంబర్ 23 న దేశవ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. భారతదేశ ఐదవ ప్రధానమంత్రి, 'భారత దేశపు రైతుల విజేత' గా గుర్తింపు పొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ రైతు దినోత్సవంగా జరుపు కుంటారు. చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దై, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది. రైతులకు బ్యాంక్ ఋణాలు అందించే విధానము ప్రవేశ పెట్టబడింది. రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వము చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించింది. చరణ్ సింగ్ మూడవ వర్ధంతి (1990, మే 29) సందర్భంగా భారత ప్రభుత్వం చరణ్ సింగ్ చిత్రంతో తపాలా బిళ్లను విడుదల చేసింది.

దేశాన్ని అనుక్షణం అప్రమత్తతతో కంటికి రెప్పలా కాపాడే సైనికులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే అన్నదాతలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. ఈ ప్రాధాన్యతను గుర్తించే దివంగత మలి ప్రధాని జై జవాన్... జై కిసాన్ అని నినదించారు. రైతును దేశానికి వెన్నుముకగా రైతులను అభివర్ణిస్తారు.

రైతు అహర్నిశలు శ్రమిస్తే గాని మనకు తినడానికి తిండి దొరకదు. అయితే ఆరుగాలం కష్టపడినా, శ్రమకు ఫలితం లభిస్తుందనే నమ్మకం ఏ నాడూ ఉండదు. లేదు. రైతులు అటు ప్రకృతి మీద ఆధారపడి జీవనం సాగించడం సర్వత్రా కనిపించేదే. అతివృష్టి, అనావృష్టి అన్నదాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితి తెస్తున్నాయి.
ఒత్తిళ్లు, నష్టాలు, వ్యవసాయ పనుల చాకిరీకి తట్టుకోలేక చాలామంది రైతులు వ్యవసాయానికి స్వస్తి పలుకు తున్నారు. వేసిన పంటలకు సరిగా దిగుబడి రాక అప్పుల బాధలు భరించలేక, సరైన సమయంలో రుణమాఫీ కాక, దిక్కుతోచని స్థితిలో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.
కౌలు రైతులకైతే స్వంత భూమి కాక, వ్యవసాయ రుణాలు రాక, ప్రభుత్వ సహాయంకు నోచుకోక, యాజమాని కాకపోవడం వల్ల ప్రైవేటు రుణ సాయం దొరకక ఇబ్బందులకు గురవుతున్నారు.
ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పంటలు పండిస్తే దళారులు రైతుల శ్రమను చౌకగా కొని ఎక్కువ రేట్లకు కొనుగోలు దార్లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రైతులు కూలీగా, దళారులు సంపన్నులుగా అవుతున్నారు. పంటల విషయంలో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ శాఖలో సిబ్బంది కొరత రైతులకు అవగాహన లేమికి కారణం అవుతోంది.
కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు గత కాలంలో లాగా కాకుండా ప్రస్తుతం రైతులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాయి. రైతులకు ఆర్థిక సాయం అందిస్తూ, నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు బట్వాడా చేస్తున్నాయి. అయితే నకిలీ విత్తనాలు రాకుండా, గిట్టుబాటు ధర ఇవ్వాల్సిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వాలదే. సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి. రైతులు



దళారీల బారిన పడకుండా చూడాలి. రైతును వివిధ రకాలుగా మోసం చేసే వారిపై కఠిన చర్యలు గైకొనాలి. ప్రభుత్వ చేయూత, ఆర్థిక సాయం, సబ్సిడీలు, రుణ మాఫీలు, మార్కెట్ సౌకర్యాలు అందుబాటులో ఉండి, గతంలో సాగునీటికి పడిన ఇబ్బందుల పరిస్థితి కొంత మెరుగుపడి, సేద్యానికి అవసరమయ్యే సాగు నీరు అధిక శాతం సరఫరా అవుతున్న వేళ...వ్యవసాయం ఉద్యమం రీతిలో ముందుకు సాగాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

– రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## బాలికలకు రెసిడెన్షియల్ స్కూల్స్

# బంగారు భవిష్యత్ ఇవ్వాలని మనసారా కోరుతున్నా..

- మంచి సంస్కృతి సాంప్రదాయాలతో సమాజంలో పౌరులుగా ఎదగాలని కోరుతున్నా..
- కన్న కలలు సాకరమయ్యేందుకు విద్యార్థినిలు నిరంతరం శ్రమించాలి
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 22( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ జిల్లాలో ఆదివారం పర్యటించి కుల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినిలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి చర్చా కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కళాశాల విద్యార్థినులు గౌరవ వందనం తో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని జ్యోతిప్రజ్వలన గావించించి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విభిన్న సంస్కృతి సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. తదనంతరం విద్యార్థినులు వేసిన పలు ప్రశ్నలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమాధానాలు ఇచ్చారు. క్రీడలలో బ్యాడ్మింటిన్ క్రీడ అంటే ఇష్టమని, భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తనకు ఆదర్శమని, నిరంతరం చదవడం, రాయడం పైనే ఆసక్తి చూపుతానని, పుస్తకాలే తన నేస్తమన్నారు. అంతకంటే ఎక్కువగా పిల్లలతో గడపడం మరింత ఇస్తామన్నారు. చిన్నారులు చక్కని ప్రశ్నలు వేశారని, అవి తనను ఎంతో ఆనందింప జేశాయన్నారు. దేశ భవిష్యత్తు కు పునాదిలాంటి వారని, సమస్యలను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యాలయాలు దేవాలయాలతో సమానమని, చిన్నతనం నుండే క్రమశిక్షణ తో మెసలుతూ

మంచి నాగరికత పుణికి పుచ్చుకొని భవిష్యత్ కు మార్గ నిర్దేశనం చేసుకోవాలన్నారు. మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు మాట్లాడుతూ... దేశప్రగతి విద్యార్థుల తరగతి గదులలోనే అని స్వామి వివేకానంద అన్నట్లు చెబుతూ విద్యను ఇష్టత తో అభ్యసించాలన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్న రెసిడెన్షియల్ పాఠశాలల లక్ష్యాలను ప్రశంసించారు. నరసాపురం శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థినులు భిన్న సంస్కృతులను మేళవిస్తూ ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి ఎదగాలని అనుకున్న విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలు పునాది లాంటివని, తప్పనిసరిగా అనుకున్న లక్ష్యాలను సాధించ గలుగుతారన్నారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఘనంగా సన్మానించారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపుల్ సెక్రటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రెటరీ అలుగు వర్షిణి అదనపు కలెక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జోలికి వస్తే ఊరుకోం

- అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి
- దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- చేవెళ్ల యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్



**చేవెళ్ల, డిసెంబర్ 22(మనం న్యూస్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తే ఊరుకోమని, అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని చేవెళ్ల యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనమన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం తపించే కాంగ్రెస్.. లక్షలు, కోట్లు సార్లు అయినా డా.అంబేద్కర్ పేరు తలుస్తునే ఉంటుందని అన్నారు. అమిత్‌షాపై చర్యలు తీసుకునేంతవరకూ కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఇప్పటికే బీజేపీపై పోరాడుతున్న కాంగ్రెస్...ఇప్పుడు అంబేద్కర్‌కు జరిగిన అవమానానికి వ్యతిరేకంగా కూడా నిరసనలు తెలుపుతుందన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం అని ఫైర్ అయ్యారు. దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు భారత రాజ్యాంగానికి ఘోర అవమానం అని వెల్లడించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్ర చేస్తుందని తెలిపారు. బీజేపీ రాజ్యాంగ నిర్మాతను ప్రతి సారి హేళన చేస్తోందన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ శుభ కార్యాలలో బిజెపి నేత, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు, శుభాశీస్సులు అందజేశారు.

# జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం జీసస్ క్రీస్తు

- ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన జావేద్



**ఖమ్మం,డిసంబర్ 23( నినాదం న్యూస్):** జీసస్ క్రీస్తు అంటే జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పేరం యశ్వంత్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ... జీసస్ క్రీస్తు బోధనలు జాలీ దయా ప్రేమ కరుణతో కూడి ఉంటాయని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, జాలీ, దయా కరుణతో ఉంటుందని అన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి వారం బాధితుల నుండి వినతులు స్వీకరించి ముగ్గురు మత్రుల ద్వారా ఆయా శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఒక బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. డివిజన్ స్థాయి అధ్యక్షులు వినతులు స్వీకరించి వాటికి తగు పరిష్కారాలు అయ్యే విధంగా కృషి చేస్తారనీ అన్నారు. ప్రజలు తప్పుడు ఆరోపణలు నమ్మొద్దని ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి పక్ష నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడమే పని గా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా ముగ్గురు మంత్రులు సారథ్యంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ఏ ఒక్కరికీ కష్టం వచ్చినా నగర కాంగ్రెస్ వారికి అండగా ఉండి సమస్యను ప్రభుత్వం దృష్టికి పోయేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జీసస్ జీవితం జాలీ దయా ప్రేమ కరుణకు ప్రతికగా అని అన్నారు. ప్రతి ఒక్కరిపై జాలీ దయా ప్రేమ చూపించాలనేదే జీసస్ సిద్ధాంతం అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే సిద్ధాంతంతో ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు,49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకురి వెంకటేశ్వర్లు, మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ బిహెచ్ రబ్బానీ, సేవదల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్,జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు విప్లవ్ కుమార్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు కొంటేముక్కుల నాగేశ్వరరావు, నల్లమల సత్యం బాబు,బీసి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనందరావు, వేజెండ్ల సాయికుమార్, గజ్జి సూర్యనారాయణ, బండి మాధవరావు, ముక్రం, జాని, శ్రీశైలం, చల్ల ప్రతిభ రెడ్డి, భూక్యా సురేష్, డివిజన్ అధ్యక్షులు షేక్ వసీం, సయ్యద్ మహమూద్, సత్యాల వెంకటేశ్వర్లు, నాగటి చంద్రం, కందుల శ్రీను, కొలికపొంగు రమేష్ బండి నాగేశ్వరరావు, షేక్ రజి, బోజెడ్ల సత్యనారాయణ,ఫరీద్ ఖాద్రీ, భూక్యా రమేష్, యడవల్లి వీరయ్య, ఆర్కె కటబతిని, పర్వత శ్రీను, వేస్త చలపతి అజ్మీరా ఉపేందర్,వెంకటేశ్వర్లు, షేక్ జాహిర్, తెజవత్ సక్రు, పాషా, తది తరులు పాల్గొన్నారు.

# బంజారా ప్రపంచ దేశానికే ఆదర్శం



**మహేశ్వరం, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** ప్రపంచ దేశానికే ఆదర్శంగా బంజారా జాతి గుర్తింపు ఉందని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మోతిలాల్ నాయక్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర బంజారా జాతి మహిళలు పెద్దలు అధికారులు అక్క చెల్లెలు మహిళ విభాగ నేతలు అందరితో సానుకూలంగా భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొర్ర మోతిలాల్ నాయక్, డాక్టర్ రాజన్న నాయక్, వెంకటేష్ నాయక్, గాంధీ నాయక్, గణేష్ నాయక్, సక్రి భాయి చందునాయక్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ బంజారా సంఘం 10వ వార్షికోత్సవ మహా సభను బాగ్ లింగం పల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించునున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ విద్య వ్యవస్థను దోపిడిని ఆరికట్టేందుకు ప్రైవేటు విద్యావ్యవస్థపై యుద్ధం కొనసాగించాలన్నారు. సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్య వ్యవస్థను బలపేతం చేద్దామని పిలుపునిచ్చారు. గిరిజన జాతిలో బంజారా లంబాడీలు అసలు ఎందుకు ఇంకా పేదవారికి ఉంటున్నారని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పాలకుల లోపమా మన రాష్ట్రంలో ఎక్కడి వెళ్లిన ఏ మారుమూల లంబాడీ తండాలకు వెళ్లిన లంబాడి బతుకులు అరకురా వసతులు పేదరికతో బిక్కుబిక్కుమంటున్న సొంత ఇల్లు కట్టకుండా స్థితి ఇంకా లంబాడిని పేదరికంలో ఉన్నారని గుర్తు చేశారు. . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల హక్కు లను, రిజర్వేషన్లు, బంజారా భాషా లిపిని గుర్తించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో సేవాలాల్ బంజారా సంఘం మహిళా విభాగం నేతలు శాంతిబాయి, సరిత బాయి, సుశీల బాయి, వల్లి బాయి, దేవి బాయి, అలి వేలు బాయి, శారదాబాయి, సరోజ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ



**చేవెళ్ల, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** నిరుపేదలకు తోచిన రీతిన సాయ మందించడంలోనే ఆత్మసంతృప్తి కలుగుతుందని, ఎంత సంపాదించామన్న దానికంటే ఎందరికి సాయం చేశామన్నదే ముఖ్యమని ఆర్ఎంపీ వైద్యుడు వినయ్ కుమార్ అన్నారు. సేమీ క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో ఆదివారం వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని కొత్తగడి గ్రామ సమీపంలో ఉన్న మహిమ మినిస్ట్రీస్ వృద్ధాశ్రమంలో 60 మంది వృద్ధాశ్రమ వాసులకు అన్నదానం నిర్వహించి తన చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. అన్నదానం జరిపి దుప్పట్లు పంపిణీ చేసిన వినయ్ కుమార్ ను ఆశ్రమం అధ్యక్షులు ఆర్ డీ మహరాజ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు తిమోతి, హానోక్, ఆశ్రమ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

- సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసివ్యాఖ్యలపై తక్షణమే కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో జీడిమెట్ల బస్సు డిపో వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులు ఈ దేవదానం పాల్గొని మాట్లాడుతూ భారతదేశాన్ని మతోన్మాదుల నుండి కాపాడుకోవాలని భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై పార్లమెంటులో అమిత్ షా చేసిన అహంకారపూరితమైన మాటలు తమ నిజ స్వరూపాన్ని బయట పెట్టిందని దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను పక్కనపెట్టి మతం అనే ఉన్మాదంతో ప్రజలను చీల్చే ప్రయత్నం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచి దేశంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని కాలరాయాలని చూస్తున్నారని అలాంటి ప్రయత్నాలు చేస్తే దేశంలో ఉన్న వామపక్ష, లౌకిక శక్తులు ఐక్యంగా తిప్పికొడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య బి సత్యం సిఐటియు నాయకులు కే శీను తిమ్మప్ప భాష మల్లారెడ్డి దుర్గా నాయక్ సాయి నర్సింలు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



**వైరా, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా డిస్టిక్ జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జెడ్ సి ఉంద్రు వరలక్ష్మి ఆర్థిక సాయంతో సుమారు 50 మంది వృద్ధులకు నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది మరియు వైరా కి చెందిన మోదుగు రత్నకుమారి రాజేశ్వరి అనే ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లు అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదమునకు గురి అయిన అజీమ్ కు వైద్య ఖర్చులకు ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలోనే లాగానే ఈ సంవత్సరం కూడా క్రిస్టమస్ పండుగను ప్రజలు అందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమము లో డిజె ఎస్ లగడపాటి ప్రభాకరరావు మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య డాక్టర్ రవిచంద్ర గంగవరపు కిషన్ జాలా పుల్లారావు వుయ్యూరు రామకృష్ణ జాలా మహాలక్ష్మి రమేష్ వెంకటేశ్వరావు రాంగోపాల్ ఉపేంద్ర నాగేశ్వరావు గద్దె నీరజ ఉంద్రు అజయ్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



**వైరా, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా భారతదేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జున్ రావు కాంగ్రెస్ వైరా మండలం అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమాన పరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ వైరా రింగ్ రోడ్డు సెంటర్లో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి యలదండి బాబు కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్ సిపిఐ నాయకులు గారపాటి అశోక్ సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్ తోట నాగేశ్వరరావు వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు పారుపల్లి కృష్ణారావు గుడిమెట్ల రజిత బాజోజు రమణ గుడిమెట్ల మోహన్ రావు అనుమోలు రామారావు షేక్ నాగుల్ పాషా అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వైరా, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** వైరా నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు మరియు మున్సిపాలిటీ పరిధిలోని 80 లక్షల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన వైరా ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. ఆదివారం వైరా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజల సంక్షేమమే పార్టీ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులే కాకుండా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ రైతు భరోసా లాంటి కార్యక్రమాలతో భూభారతి అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కని విని ఎరగని రీతిలో సిసి రోడ్లు గాని బీటీ రోడ్లు గాని కొన్ని కోట్లలో శాంక్షన్ చేపించి వర్కులు చేయించడం జరిగింది. అదేవిధంగా వివిధ గ్రామాలకు అనుసంధానం చేస్తూ లింకు రోడ్లను కూడా పనులు పూర్తిచేయడం జరిగింది వైరా నియోజకవర్గ ప్రజలకు నా వంతుగా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేసుకుంటూ వెళుతున్నాను ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అదేవిధంగా రానున్న రోజుల్లో అది సంక్రాంతి కల్లా అర్హుడైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుంది ఈ ప్రజా పాలనలో ప్రజలే పాలకులుగా వ్యవహరించాలనే సదుద్దేశంతో ఈ ప్రభుత్వం నడుస్తోంది ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా తోడు ఉంటుందని హామీ ఇస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వైరా శీలం వెంకట నర్సిరెడ్డి కొనిజర్ల వడ్డే నారాయణ కారేపల్లి తెల్లూరి చంద్ర ప్రకాష్ జూలూరుపాడు మంగిలాల్ ఏన్కూర్ స్వర్ణ నరేందర్ వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ నాయకులు దొడ్డ పుల్లయ్య పమ్మి అశోక్ నరవనేని అశోక్ మట్టూరు వెంకటేశ్వరరావు పొదిలి హరినాథ్ పనితి శీను ఇటుకల మురళి చప్పిడి వెంకటేశ్వర్లు జవాజి నాగరాజు మట్టూరి కృష్ణారావు పాలేటి నరసింహారావు తేలూరు వీరయ్య కొప్పురావూరి శబరినాథ్ ఎస్కే సైదా సూరంపల్లి రామారావు పెదప్రోలు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గుండం బాలాజీ బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** శ్రీ గుండం బాలాజీ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పల్లకి సేవ, గరుడ సేవ, స్వామివారి తిరు కళ్యాణోత్సవం నిర్వహించారు. శ్రీ పరంకుశ మాధవాచార్యులు. కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్ స్వామి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు అమానుషం

### -ఖండించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, డిసెంబర్ 22(నినాదం న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఖండించారు. ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ నేతలు నిర్వహించిన నిరసనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రతిపక్ష ఎంపీలను ఉద్దేశించి పార్లమెంటులో అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అని పదే పదే ప్రస్తావించడం కంటే, అందుకు బదులుగా ఏదైనా దేవుణ్ణి స్మరించుకుంటే స్వర్గం దొరుకుతుందని మాట్లాడటం దేశ ప్రతిష్టతకు మంచిది కాదని అన్నారు. వెంటనే వారి అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 19 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.4 లక్షల 98 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మండలంలోని పలువురు రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వరి విత్తనాల బ్యాగులను ఎమ్మెల్యే జీఎస్ఆర్ అందజేశారు.

## కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి గొప్ప రాజకీయవేత్త

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి డిసెంబర్ 22 (నినాదం న్యూస్) :** కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి గొప్ప రాజ కీయ వేత్త అని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాల యంలో స్వర్గీయ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వెంకట స్వామి వర్ధం తిని రాష్ట్ర ప్రభుత్వం "స్టేట్ ఫంక్షన్" గా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. వెంకటస్వామి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని తెలి పారు. సామాజిక సమానత్వం కోసం సాగించిన ఉద్యమాలు, శ్రామిక వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి అభినందనీయమని అన్నారు. తాను చేపట్టిన పదవులకు వన్నె తెచ్చిన గొప్ప రాజకీయవేత్తని ఆయన సేవలను కొనియాడారు.సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ పోటీలు

### -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి క్రిష్ణకాలనీలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడా శాఖ వారి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న క్రీడా పోటీల ముగింపు ఉత్సవాలు జరగగా, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో క్రీడల పట్ల అంతగా ఆసక్తి చూపని వారు సైతం సీఎం రేవంత్ రెడ్డి క్రీడారంగానికి ఇస్తున్న ప్రోత్సహం వల్ల రాష్ట్రవ్యాప్తంగా అసక్తి చూపుతున్నారన్నారు. ప్రతీ జిల్లా కేంద్రంలో, నియోజకవర్గ కేంద్రాల్లో స్టేడియాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రెండు శాతం రిజర్వేషన్ వెసులు బాటు ఉంటుందని, తద్వారా ప్రభుత్వ కొలువులు కూడా పొందవచ్చన్నారు. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారుల జట్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## ఘనంగా కేంద్ర మాజీ మంత్రి వర్ధంతి వేడుకలు



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుక లను జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం అధికారికంగా కాకా వర్ధంతి కార్యక్రమం నిర్వహిం చారు. కలెక్టరేట్ సూపరిండెంట్ శ్రీనివాస్ కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో మృతదేహం లభ్యం

### - బండరాళ్లతో బాది హత్య చేసినట్లు ఆనవాళ్లు



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు మండలం బండారు పల్లి శివారులో అనుమానస్పద స్థితిలో ఓ గుర్తుతెలియని మృత దేహం లభ్యమైంది. ఆదివారం ఉదయం అటు గా వెళ్లిన స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం చుట్టూ మద్యం బాటిళ్లు లభించడంతో పాటు బండరాళ్లతో తలపై బాది హత్య చేసినట్లు ఆనవాళ్లు కన్పిస్తున్నాయి. అయితే మృతుడి వివరాలు తెలియకపోవడంతో పొరుగు రాష్ట్రానికి చెందిన కూలీగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అనుమానస్పద స్థితిలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించి హత్యకు గురైనట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శివారు ప్రాంతంలో ఏం జరిగిందో అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీగా అనుమానిస్తుండగా ఎవరైనా కొట్టి హత్య చేశారా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. కాగా ఇటీవలి కాలంలో ములుగు జిల్లాలో వరుసగా జరుగుతున్న సంఘటనలు చర్చనీయాంశంగా మారాయి.

# కోదాడలో ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ?

- నీరు గారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం
- బహిరంగంగా విక్రయాలు
- పట్టించుకోని అధికారులు



**కోదాడ,డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** పర్యావరణానికి తీవ్రంగా హాని కలిగించే ప్లాస్టిక్ ను నిరోధించడంలో, నిషేధాన్ని అమలు చేయడంలో మున్సిపల్ అధికారులు విఫలం కావడంతో కాలుష్యభూతం కమ్మేస్తోంది. కోదాడ పట్టణంలోని రహదారులు మురుగు కాలువల వెంట ఎక్కడ చూసినా పాలిథిన్ కవర్లు ప్లాస్టిక్ బాటిళ్లు దర్శనమిస్తున్నాయి. అధికారులు పాలిథీన్ కవర్ల నిషేధాన్ని కఠినంగా అమలు చేయకపోవడంతో వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా హాని కలిగించే నాసిరకం కవర్లను ఉపయోగిస్తూ ప్రకృతి మరింత కాలుష్యంగా మారడానికి కారకులవు తున్నారు.

**కంటితుడుపు చర్యలు...**

మానవ అవసరాల నిమిత్తం మార్కెట్లోకి తీసుకొచ్చిన ప్లాస్టిక్ ఇప్పుడు మానవ మనుగడకే ముప్పుగా మారింది. కోదాడ లో నిబంధనలకు విరుద్ధంగా, లాభార్జనే ధ్యేయంగా వ్యాపారులు విచ్చలవిడిగా నాసిరకం పాలిథీన్ కవర్లను, బాటిళ్లను విక్రయిస్తుండడంతో పట్టణం మొత్తం అపరిశుభ్రంగా మారిపోతుంది. కోదాడ మున్సిపాలిటీలో పాలిథీన్ కవర్ల వాడకం నిషేధిస్తూ తీర్మానం చేశారు. 60 మైక్రాన్ల మందం కంటే తక్కువగా ఉన్న కవర్లను విక్రయించడానికి వీలులేదని కేవలం రీసైక్లింగ్ చేయడానికి వచ్చే పాలిథీన్ కవర్లను మాత్రమే ఉపయోగించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే దీనిని అమలు చేయవలసిన మున్సిపల్ అధికారులు మాత్రం దీనిపై దృష్టి పెట్టకపోవడంతో వ్యాపారులు యథేచ్ఛగా నాసిరకం కవర్లను విక్రయిస్తున్నారు. పలుమార్లు పత్రికలలో నిషేధంపై వార్తలు వచ్చినప్పుడు మాత్రం కంటి తుడుపు చర్యగా అధికారులు కొన్ని వ్యాపార సంస్థలపై దాడులు చేసి నామమాత్రం జరిమానా విధించి వదిలేస్తున్నారు. మళ్లీ పది రోజులకు యథావిథంగా వ్యాపారులు విక్రయాలు కొనసాగిస్తూనే ఉన్నారు. కోదాడ పట్టణంలో వందలాది సంఖ్యలో వ్యాపార సముదాయాలు ఉన్నా కేవలం కిరాణం షాపులు, సూపర్ మార్కెట్లలు, కూరగాయల షాపులలో, చికెన్ షాపులలో, టిఫిన్ సెంటర్లో నిబంధనల మేరకు మందంపాటి పాలిథీన్ కవర్లను ఉపయోగిస్తున్నారు.

**విచ్చలవిడిగా వినియోగం...**

ప్లాస్టిక్ వస్తువులు పాలిథీన్ కవర్లను షాపులు అనేకంగా పుట్టుకొచ్చాయి. మున్సిపల్ అధికారులు నాసిరకం కవర్లపై నిషేధం విధించినప్పటికీ వ్యాపారులు తమ లాభాల కోసం తక్కువ మందం ఉన్న కవర్లు, నలుపు, ఇతర రంగులతో ఉన్న కవర్లను సైతం యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. వీరితో కొనుగోలు చేసిన కిరాణా షాపుల యజమానులు సైతం వాటిని చిరు వ్యాపారులకు విక్రయిస్తుండడంతో కూరగాయలు, నిత్యవసరాల సరుకులను వాటిలోని ప్యాక్ చేసేస్తున్నారు. చివరికి పాలు, పెరుగు సైతం పాలిథీన్ కవర్లలోనే సరఫరా చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రజలు కూడా వాటి నుంచి వచ్చే ముప్పును గ్రహించక అలాగే వినియోగించుకుంటున్నారు.ప్లాస్టిక్ వస్తువులు పాలిథీన్ కవర్లను విచ్చలవిడిగా వినియోగించి ఎక్కడపడితే అక్కడ పార వేస్తుండడంతో అది పర్యావరణానికి ముప్పుగా మారుతుంది. ముఖ్యంగా కోదాడ పట్టణంలో ఖాళీ స్థలాలు రోడ్లపై ఎక్కడ చూసినా పాలిథీన్ కవర్లు, వాడి పడేసిన ప్లాస్టిక్ బాటిళ్లు కనిపిస్తున్నాయి. చివరికి డ్రైనేజీలలో సైతం ప్లాస్టిక్ వ్యర్థాలు నిండిపోయి మురుగునీరు పారకుండా నిలిచిపోతుంది. దీంతో తీవ్ర దుర్గంధం వెలు పడడంతోపాటు దోమలు పందులకు ఆవాసంగా మారాయి. తరచూ మురికి కాలనీ శు భ్రం చేయడానికి పారిశుద్ధ్య కార్మికులు అష్టకష్టాలు పడుతున్నారు. దీంతో పట్టణంలో చాలావరకు మురుగు కాల్వలు పాలిథీన్ వ్యర్థాలతో నిండిపోయాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ పై నిషేధాన్ని కఠినంగా అమలు చేసి కాలుష్య భూతాన్ని తరిమివేయాలని ప్రజలు కోరుతున్నారు.

**తనిఖీలు చేపడతాం... చర్యలు తీసుకుంటాం**



కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని దుకాణాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. అటువంటి వారిపై జరిమానాలు విధిస్తాం. గతంలో కూడా మున్సిపాలిటీ పరిధిలో పలుసార్లు తనిఖీలు చేపట్టాం. జరిమానాలు విధించాం. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అధికారులు విధులు నిర్వహిస్తున్నారు.తప్పనిసరిగా పట్టణ వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలను చేసి చర్యలు తీసుకుంటాం.

**-కోదాడ పట్టణ మున్సిపల్ కమిషనర్, రమాదేవి**

# ప్రాణదాత ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి, డిసెంబర్ 22 ( నినాదం న్యూస్) :** గుండె సమస్యలతో బాధపడుతున్న ఒక పేద బాలుడికి శస్త్ర చికిత్స చేయించి ప్రాణదాతగా నిలిచిన స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పట్ల సర్వత్రా అభినందనలు వెలువెత్తుతున్నాయి.మండల కేంద్రానికి చెందిన ఎండి. జావేద్ హోటల్లో వెయిటర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పూట గడవడమే కష్టంగా ఉన్న జావీద్ కు తన కుమారుడు జుబేరు గుండె సమస్యలతో బాధపడుతున్నాడు. గుండె ఆపరేషన్ కోసం డబ్బు లేక ఇబ్బందులకు గురవుతున్న జావేద్ పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకెళ్లారు. దాంతో మానవత్వం మూర్తిభవించిన ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయించి ఆ బాలుడికి నిమ్స్ లో వైద్యం చేయించారు. ప్రస్తుతం ఆ బాలుడు కోలుకుంటున్నాడు. స్థానిక ఎమ్మెల్యే ఆదివారం కోరుకుంటున్నా పరామర్శించాడు. ఈ సందర్భంగా జావేద్ కుటుంబ సభ్యులు బాలు నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, నాయకులు ఎండి రియాజ్ పాషా, ఎండి జహంగీర్, కాసారం శ్రీనివాస్, నల్లవెల్లి సదానందం, ఎలిమినేటి నరసింహ, గుణమోని కొండల్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# బాధితుడికి సెల్ ఫోన్ అప్పగింత




**మహాముత్తారం, డిసెంబర్ 22(నినాదం న్యూస్):** బైక్‌పై వెళ్తూ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు తిరిగి బాధితుడికి అప్పగించిన సంఘటన మహాముత్తారంలో చోటు చేసుకుంది. మహాముత్తారంకు చెందినపక్కల రాజబాబు తన బైక్‌పై వెళ్తుండగా గుర్తు తెలియని ప్రాంతంలో రూ.20వేల విలువ చేసే మొబైల్ ఫోన్‌ను పడిపోయింది. మొబైల్ ఫోన్ పోయినట్లుగా మహాముత్తారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా స్పందించిన పోలీసులు సీఈఐఆర్ ద్వారా పొయిన మొబైల్ ఫోన్ ఆచూకిని గుర్తించి తిరిగి బాధితుడికి అప్పగించారు. ఎవరైనా మొబైల్ ఫోను పోగొట్టుకోవడం లేక దొంగిలించబడినట్లు అయితే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌ను కనిపెట్టవచ్చని ఎస్ఐ మహేందర్‌కుమార్ తెలిపారు.

## ఈ ఏడాది హైదరాబాద్ ప్రశాంతం కానీ, 297 కోట్లు పోగొట్టుకున్నారు!



**హైదరాబాద్, నినాదం న్యూస్ :** హైదరాబాద్ నగరం 2024వ సంవత్సరంలో చాలా ప్రశాంతంగా ఉందని సిటీ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక నేర నివేదికపై సీపీ సీవీ ఆనంద్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ కమిషనర్ పరిధిలో అన్ని పండగలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. హోంగార్డు నుంచి సీపీ వరకూ అందరూ కష్టపడ్డారని.. అందరికీ కృతజ్ఞతలు అని చెప్పారు.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు కూడా విజయవంతంగా పూర్తి చేశామని సీపీ తెలిపారు. అయితే, క్రైమ్ రేట్ ఈ సంవత్సరం కొంత పెరిగిందని వెల్లడించారు. డయల్ 100కి వస్తున్న ఫిర్యాదులపై స్పందన పెరిగిందన్నారు. క్రైమ్ జరిగినప్పుడు ఘటనా స్థలానికి ఏడు నిమిషాల కన్నా తక్కువ సమాయానికే చేరుకుంటున్నామని తెలిపారు. 129 పెట్రోల్ కార్స్, 210 బ్లూ కోల్ట్ వాహనాలు, ఇంటర్ సెప్టర్ వాహనాలను కూడా విజిబుల్ పోలీసింగ్ భాగస్వామ్యం చేశామని వెల్లడించారు. రాత్రిపూట గస్తీకూడా పెంచామన్నారు.సౌండ్ పొల్యూషన్ పై తాము తీసుకున్న నిర్ణయాలకు ప్రజల నుంచి మద్దతు వస్తోందని సీపీ తెలిపారు. డీజేల సౌండ్‌పై అప్పుడప్పుడు ఇంకా కొన్ని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 45 శాతం ఎఫ్ఐఆర్‌లు పెరిగినట్లు సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. పెరిగిన ఫిర్యాదుల్లో చిన్న చిన్న చోరీలు, యాక్సిడెంట్ కేసులున్నాయని చెప్పారు. గతంలో చిన్న ఫిర్యాదులకు ఎఫ్ఐఆర్ నమోదు జరగకపోయేదని.. ఇప్పుడు ప్రతి చిన్న నేరానికి కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో కేసుల సంఖ్య పెరిగిందని వివరించారు.కిడ్నీప్ కేసుల్లో 85 శాతం పెరుగుదల నమోదైందని, మొబైల్ చోరీల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని చెప్పారు. సైబర్ నేరాల వల్ల డబ్బులు పోగొట్టుకున్నవారి సంఖ్య కూడా బాగా పెరుగుతోందని సీపీ తెలిపారు. ప్రజల్లో ఎంత అవగాహన కల్పించినా.. ప్రజలు మోసపోతూనే ఉన్నారని సీపీ పేర్కొన్నారు. డిజిటల్ అరెస్ట్ అనగానే భయపడి డబ్బులు పోగొట్టుకుంటున్నారని చెప్పారు. పెట్టుబడుల విషయంలోనూ మోసపోతున్నవారి సంఖ్య ఎక్కువగానే ఉందని సీపీ తెలిపారు. గత ఏడాది కంటే 91 శాతం ఎక్కువ డబ్బు పోగొట్టుకున్నారని చెప్పారు. కరెంట్ ఖాతాల ద్వారా సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని సీపీ తెలిపారు. ఎటువంటి విచారణ లేకుండానే కొందరికి బ్యాంక్ సిబ్బంది కరెంట్ ఖాతాలు ఇస్తున్నారని చెప్పారు. అంతేగాక, సైబర్ నేరగాళ్లకు కొందరు బ్యాంక్ సిబ్బంది కూడా సహకరిస్తున్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు.ఈ ఏడాది రూ. 297 కోట్లు సైబర్ నేరాల్లో పోగొట్టుకున్నారని.. రూ. 42 కోట్లు సైబర్ నేరగాళ్ల నుంచి రికవరీ చేశామని సీపీ తెలిపారు. సైబర్ నేరాల్లో 30 శాతం కేసులు డిటెక్షన్ పెరుగుదల ఉందన్నారు. 500 మంది కన్నా ఎక్కువ సైబర్ క్రిమినల్స్‌ను అరెస్ట్ చేశామని సీపీ వివరించారు. నగరంలో ఆపరేషన్ రోప్‌ను తీవ్రం చేశామన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్ కట్టడిలో టాస్క్ ఫోర్స్ ముందుందన్నారు. రౌడీలపై టాస్క్ ఫోర్స్ ఉక్కు పాదం మోపుతోందని తెలిపారు.

## నేషనల్ ఐకాన్‌ను టార్గెట్ చేస్తారా ?

**హైదరాబాద్, నినాదం న్యూస్ :** పుష్ప2 చిత్రం విడుదల సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ కు వెళ్లి తొక్కిసలాటలో ఓ మహిళ మృతికి కారణమయ్యారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న హీరో అల్లు అర్జున్ ఇంటిపై ఇవాళ కొందరు అగంతకులు దాడి చేశారు. జుబ్లీహిల్స్ లోని అల్లు అర్జున్ ఇంట్లోకి దూసుకెళ్లి కాసేపు రభస సృష్టించారు. ఓయూ జేఏసీ నాయకులమని చెప్పుకుంటున్న కొందరు అల్లు అర్జున్ ఇంట్లోకి వెళ్లి పూలకుండీలు పగులగొట్టి, లోపలికి రాళ్లు, టమోటాలు విసిరారు. దీన్ని బీజేపీ ఖండించింది.అల్లు అర్జున్ ఇంటిపై ఇవాళ జరిగిన దాడిని ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఖండించారు. ఈ మేరకు ఆయన ఓ ట్వీట్ చేసారు. ఇందులో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేసారు. చతెలంగాణలో దారుణ దృశ్యాలు! అంటూ ఆయన ట్వీట్ చేశారు. అందులో కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దక్షిణ భారతదేశంలో అత్యధిక పన్ను చెల్లింపుదారు చఅల్లుఅర్జున్‌ను లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు.నేషనల్ ఐకాన్ అయిన అల్లు అర్జున్ ఇంటిపై రాళ్లు రువ్వడం, వేధించడం, జాతీయ అవార్డు అందుకున్న వారితో ఇలా వ్యవహరిస్తారా? అని విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. ఇది అవమానకరం మరియు ఆమోదయోగ్యం కాదని విష్ణు తన ట్వీట్ ముగించారు. దీనికి అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటనపై ఓ టీవీ ఛానల్ వీడియోను కూడా జత చేశారు. ఇప్పటికే ఏపీ, తెలంగాణ ఇరు రాష్ట్రాలకు చెందిన బీజేపీ నేతలు అల్లు అర్జున్ కు మద్దతుగా స్పందిస్తున్నారు. అదే సమయంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు.

## బీఆర్ఎస్ బిజెపి చేస్తున్న ఆరోపణలను కండిస్తున్నాం



**డిసెంబర్ 22 నినాదం న్యూస్ :** గత కొద్ది రోజులుగా బీఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి భూములను కట్టబెట్టాలని మంత్రి శ్రీధర్ బాబు శీను బాబు పై చేస్తున్న ఆరోపణలు ఖండిస్తూ మారుమూల ప్రాంతమైన పలిమేల మండల ప్రజలపై వారు చూపిస్తున్న ప్రేమ అభిమానానికి వారు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక మా నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని ప్రజాక్షేత్రంలో తప్పకుండా ప్రజలు శిక్షించడం జరుగుతుంది. ఇలాంటి గ్లోబల్ ప్రచారాన్ని ప్రజలు ఎప్పటికీ ఎలా నమ్మరని పలిమెల మండల ప్రజలకు ఎవరు ఎలాంటి నాయకులు దోచుకొని దాచుకునే వారు ఎవరో ప్రజలకు తెలుసని టిఆర్ఎస్ బిజెపి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ లెంకలగడ్డ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటస్వామి మండల ప్రధాన కార్యదర్శి కోయల్ కార్ సతీష్ కుమార్ మైనార్టీ నాయకులు ఎస్.కె హెూలీ హైదర్ కమ్మల శ్రీనివాస్ నానువాల తిరుపతి బండారి సంతురి లక్ష్మణ్ చెన్నూరు చంద్రకళ మడప రామ చెన్నూర్ జయ ఆత్మూరు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి, డిసెంబర్ 22 ( నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ సాయి సుమంగళి గార్డెన్స్ లో నీటి సంఘం మాజీ చైర్మన్ ఎల్లంకి రాధా కిషన్ కుమారుడు ఎల్లంకి ధనేష్ కుమారుని జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని చిరంజీవి హానిత్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గం నాయకులు సిరాజ్ ఖాన్, నాయకులు కాసారపు శ్రీనివాస్, ఎండి జహంగీర్, గోవిందు రవి,గుణమోని కొండల్ యాదవ్, ఎండి. సిద్దిక్ బాబా, ఎలిమినేటి నరసింహ, గోవిందు ప్రసాద్ పాల్గొన్నారు.

## అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత



**చింతపల్లి ,డిసెంబర్ 22 ( నినాదం న్యూస్):** హైదరాబాదుకు అక్రమంగా అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనపరుచుకున్నట్లు ఎస్సై భీమనమోని యాదయ్య తెలిపారు. మల్లెపల్లి నుంచి హైదరాబాదుకు 12 ఆవులు, లేగ దూడలను బొలెరో గూడ్స్ వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా ఆదివారం నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

## మహిళా అదృశ్యం



**చేవెళ్ల, డిసెంబర్ 22(నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని పోత్ గల్ గ్రామానికి చెందిన ఫాతిమా బేగంభర్త హఫీజ్ (50) అనే మహిళ అదృశ్యమైనట్లు తమ కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం పోత్ గల్ గ్రామానికి చెందిన ఎండి ఫాతిమా బేగం బంధువులలో ఒకరు అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రిలో ఉన్నారని వారిని చూసి వచ్చేందుకు వెళ్లిన మహిళ దురదృష్టవషత్తు అదృష్టమైందని తెలిపారు.నలుపు రంగు వస్త్రాలు ధరించి ఉన్నట్లు,ఆమె తెలుగు హిందీ మాట్లాడగలదని తెలిపారు.ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది నెంబర్లను 7993634533, 9948920322, 9704063876.సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## గురుకులల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్షులు చరణ్ గౌడ్





**చేవెళ్ల, డిసెంబర్ 22(నినాదం న్యూస్):** గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు చరణ్ గౌడ్ అన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల పరిధిలోని వివిధ గురుకుల పాఠశాలలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు చరణ్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి కొంతమంది విద్యార్థులు అనారోగ్యాల పాలై చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలకు నాణ్యమైనటువంటి ఆహార పదార్థాలు సప్లై చేయాలని అలాగే పరిశుభ్రమైన కూరగాయలు సప్లై చేయాలని వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు గురుకుల పాఠశాల పై అధికారుల పర్యవేక్షణ సరే సరే నిరంతరం ఉంచాలని అన్నారు మొయినాబాద్ మండల పరిధిలోని గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, సాయి గౌడ్, ప్రదీప్ ,రాహుల్,విష్ణు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు రావలసిన బకాయిలు రాబడుతా..

- కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజవర్గం ఐడిఏ జీడిమెట్ల సూపర్ మాక్స్ కంపెనీలో పనిచేస్తున్న 1050 మంది కార్మికులకు గత రెండు సంవత్సరాల నుండి వారికి రావలసిన బకాయిలు చెల్లించడం లేదు. ఉద్యోగం లేక ఆర్థిక సహాయం అందక 40 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని, పిఎఫ్ అంతరాయం వల్ల మరోక ఫ్యాక్టరీలో చేరలేకపోవడంతో కుటుంబలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని వారి గోసను మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కు కార్మికులు వివరించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలో మిమల్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిపించి మీ సమస్యలకు పరిష్కారం చేస్తానని భరోసా ఇచ్చారు. ఇంతకాలం ఉద్యోగాలు లేక ఉపాధి కరువై అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న కార్మికులకు రావలసిన మొత్తం బకాయిలను చెల్లించేలా చర్యలు చేపడతామని కూనా శ్రీశైలం గౌడ్ కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ మాక్స్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ , దయాకర్, కవిత, శ్రీను రామచంద్ర రెడ్డి, భారత్ రాజు, గణపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 26న అల్వాల్‌కు మంద కృష్ణ మాదిగరాక



**అల్వాల్, డిసెంబర్ 22( నినాదం న్యూస్):** ఈ నెల 26న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం లోతుకుంట శుభశ్రీ గార్డెన్ లో జరగనున్నట్లు బైరి శివ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు వారు తెలిపారు. కావున. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు పాల్గొంటారు. కావున జిల్లా పరిధిలో ఉన్న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారుఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆనంద్, గ్యార కృష్ణ, బత్తిని శివ, గణేష్, కొంపల్లి విజయ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల పాలిట సీఎంఆర్ఎఫ్ ఆరోగ్య సంజీవని







- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముగ్గురు లబ్ధిదారులకు 5.10 లక్షల విలువ గల ఎల్ఓసీ చెక్కులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పంపిణీ చేశారు. చింతల్ ప్రాంతానికి చెందిన వర్గీస్ థామస్ తండ్రి లేట్ సి.ఎస్.థామస్ (2.00 లక్షలు), అపురూప కాలనీకి చెందిన టి.వరలక్ష్మి తండ్రి టి. నాగేశ్వర రావు (1.10 లక్షలు), జగద్గిరిగుట్టకు చెందిన వి.హరీష్ తండ్రి వి.కుమారస్వామి (2.00 లక్షలు) లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం నిధులను మంజూరు చేయించారు.సుమారు 5.10 లక్షల రూపాయల విలువ గల మూడు ఎల్ఓసి చెక్కులను ఎమ్మెల్యే వారి క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు సంజీవని వంటిదని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా గౌడ్, ఇస్మాయిల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ ఘర్ షాది ఖానాను అభివృద్ధి చేస్తా..

- ఎమ్మెల్యేకు అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజుల రామారం డివిజన్ ప్రకాశం పంతులు నగర్ లోని ఉర్దూ ఘర్ షాదీ ఖానా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి ఉర్దూ ఘర్ షాదీ ఖానాను ప్రజల సౌకర్యార్థం మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌గా అభివృద్ధి చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేసే కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే 2015 సంవత్సరంలో వారి సొంత నిధులతో శిధిలావస్థలో ఉన్న "ఉర్దూ ఘర్ షాదీ ఖానా"ను పునఃనిర్మాణం గావించి ఎంతో అభివృద్ధి చేశారు. ప్రస్తుతం ప్రకాశం పంతులు నగర్ లో సుమారు 15 వేల ముస్లిం కుటుంబాలు నివాసం ఉంటున్నారని రోజు రోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల సౌకర్యార్థం ఉర్దూ ఘర్ షాది ఖానను మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ గా అభివృద్ధి చేయాలని వినతి పత్రంలో కోరారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితంలో ప్రజాసేవయే ముఖ్యం. అభివృద్ధి మాటల్లో కాదు చేతల్లో ఉండాలని బలంగా నమ్మే వ్యక్తిని అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిత్యం పనిచేస్తూనే ఉంటానని, రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం ఖాన్, ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, నాయకులు సయ్యద్ రషీద్, సయ్యద్ జహీరుద్దీన్, లాల్ మొహమ్మద్, హాసన్ ఖాన్, మిర్జా రషీద్ బేగ్, నుస్రత్, ఇబ్రహీం ఖాన్, సలీం, ఖలీల్ అహ్మద్, సయ్యద్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పత్రీజీ ధ్యాన మహా యాగం-3 ప్రారంభం

- పిరమిడ్ ప్రాంగణానికి చేరుకున్న పత్రీజీ చైతన్య జ్యోతి రథయాత్ర



**మహేశ్వరం, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామ సమీపంలోని కైలాసపురి మహేశ్వర మహాపిరమిడ్ లో 'పత్రీజీ ధ్యాన మహా యాగం-3' కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమం వైభవోపేతంగా కొనసాగనుంది. డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిన మొదటి రోజు కార్యక్రమాల్లో 225 గంటల అఖండ ధ్యానం పరిణిత పత్రీ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో ధ్యానులు, మాస్టర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ధ్యాన సాధన చేసారు. 'పత్రీజీ ధ్యాన మహా యాగం-3'కు ఆహ్వానిస్తూ 'పత్రీజీ చైతన్య జ్యోతి రథయాత్ర' తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. బ్రహ్మర్షి పత్రీజీ జన్మదినం రోజైన నవంబర్ 11న కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహాపిరమిడ్ లో రథయాత్ర ప్రారంభమై అనంతరం తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. పర్యటనను విజయవంతంగా పూర్తిచేసుకొని 'పత్రీజీ ధ్యాన మహా యాగం-3' శనివారం మహేశ్వర మహాపిరమిడ్‌కు చేరుకోగా మాస్టర్లు, ధ్యానులు ఘనస్వాగతం పలికారు. భారీ ఊరేగింపు నిర్వహించి నృత్యాలు చేస్తూ నినాదాలు చేస్తూ పత్రీజి చైతన్య జ్యోతి రథయాత్రకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పరిణిత పత్రీతో పాటు మహేశ్వర మహాపిరమిడ్ ట్రస్ట్ సభ్యులు, సీనియర్ పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో యువతరం భాగస్తులు కావాలి





- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ డివిజన్ అంబేద్కర్ నగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.కాలనీ అభివృద్ధిలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతోపాటు యువకుల పాత్ర ఎంతో కీలకమని, అభివృద్ధిలో యువతరం అభివృద్ధి భాగస్వామ్యులైతేనే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అంబేద్కర్ నగర్ కాలనీ అభివృద్ధికి గతంలో ఎన్నో నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రాబోయే రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు సారా శివకుమార్ గౌడ్ (దిలీప్), ప్రధాన కార్యదర్శి కురుమ రాజేష్ ముదిరాజ్, కమిటీ సభ్యులు నరేష్, సయ్యద్ అన్వర్, నరసింహ చారి, అంబా రాజు, కిష్టయ్య గౌడ్, రాజు, నాగభూషణం, నాగేష్, వైకుంఠం, పొన్నాల శ్రీకాంత్, వెంకటేష్ గౌడ్, సయ్యద్ అహ్మద్, కలెం శ్రీకాంత్ గౌడ్, తులసి బాయ్, సంధ్య, పుష్ప, ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండగ క్రిస్మస్





- చేవెళ్లలో ఘనంగా మేరి క్రిస్మస్ వేడుకలు
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పామేన భీమ్ భరత్

**చేవెళ్ల, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** ప్రపంచ వ్యాప్తంగాఎక్కువ దేశాలు జరుపుకునే ఏకైక పండగ క్రిస్మస్ అని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రలోని కర్మేల్ చర్చి లో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జీసస్ ప్రపంచానికి శాంతిని బోధించారని, ఆయన చూపిన శాంతి మార్గంలో నడవాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కవ దేశాలు శాంతియుతంగా జరుపుకుంటున్న ఏకైక పండగ క్రిస్మస్ అన్నారు. భారతదేశంలో బిజెపి ప్రభుత్వం కులాల మధ్యల మతాల మధ్యన చిచ్చుపెట్టి మరణాహోమం సృష్టిస్తుందని అన్నారు. అన్ని కులాలను మతాలను కలుపుకుని మతసమరస్యానికి కంగ్రెస్ పార్టీ పెంపోందిస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ యూవజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్,బురణ్ సురేష్,సిఐ భూపాల్ శ్రీధర్,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పాస్టర్స్ స్టీఫెన్ సంఘపెద్దల విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు వివరించారు. తమ ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వివిధ శుభకార్యాలు హాజరు కావాలని ఆయా ప్రాంతాలకు చెందిన పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## శ్రీ వేణుగోపాల స్వామి పుష్కరిణి పునరుద్ధరణకు హాజరుకావాలని ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం, శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి నిర్వహణ సభ్యుల ఆధ్వర్యంలో డిసెంబర్ 23 సోమవారం రోజున,ఉదయం 9:45 నిమిషాలకు శ్రీ వేణుగోపాల స్వామి వారి పుష్కరిణి (కోనేరు ) పునరుద్ధరణ వేడుకలు నిర్వహించుటకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ కె.యం.ప్రతాప్ ను, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్ గౌడ్ హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి వ్యవస్థాపక అధ్యక్షులు,శ్రీ వేణుగోపాలస్వామి, ప్రధాన అర్చకులు శ్రీ తిరుమల మధుసూదనాచార్యులు, శ్రీ ఆచార్య తిరుమల కృష్ణ చైతన్య, శ్రీ తిరుమల రామానుజాచార్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఎమ్మెల్యేకు వినతి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128- చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి కాలనీలోని ధోబి ఘాట్ సమీపంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీవాసుల వినతిపై వెంటనే స్పందిస్తూ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టే అక్రమ నిర్మాణదారులపై వెంటనే చర్యలు తీసుకోని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని సబంధిత రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.

## జమ్మికుంటలో ఘనంగా మిని క్రిస్మస్ వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** జమ్మికుంటమునిసిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ లో గెత్సె మనే ప్రార్థన మందిరంలో కరుణాపురం పాస్టర్ జోజి పాల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా క్రైస్తవ సహోదరి సహోదరిమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నపిల్లలు కీర్తనలు పాడుతూ నృత్యం చేశారు, అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ స్వీట్లు పంపిణీ చేశారు, అలాగే క్రైస్తవ సహోదరి సహోదరులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఇల్లందుల భద్రయ్య, వరికోప్పుల కొండయ్య, వీరార పు రామనాథం, ఎర్ర సారయ్య, గుల్లి కుమార్, మోలుగురు మొగిలి పెద్ద మల్లయ్య, మహేష్, రమేష్, సూర ఎల్ల స్వామి, తో పాటు క్రైస్తవ సహోదరి సహోదరుమనలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### -జేడీఎస్ నేత వాసు వడ్లూరి




**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను వ్యంగంగా మాట్లాడిన తీరును జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం పట్టణంలో మాట్లాడుతూ రాజ్యసభలో ఎటువంటి పరిణామాల పరిస్థితుల్లో అమిత్ షా మాట్లాడినప్పటికీ ఈ దేశ మెజారిటీ ప్రజల ఆరాధ్యుడు అంబేద్కర్ పేరును పదేపదే అవమాన కరంగా మాట్లాడడం ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు అనుభవిస్తూ నే వ్యతిరేకిస్తున్నారం టే రాజ్యాంగ మనుగడకు ప్రమాదమే అని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.అంబేద్కర్‌ను అవమానిస్తే సహించేది లేదని దేశ ప్రజలకు బేషరతుగా అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ నిర్మాతను అవమానించిన పార్టీలకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.బిజెపి అధిష్టానం అమీషా ను వెంటనే సస్పెండ్ చేయాలని తనను కేంద్ర మంత్రి పదవి నుండి కూడా భర్తరఫ్ చేయాలని భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ బి ఎం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరి సమ్మయ్య, బీసీ సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న,మాస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్ సారయ్య, మొలుగురి కొమురయ్య, సొల్లు శంకర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూరిని కలిసిన యూత్ కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం న్యూస్) :** ఇటీవల తెలంగాణ లో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో గెలిచిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నేతలు ఆదివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను మండలంలోని చెల్పూర్ గ్రామంలో కలవగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులను వెంకట్ అభినందించి వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులు పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం పనిచేయాలని ముఖ్యంగా యువత సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ చిన్నాల శ్రీకాంత్ యాదవ్ ప్రధాన కార్యదర్శి శనిగరం తరుణ్ కుమార్ నాయకులు మార్కా సురేందర్,విష్ణు తదితరులు ఉన్నారు

## గడ్డం వెంకట స్వామి(కాక) సేవలు చిరస్మరణీయం

### -మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం వెంకటస్వామి (కాక) పేదలకు కార్మికులకు మెరుగైన జీవన సదుపా యాలను కల్పించడం కోసం విశేష కృషి చేశారని ఇల్లంతకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి 10 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో కార్మికులకు వారి కుటుంబాలకు పెన్షన్స్ స్కీం అమలయ్యేలా చేసిన ఆధ్యుడు కాకా అని ,పేదల కోసం నిగ్గదీసి అడగడం లో నిజం మాట్లాడడం లో కాక వెనుకడుగు వేసిన రోజు లేదని ,అంబేద్కర్ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహానీయుడు అని వారు కొనియాడారు. వెంకటస్వామి పేదల పక్షపాతి అని రాజకీయాలకు అతీతంగా ఎంతో మందికి చేయూతను అందించారని రాజకీయ భీష్ముడు కార్మిక బాంధవుడు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్,గుండ్ల వెంకన్న ,రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి,గోలి కిరణ్ పెద్ది కుమార్ ,రాజబాబు, కొమురయ్య, రాజయ్య ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్యకు ఎమ్మెల్సీ బల్మూరి పరామర్శ



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు పొన్నగంటి మల్లయ్య సోదరుడు బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు . ఆదివారం మున్సిపల్ పరిధి లోని మోతుకులగూడెం గ్రామంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను ఆయన పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొన్నగంటి రాము, పొన్నగంటి సారంగం, బిట్ల కళావతి మోహన్, మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య , కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్, నాయకులు కామిశెట్టి మల్లయ్య, పొన్నగంటి అంజయ్య, పొన్నగంటి రవీందర్, చందుపట్ల కృష్ణారెడ్డి, పొన్నగంటి కొమరయ్య ,బల్గూరి మాధవరావు, జెమిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

- అభివృద్ధి విషయాలను ప్రణవ్ దృష్టికి తీసుకు వెళ్ళండి
- దళిత స్పీకర్ పై దాడికి యత్నం హేయమైన చర్య
- కల్వకుంట్ల కుటుంబ మెప్పు కోసమే ఎమ్మెల్యే ఆరాటం
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్





**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేసి కేవలం కల్వకుంట్ల కుటుంబ సభ్యుల మెప్పు కోసమే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ప్రజలను వంచించి ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజల పరువు తీస్తున్నాడని కౌశిక్ రెడ్డి పై మండిపడ్డ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. అభివృద్ధి విషయాన్ని గాలికి వదిలేసి కల్వకుంట్ల కుటుంబానికి దాసోహం చేస్తూ అసెంబ్లీలో ప్రజల సమస్యలను విస్మరించి ఆ కుటుంబ సభ్యులను కాపాడేందుకు దళిత స్పీకర్ పై ప్లాకార్డులను విసిరేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీరు హేయమైన చర్య అని ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ మండిపడ్డారు. ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సుడిగాలి పర్యటన చేశారు. హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని కందుగుల గ్రామంలో జయన్న ఫౌండేషన్ గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు . అనంతరం చెల్పూర్, జమ్మికుంట, కొత్తపల్లి, సిరిసిడు, మల్లన్న పల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఇందిరానగర్ శాలపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు సమావేశానికి వస్తు మృత్యువాత పడగా వారి కుటుంబాలకు 10 లక్షలు ఇస్తానని మాట ఇచ్చి ఇప్పటివరకు ఆ మాటను నెరవేర్చుకొని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని ధ్వజమెత్తారు. దళితులకు అండగా ఉంటానని చెప్పుకుంటూ దళితులను మోసం చేస్తున్న దగా కోరు ఎమ్మెల్యే అని, దళిత బంధు రెండో విడత రాకుండా అడ్డుకోవడంతోపాటు ఈ ప్రాంతంలోని చాలామంది వ్యక్తులకు ఉద్యోగాలు ఇస్తానని నమ్మించి డబ్బులు కాజేసిన మోసకారి పాడి కౌశిక్ రెడ్డి అని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రజల సమస్యల గురించి చర్చించకుండా కల్వకుంట్ల కుటుంబ సభ్యులను కాపాడేందుకు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. జమ్మికుంట- కొత్తపల్లి ప్రాంత ప్రజలు రైల్వే బ్రిడ్జి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న ఇన్చార్జ్ ప్రణవ్ బాబుతో కలిసి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కేంద్రం సహాయంతో ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇకనైనా చిల్లర వేషాలు మానుకొని ప్రజల సమస్యల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే విధంగా ఎమ్మెల్యే పనిచేయాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో కసు బోజుల వెంకన్న, శ్రీనివాస్, సలీం, శ్రీకాంత్, పాషా చిన్నింటి నాగేంద్ర నరసింహ ఓల్లాల శ్రీనివాస్ చంద్రగిరి ప్రభుదాస్ వాసాల రామస్వామి తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

- ఎమ్మెల్సీ బల్మూరికి వినతి పత్రం అందజేసిన కోడిగూటి ప్రవీణ్



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** హుజరాబాద్ మండలం లోని శాలపల్లి ఇందిరానగర్ గ్రామ పరిధిలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కలిసి వినతి పత్రం అందించిన ఇందిరానగర్ మాజీ సర్పంచ్ కోడిగూటి శారద ప్రవీణ్. ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గం లో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ వెంకట్ ను జమ్మికుంటలో కలిసి గ్రామ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని ప్రవీణ్ కోరారు. ఇందిరా నగర్ గ్రామపంచాయతీగా ఏర్పడి సుమారు పది సంవత్సరాలు పూర్తయినప్పటికీ గ్రామంలో పశువైద్యశాల లేదని అలాగే చల్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు మరమ్మత్తులు లేక శిథిలావస్థకు చేరుకుందని దాని అభివృద్ధి కొరకు 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని ఆయన ఎమ్మెల్సీకి వివరించారు. పద్మశాలి కుల సంఘం భవనం కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు పది లక్షల రూపాయలు నిధులు కావాలని గ్రామంలో ఒక దేవాలయం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని దానితోపాటు పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి సహకరించాలని కోరారు. చెల్పూరు చెరువును సిద్దిపేట కోమటి చెరువు తరహాలో అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇందిరానగర్ గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్సీకి వివరించగా ఈ విషయాలను నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్లి మంత్రి ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు.

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది





- క్రీడలలో గెలుపు ఓటములు సహజం
- భానుపురి ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ ప్రారంభించిన ఆర్గనైజర్లు

**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 22 ( నినాదం న్యూస్) :** క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఆర్గనైజర్లు గుండెపూరి సతీష్ ,గాదె శ్రీకాంత్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్ వి డిగ్రీ కళాశాలలో తమ స్నేహితుడు టోర్నమెంట్ దాత శ్రీరామ్ సాయిరాం జన్మదిన సందర్భంగా భానుపురి ప్రీమియర్ లీగ్ వన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలిపారు. గ్రామీణ స్థాయిలో క్రీడా నైపుణ్యం కలిగిన ప్రతి క్రీడాకారున్ని గుర్తించడమే లక్ష్యమని అటువంటి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు భానుపురి ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించామని అన్నారు. అనంతరం టోర్నమెంట్ దాత శ్రీరామ్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం క్రీడాకారులు కేకును కట్ చేసి లీగ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బహుమతి దాత గ్లోబల్ కంటి ఆసుపత్రి వైద్యులు క్రాంతి కుమార్ రెడ్డి, పగిడోజు వెంకటరమణ, రాపర్తి రమేష్, ఉయ్యాల ఉపేందర్, సుధాకర్, ఆనంద్, డిజె కిరణ్, చింత సుధీర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు విద్యుత్ మీటర్ మంజూరు చేసిన అధికారులు






- మరో ఇంటి నంబర్తో విద్యుత్ కనెక్షన్ పొందిన వైనం
- అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్న విద్యుత్ అధికారులు
- హైకోర్టు స్టే ఆర్డర్ ను సైతం లెక్క చేయడం లేదు
- భూ యజమాని విజ్ఞప్తులను సైతం పట్టించుకోని వైనం

**జమ్మికుంట,డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఇక్కడ గొట్టె.ప్రేమావతి అనే మహిళకు సర్వే నంబర్ 467 లో రెండు గంటల భూమి కలదు. ఈ భూమికి సంబంధించి అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాయి.. అయితే ఈ భూమిపై కన్నేసిన కొంత మంది వ్యక్తులు భూ యజమాని లేని సమయంలో ఆ స్థలంలో ఒక రేకుల షెడ్డు అర్ధరాత్రి పూట నిర్మాణం చేశారు. ఈ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు కానీ పత్రాలు కానీ లేవు, విషయం తెలుసుకున్న భూ యజమాని వారికి సంబంధించిన భూమి ఇతర వ్యక్తులకు అన్యాక్రాంతం అయిందని తమకు న్యాయం చేయాలని కోరుతూ సంబంధిత పోలీసు స్టేషన్లో, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగినది.కానీ ఎలాంటి న్యాయం జరగకపోవడంతో ఉన్నత న్యాయస్థానం అయిన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం జరిగినది, దీనిపై విచారించిన న్యాయస్థానం భూ యజమానికి స్టే ఆర్డర్ ఇవ్వడం జరిగినది. ఇది ఇలా ఉండగా విద్యుత్ శాఖ అధికారులు అక్రమ నిర్మాణ షెడ్డు కు విద్యుత్ మీటర్ బిగించడం జరిగినది, ఆక్రమణదారులు వేరే ఇంటి నంబరను క్రోడీకరిస్తూ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తు చేసుకున్నారు, ఈ దరఖాస్తు ఆధారంగా విద్యుత్ అధికారులు కనెక్షన్ జారీ చేయడం జరిగినది. దీనిపైన మండల రెవెన్యూ అధికారులు మున్సిపాలిటీ అధికారులు సమగ్ర విచారణ చేసి అట్టి నిర్మాణం తొలగించవలెనని భూ యజమాని కోరుతున్నారు.

# పసిఫిక్ మహా సముద్రంలో 7.4 తీవ్రతతో భారీ భూకంపం

పసిఫిక్ మహాసముద్రం రీజియన్ లోని వనౌటులో పెను భూకంపం సంభవించింది. చిన్న ద్వీపదేశం ఇది. ఇక్కడి తీరప్రాంతంలో 7.4 తీవ్రతతో భూమి కంపించింది. దీని తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు సునామీ హెచ్చరికలను జారీ చేశారు. ఆ తరువాత దాన్ని ఉపసంహరించుకున్నారు. భూకంప తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో తీర ప్రాంతాలు పోటెత్తాయి. అలలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. తొలుత సునామీ హెచ్చరికలు జారీ కావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. తీర ప్రాంతం మొత్తాన్నీ ఖాళీ చేయించారు. వనౌటు రాజధాని పోర్ట్ విలా బీచ్‌లను తాత్కాలికంగా మూసివేశారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం అర్ధరాత్రి 12:47 నిమిషాలకు భూకంపం సంభవించినట్లు యూఎస్‌జీఎస్ తెలిపింది. పోర్ట్‌విలాకు దక్షిణ దిశగా 57 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహా సముద్రంలో భూమి ప్రకంపించింది. ఉపరితలం నుంచి ఆరు కిలోమీటర్ల లోతున టెక్టోనిక్ ప్లేట్‌లో సంభవించిన పెను కదలికల వల్ల ఈ భూకంపం సంభవించినట్లు యూఎస్‌జీఎస్ పేర్కొంది. భూకంపం సంభవించిన వెంటనే హవాయ్‌లోని పసిఫిక్ సునామీ వార్నింగ్ సెంటర్ అప్రమత్తం అయింది.

## అమెరికాలో అనుమానాస్పద స్థితిలో తెలుగు విద్యార్థి మృతి

### -కుటుంబ సభ్యులను పరమర్శించిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన బండి రాజయ్య కుమారుడు బండి వంశీ గత సంవత్సరంఉన్నత చదువుల కోసం అమెరికాలో ఎమ్మెస్ చదివేందుకువెళ్ళాడు. కాంకోర్డియా సెయింట్పాల్వి విశ్వవిద్యాలయం మాగ్నోలియా ట్రైల్ ఈడెన్ ప్రేరీ, ఆప్ట్ 206, మిన్నెసోటా లో ఉంటున్నాడు.అమెరికా వెళ్ళిన వంశీ శనివారం రోజున రాత్రి తాను ఉంటున్న అపార్ట్మెంట్ కింద సెల్లార్లో కారు లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.ఇట్టి విషయం ఆదివారం వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జివొడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి కుటుంబ సభ్యులను పరమర్శించారు.ప్రభుత్వపరంగా తొందరగా మృతదేహం రప్పించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని కుటుంబానికి భరోసా కల్పించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ బల్మూరి



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి నసీరుద్దీన్ కుమారుడి వివాహం శనివారం జరగగా ఆదివారం జమ్మికుంట లోని ఆయన నివాసంలో నూతన వధూవరులను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, సీనియర్ జర్నలిస్టుగా సుపరిచితుడైన నసీరుద్దీన్ కుమారుడి వివాహానికి రావాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాల వల్ల రాలేక పోయానని ఎమ్మెల్సీ అన్నారు. అందుకే ఆదివారం పరి నివాసానికి చేరుకొని నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగిందని భవిష్యత్తులో వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని వారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎండి సలీం, మాధవరావు, సుంకరి రమేష్ పర్లపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** పెద్దపల్లి మాజీ ఎంపీ కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) పదవ వర్ధంతి హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సొల్లు బాబు మాట్లాడుతూ... గడ్డం వెంకటస్వామి (కాక) తెలంగాణ కొరకు అహర్నిశలు కృషి చేశాడని, సోనియా గాంధీ ని ఒప్పించడంలో వెంకటస్వామి కీలక పాత్ర పోషించారని, తెలంగాణ తీసుకరావడంలో తన వంతు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొలిపాక సారయ్య, సొల్లు దశరథం, అప్పల రఘుపతి, సొల్లు మహేందర్, గడ్డం దయాకర్, సొల్లు రమేష్, కొత్తూరి జీవన్, దాట్ల ప్రభాకర్, చౌదరి, స్వామి, సొల్లు సునీత తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు మటన్ లివర్ తింటే ఏమవుతుంది



మాంసం తినేవారికి లివర్ కూడా ఇష్టంగానే తింటారు. ఇందులో అధిక పోషకాలతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. కానీ, గర్భిణీ స్త్రీలు దీనిని తినకుండా ఉండటమే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. దానికి బదులుగా ఇతర ప్రత్యామ్నాయాలుగా కొన్ని ఆహారాలను సూచిస్తున్నారు. గర్భిణీలు మటన్ లివర్ తింటే ఏమవుతుంది? వైద్యులు ఏం చెబుతున్నారు. జంతువుల్లో ఉండే లివర్?లో ఐరన్?, ప్రోటీన్, విటమిన్ 12 వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అందుకే దీన్ని సూపర్ ఫుడ్‌గా ప్రచారం చేస్తారు. యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ కూడా కాలేయంలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని ధ్రువీకరించింది. రక్తహీనతను నివారించడానికి ఐరన్ చాలా ముఖ్యం. న్యూరల్ ట్యూబ్ లోపాలను నివారించడానికి ప్రోటీన్? కీలకం. అయినప్పటికీ గర్భిణీ స్త్రీలకు ఇది అంతగా మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. మితంగా తిన్నా కూడా ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. లివర్? తినడం వల్ల అభివృద్ధి చెందుతున్న శిశువుకు ప్రమాదకరమని చెబుతున్నారు. ఇందులో విటమిన్ ఏ అధికంగా ఉండటమే ఇందుకు కారణం. యూఎస్‌డీఏ ప్రకారం గర్భిణీ స్త్రీలకు విటమిన్ ఏ రోజుకు 8,000 అవసరమని నిర్ధారించింది. కానీ, కేవలం 100 గ్రాముల చికెన్ లివర్‌లో 11,100 విటమిన్ ఏ ఉంటుంది. మటన్ లేదా బీఫ్ లివర్‌లో ఇది మరింత ఎక్కువగా ఉంటుంది. అయితే, ఈ ప్రయోజనాలను ఇతర ఆహార పదార్థాల నుంచి పొందవచ్చు. గర్భధారణ సమయంలో విటమిన్ ఏ ఎక్కువగా తీసుకుంటారా? విటమిన్ ఏ ఆరోగ్యానికి చాలా అవసరం. కానీ అధిక మొత్తంలో అది హానికరం అని వైద్యులు చెబుతున్నారు. లివర్?లో పెద్ద మొత్తంలో విటమిన్ ఏ లేదా రెటినోల్‌ను కలిగి ఉంటుంది, ఇది ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే విషపూరితం అవుతుందని హెచ్చరిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు లివర్ తినడం ఎందుకు నివారించాలో వివరిస్తూ యూపీకి చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ అగర్వాల్ ఇలా అన్నారు. "లివర్‌లోని అధిక విటమిన్ ఏ కంటెంట్ ఉంటుంది. అధిక రెటినోల్తో ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతాయి. అంటే అభివృద్ధి చెందుతున్న పిండంలో వైకల్యం కలిగిస్తుంది" అని చెప్పారు.

**లివర్ ఎప్పుడు తినకూడదు..**

'విటమిన్ ఏ అధిక స్థాయిలు వల్ల పిండంలో కేంద్ర నాడీ వ్యవస్థ, క్రానియోఫేషియల్, గుండెలో పుట్టుకతో వచ్చే లోపాలతో ముడిపడి ఉన్నాయి. పిండంలో అవయవాలు ఏర్పడే మొదటి త్రైమాసికంలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది" అని అగర్వాల్ చెప్పారు.

## ఇది పండు కాదు అమృతానికి కేరాఫ్ అడ్రస్..

# డైలీ తింటే కొవ్వు వెన్నలా కరగాల్సిందే..



సిరల్లో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే ఆరోగ్యం క్షీణిస్తుంది.. కొలెస్ట్రాల్ అధిక రక్తపోటు, మధుమేహం, గుండెపోటు, గుండె వైఫల్యం, కరోనరీ వంటి అనేక ప్రమాదకరమైన వ్యాధులకు దారితీస్తుందని మనందరికీ తెలుసు.. అటువంటి పరిస్థితిలో ఒక ప్రత్యేక పండు మీకు సహాయం చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.. ఆ పండు ఏంటో తెలుసుకోండి.. ప్రస్తుత కాలంలో శరీరంలో అధిక కొలెస్ట్రాల్ సమస్య ప్రాణాంతకంగా మారుతోంది.. ఇది సైలెంట్ కిల్లర్.. ఆరోగ్యంపై తీవ్రంగా ప్రభావం చూపుతుంది.. వాస్తవానికి.. సిరల్లో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే.. ఆరోగ్యం క్షీణిస్తుంది.. శరీరంలోని హై కొలెస్ట్రాల్ (అధిక కొవ్వు) అధిక రక్తపోటు, మధుమేహం, గుండెపోటు, గుండె వైఫల్యం, కరోనరీ ధమని వ్యాధి, ట్రిపుల్ నాళాల వ్యాధి వంటి అనేక ప్రమాదకరమైన వ్యాధులకు దారితీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. అటువంటి పరిస్థితిలో, హైకొలెస్ట్రాల్ ను నియంత్రించేందుకు ఒక ప్రత్యేక పండు మీకు సహాయం చేస్తుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి అవకాడో తినవచ్చని డైటీషియన్లు పేర్కొంటున్నారు. దీనివల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొంటున్నారు. వాస్తవానికి అవకాడో ఖరీదైన పండు.. అయితే గత కొన్నేళ్లుగా ఈ పండును తినే ట్రెండ్ పెరిగింది.. ఇది గుండె, కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరం మొత్తం అభివృద్ధికి కూడా ఇది చాలా సహాయపడుతుందని పేర్కొంటున్నారు. అవకాడోలో పొటాషియం, విటమిన్లు బి, ఇ, సి కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

**అవోకాడోలో లభించే పోషకాలు:**



మధ్యస్థ పరిమాణంలో ఉన్న అవోకాడోలో సుమారు 240 కేలరీలు, 13 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 3 గ్రాముల ప్రోటీన్, 22 గ్రాముల కొవ్వు (15 గ్రాముల మోనోశాచురేటెడ్, 4 గ్రాముల బహుళఅసంతృప్త, 3 గ్రాముల సంతృప్త కొవ్వు ఉంటుంది), 10 గ్రాముల ఫైబర్, 11 మిల్లీగ్రాముల సోడియం ఉంటాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఇది చాలా సహాయకారిగా ఉండటానికి ఇదే కారణం..

**రోజూ అవకాడో తినడం వల్ల కలిగే ప్రయోజనాలు:**

దాదాపు 6 నెలల పాటు ఆవకాయను తినిపించడం ద్వారా చాలా మందిపై పరిశోధనలు జరిగాయి.. అవకాడో తీసుకున్న వారిని.. తీసుకోని వారి.. రక్త నమూనాలను పరిశీలించారు.. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పర్యవేక్షించారు.. అవకాడో తినడం వల్ల నడుము, పొత్తికడుపులోని కొవ్వు తగ్గుతుందని, రక్తనాళాల్లోని కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుందని పరిశోధనల్లో తేలింది. మీ మంచి ఆరోగ్యం కోసం మీరు కూడా ఈ ప్రత్యేకమైన పండును తినవచ్చని డైటీషియన్లు చెబుతున్నారు.

## నల్ల జీలకర్రలో పోషకాలు మెండు..!

దగ్గు, జలుబు వంటి ఇన్ ఫెక్షన్ లను తగ్గించడంలోనూ నల్ల జీలకర్ర ముందుంటుంది. నల్ల జీలకర్ర కషాయాన్ని తాగడం వల్ల ఇతర అనారోగ్య సమస్యలన్నింటి నుండి బయటపడవచ్చు. ఒక గ్లాస్ నీటిలో ఒక టీ స్పూన్ నల్ల జీలకర్రరను వేసి అర గ్లాస్ అయ్యే వరకు మరిగించి వడకట్టాలి. ఈ కషాయాన్ని.. సాధారణ జీలకర్ర అందరికీ తెలుసు.. కానీ, నల్ల జీలకర్ర గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు..! ఆయుర్వేదంలో ఈ నల్ల జీలకర్రను ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇందులో పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. దీనినే చేదు జీలకర్ర అని కూడా అంటారు.



నల్ల జీలకర్రలో శరీరానికి అవసరమయ్యే అనేక రకాల పోషకాలు ఉంటాయి. నల్ల జీల కర్రలో ఉండే రసాయనిక పదార్థాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతగానో ఉపయోగపడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నల్ల జీలకర్రతో దాదాపు అన్ని రకాల వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతారు. నల్ల జీలకర్ర యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరస్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. శరీరంలో తగినంత ఆక్సిజన్ లేకపోవడం వల్ల వచ్చే సమస్యలను తగ్గించడంలో నల్ల జీలకర్ర ఎంతగానో సహాయపడుతుంది. కడుపు సంబంధిత సమస్యలను, మూత్రపిండాల సంబంధిత సమస్యలను, కాలేయ సంబంధిత సమస్యలను, గుండె, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలను నయం చేయడంలో నల్ల జీలకర్ర దివ్య ఔషధంగా పని చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో అధికంగా ఉండే కొవ్వును కరిగించంలో, బీపీని నియంత్రించడంలో, చర్మ సంబంధిత సమస్యలను నయం చేయడంలో కూడా ఈ నల్ల జీలకర్ర దోహదపడుతుంది. శరీరంలో ఉండే నొప్పులను, వాపులను తగ్గిస్తుంది. ప్రస్తుతం వాతావరణ మార్పుల కారణంగా మనం ఇన్ ఫెక్షన్‌ల బారినపడుతున్నారు. కనుక నల్ల జీలకర్రను ఉపయో గించడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి, ఇన్ ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటామని నిపుణులు చెబుతున్నారు. దగ్గు, జలుబు వంటి ఇన్ ఫెక్షన్ లను తగ్గించడంలోనూ నల్ల జీలకర్ర ముందుంటుంది. నల్ల జీలకర్ర కషాయాన్ని తాగడం వల్ల ఇతర అనారోగ్య సమస్యలన్నింటి నుండి బయటపడవచ్చు. ఒక గ్లాస్ నీటిలో ఒక టీ స్పూన్ నల్ల జీలకర్రరను వేసి అర గ్లాస్ అయ్యే వరకు మరిగించి వడకట్టాలి. ఈ కషాయాన్ని గోరు వెచ్చగా ఉదయం పరగడుపున తాగడం వల్ల మనం రోగాల బారిన పడకుండా రక్షిస్తుంది.

## మేక పాలు తాగితే శరీరానికి ఎంత మంచిదో తెలుసా..



అయితే, డెంగ్యూ చికిత్సలో దీనికి శాస్త్రీయ ఆధారం లేదు. ఎముకలు దృఢంగా ఉండాలంటే రోజూ మేక పాలు తాగాలి. ఇందులో కాల్షియం ఉంటుంది. హై బీపీలో మేక పాలు అమృతం కంటే తక్కువ కాదు. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. మేక పాలు.. ఆయుర్వేదంలో ఔషధ నిధిగా పిలుస్తారు. ఎందుకంటే.. మేక పాలలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. తరచూ మేకపాలు తాగటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తున్నుయి. లాక్టోస్ అసహనం ఉన్నవారికి కూడా మేక పాలు తీసుకోవడం, జీర్ణం చేయడం సులభం అవుతుంది. సాధారణ ఆవు పాలను జీర్ణం చేయడంలో సమస్య ఉంటే మేక పాలు తీసుకోవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది మీకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మేక పాలలో కాల్షియం, ప్రొటీన్లు, కేలరీలు, కొవ్వు, కార్బోహైడ్రేట్స్ విటమిన్లు, ఫాస్పరస్, పొటాషియం పుష్కలంగా ఉన్నాయి. మేక పాలు గుండె రోగులకు దివ్యౌషధం కంటే తక్కువ కాదు ఎందుకంటే ఈ పాలలో మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. మీరు మీ మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే, మేక పాలలో లినోలిక్ యాసిడ్ ఉంటుంది. జుట్టు రాలే సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే మేక పాలు తాగాలి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి పుష్కలంగా ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,..మేకపాలలో డజనుకు పైగా పోషకాలు ఉంటాయి. ఇందులో విటమిన్లు డీ6, డీ12, జ, ఙ ఉన్నాయి. ఇవి శరీరంలో ఫోలిక్ యాసిడ్ మొత్తాన్ని పెంచడంలో సహాయపడతాయి. అయితే, డెంగ్యూ చికిత్సలో దీనికి శాస్త్రీయ ఆధారం లేదు. ఎముకలు దృఢంగా ఉండాలంటే రోజూ మేక పాలు తాగాలి. ఇందులో కాల్షియం ఉంటుంది. హై బీపీలో మేక పాలు అమృతం కంటే తక్కువ కాదు. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది.

నినాదం మార్కెట్ NINADAM MARKET

## కొత్త ఇల్లు కొంటున్నారా.. మరి ఈ విషయాలు తెలుసుకున్నారా



ఇల్లు కొనడం లేదా కట్టడం ఎవరికైనా చాలా పెద్ద పని. ముఖ్యంగా మొదటిసారి ఇల్లు కొనుగోలు చేసేవారికైతే ఇది మరింత కష్టం. ఇంటిని కొనుగోలు చేసే ముందు తెలుసుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన రూల్స్, అంశాల గురించి ఓ సారి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సమాచారంతో ఇంటి కొనుగోలు, అమ్మకంలో తలెత్తే సమస్యలు నివారించవచ్చు. ఆహారం, బట్టలు, ఇల్లు.. జీవితంలో ఈ మూడు విషయాలు చాలా ప్రాముఖ్యమైనవి. ఈ అవసరాలు తీర్చడంలో ప్రజల జీవితమంతా గడిచిపోతుంది. కాలక్రమేణా కార్లు, స్మార్ట్? ఫోన్లు వంటి కొన్ని కొత్త అవసరాలు వచ్చినా అతి ప్రధానంగా భావించేవి కూడు, గుడ్డ, నీడ. ప్రస్తుతం ప్రధానంగా మాట్లాడుకోబోయేది ఇల్లు గురించి. ఎందుకంటే ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు కల ఉంటుంది. కొత్తగా కట్టుకోవడమో లేదా అప్పటికే కట్టిన ఇంటిని కొనుక్కోవడమో వీలును బట్టి చూస్తారు. కానీ ఇల్లు కొనడం చాలా పెద్ద పని. ఇక అనుభవం లేకుండా మొదటిసారి కొనుగోలు చేసేవారికి ఇది మరింత కష్టంగా ఉంటుంది. అందుకే ఈ కథనంలో ఇలాంటి వారి పనిని తక్కువ చేయడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇంటిని ఎలా కొనుగోలు చేయాలి ఎలా అమ్మాలి అనే అంశాలపై చర్చిద్దాం.

**ఆస్తికి సంబంధిన నియమాలు ఎలా ఉంటాయి..**

మొదటి అంశం నిర్మాణంలో ఉన్న ఇంటికి, పూర్తయిన వాటి విషయాల్లో నిబంధనలు భిన్నంగా ఉంటాయి. రియల్? ఎస్టేట్? చట్టం-2016 ప్రకారం నిర్మాణంలో ఉన్న ఆస్తి, ఇప్పటికే నిర్మించిన ఇంటిని కొనుగోలు చేసేటప్పుడు విభిన్న పద్ధతులు పాటించాల్సి వస్తుంది. నిర్మాణంలో ఉన్న ఆస్తిని కొనుగోలు చేసేటప్పుడు సదరు బిల్డర్?పై ఏవైనా ఫిర్యాదులు ఉంటే రియల్? ఎస్టేట్? రెగ్యులేటరీ అథారిటీ (రెరా)ను కొనుగోలుదారుడు ఆశ్రయించాల్సి ఉంటుంది. నిర్మించిన ఆస్తికి సంబందించి ఏదైనా వివాదం ఉంటే జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార ట్రైబ్యునల్?కు కొనుగోలుదారు వెళ్లాల్సి ఉంటుంది.

**రిజిస్ట్రేషన్? తర్వాతే యాజమాన్యం హక్కు**

సరైన రిజిస్ట్రేషన్? లేకుండా ఎవరూ ఏ ఆస్తిపైనా చట్టపరంగా యాజమాన్య హక్కులు తీసుకోలేరు. ఇండియన్? స్టాంప్? చట్టం-1899 ప్రకారం ఆస్తి విలువలో 1 శాతం రిజిస్ట్రేషన్? ఫీజుగా కొనుగోలుదారు చెల్లించాల్సి ఉంటుంది. ఇది కాకుండా స్టాంప్? డ్యూటీ పేరుతో 4 నుంచి 10 శాతం చెల్లించాల్సి ఉంటుంది. కొనుగోలుదారు పూర్తి రిజిస్ట్రేషన్? ప్రక్రియ తర్వాతనే ఆస్తికి యజమాని అవుతారు.

**అద్దె విషయంలోనూ కొత్త హక్కులు..**

డ్రాఫ్ట్ మోడల్ టెన్నెసీ చట్టం-2015 ప్రకారం రియల్ ఎస్టేట్ రంగం తీరును పూర్తిగా మార్చేసింది. ఈ చట్టం ప్రకారం భవనాన్ని అద్దెకు ఇచ్చిన తర్వాత కాల పరిమితిని ప్రకారం యజమాని అందులోకి ప్రవేశించలేదు. ఒకవేళ అత్యవసరమైతే 24 గంటల ముందు రాతపూర్వకంగా నోటీసులు ఇచ్చి ప్రవేశించాల్సి ఉంటుంది.

**ఆస్తి అమ్మకంలోనూ..**

ఆస్తి విక్రయానికి సంబంధించి కూడా నియమ నిబంధనలు ఉన్నాయి. ఎవరైనా ఆస్తిని విక్రయించాలనుకుంటే ఆదాయపు పన్ను చట్టం ప్రకారం దాని ద్వారా వచ్చే మూలధన లాభంపై పన్ను (క్యాపిటల్ గెయిన్) చెల్లించాల్సి ఉంటుంది. ఎవరైనా ఈ పన్నును మినహాయించుకోవడానికి కొన్ని అవకాశాలు ఉన్నాయి. ఏదైనా ప్రభుత్వ పథకం సాయం తీసుకోవడం లేదా ఆ డబ్బును వేరే స్థిరాస్తిలో పెట్టుబడి పెడితే ఈ పన్ను నుంచి తప్పించుకునే అవకాశం ఉంటుంది.

## పిల్లల సంపాదనపై ఎవరు పన్ను చెల్లిస్తారు..

### ట్యాక్స్ నిబంధనలేంటి




నేటి కాలంలో పిల్లలు కూడా మంచి మొత్తంలో డబ్బు సంపాదించగల అనేక మార్గాలు ఉన్నాయి. ఇన్‌కమ్ ట్యాక్స్ స్లాబ్ ప్రకారం పిల్లల సంపాదనపై ట్యాక్స్ చెల్లించాలా వద్దా అనే ప్రశ్న తలెత్తుతుంది. మరి పిల్లల సంపాదనపై ఎలాంటి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. పిల్లల సంపాదనపై తల్లిదండ్రుల బాధ్యత ఏమిటి? ఆదాయపు పన్నుకు సంబంధించిన నియమ నిబంధనలు ఏంటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం.. మన దేశంలో బాల కార్మికులను చట్టవిరుద్ధంగా పరిగణిస్తారు. కానీ నేడు పిల్లలు కూడా చాలా సంపాదించగలిగే అనేక మార్గాలు ఉన్నాయి. టీవీలో టాలెంట్ షోల నుండి యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల వరకు పిల్లలు చాలా సంపాదిస్తున్నారు. అయితే ఇన్‌కమ్ ట్యాక్స్ స్లాబ్ ప్రకారం.. ఈ పిల్లల సంపాదనపై ఏదైనా రకమైన పన్ను బాధ్యత తలెత్తితే, ఆ పిల్లవాడు లేదా అతని తల్లిదండ్రులు చెల్లించాల్సి ఉంటుందా? దీని గురించి ఆదాయపు పన్ను శాఖ నియమం ఏమి చెబుతుందో చూద్దాం. మైనర్‌కు రెండు రకాల ఆదాయం ఉంటుంది. మొదటిది సంపాదించిన ఆదాయం అంటే స్వయంగా సంపాదించినది. రెండవది తాను సంపాదించని ఆదాయం, కానీ పిల్లవాడికి యాజమాన్య హక్కులు ఉన్నాయి. పిల్లవాడు పోటీ లేదా రియాలిటీ షో ద్వారా, సోషల్ మీడియా ద్వారా లేదా మరేదైనా సంపాదిస్తే, అది అతని సంపాదించిన ఆదాయంగా పరిగణిస్తారు. కానీ పిల్లవాడు ఏదైనా ఆస్తి, భూమి, ఆస్తి మొదలైనవాటిని ఎవరైనా బహుమతిగా పొందినట్లయితే, అది అతని సంపాదించని ఆదాయంగా పరిగణిస్తారు. తల్లిదండ్రులు పిల్లల పేరుతో ఏదైనా పెట్టుబడి పెడితే, దానిపై వచ్చే వడ్డీని కూడా పిల్లల సంపాదించిన ఆదాయంగా పరిగణిస్తారు.

## ఇక్కడ అతి తక్కువ ధరకే బంగారం.. ఎక్కడో తెలుసా?



మన భారత దేశంలో బంగారం, వెండి ధరలు పెరుగుతుంటే కొన్ని దేశాల్లో మాత్రం తక్కువ ధరకే లభిస్తున్నాయి. కారణం.. అక్కడ ట్యాక్స్ లేకపోవడం. మన భారతదేశంలో ఉన్న ధరలకే కంటే చౌకగా లభిస్తుంది. మరి బంగారం అతి తక్కువ ధరకే లభించే దేశం ఏంటో చూద్దాం.. ప్రపంచవ్యాప్తంగా బంగారం అత్యుత్తమ పెట్టుబడి ప్రాజెక్టులలో ఒకటిగా పరిగణిస్తాము. దీని కారణంగా చాలా మంది తమ చిన్న పొదుపులను బంగారంలో పెట్టుబడి పెడుతున్నారు. ప్రజలు బంగారాన్ని అనుబంధంగా మాత్రమే కాకుండా పెట్టుబడిగా కూడా చూస్తున్నారు. ఎందుకంటే ఇది అవసరమైన ఆర్థిక అవసరాలకు సహాయపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది ప్రజలు బంగారాన్ని ఉపయోగిస్తున్నందున బంగారం ధర పెరుగుతూనే ఉంది. మరో మాటలో చెప్పాలంటే, గత కొద్ది నెలల్లోనే బంగారం ధర అనేక రెట్లు పెరిగింది. బంగారం ధర ఇలా పెరగడంతో భవిష్యత్తులో బంగారం విలువైన రాయిగా మారుతుందన్న ఆలోచన ప్రజల్లో నెలకొంది. కానీ ప్రపంచంలో ఏ దేశంలో లేనంత తక్కువ ధరకు బంగారం అమ్ముడవుతోంది. అది ఎక్కడో చూద్దాం.

**బంగారం చాలా తక్కువ ధరలకు లభించే దేశం:** చాలా తక్కువ ధరకు బంగారం దొరికే దేశం గురించి చాలా మందికి గుర్తుకు వచ్చేది దుబాయ్ లేదా మరేదైనా మధ్యప్రాచ్య దేశం. కానీ భూటాన్‌లో ప్రపంచంలోనే అత్యంత చవకైన బంగారం లభిస్తుంది. అతి తక్కువ ధరలకు బంగారం లభించే భూటాన్ భారతదేశానికి అత్యంత సమీపంలో ఉంది. భూటాన్ ఆసియాలో అందమైన దృశ్యాలు కలిగిన చిన్న దేశం. ప్రపంచంలో అత్యధికంగా ఉపయోగించే బంగారాన్ని ఇక్కడే అతి తక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి.

## భారతదేశంలో ప్రత్యేక రైల్వే స్టేషన్లు..

# వీటి ప్రత్యేకత ఏంటో తెలుసా



మన భారతదేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ ఏదీ అంటే అది రైల్వే అని చెప్పక తప్పదు. ప్రపంచంలో భారత రైల్వే నాలుగో స్థానంలో ఉంది. ప్రతి రోజు లక్షలాది మంది వివిధ రైళ్లలో ప్రయాణిస్తున్నారు. అయితే కొన్ని రైల్వే స్టేషన్‌లకు ఎంతో ప్రత్యేకత ఉంది. అవేంటో తెలుసుకుందాం.. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌లో భారతదేశం ఒకటి. భారతీయ రైల్వేలు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన రవాణా సంస్థల్లో రైల్వే ఒకటి. అందుకే లక్షలాది మంది భారతీయులు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవడానికి రైలు ప్రయాణంపై ఆధారపడుతున్నారు. టికెట్ ఛార్జీలు సైతం తక్కువగా ఉండటంతో అన్ని వర్గాల ప్రజలు ఉపయోగించుకునేంత అనుకూలంగా ఉంటుంది. భారతదేశంలో మొత్తం 7,308 రైల్వే స్టేషన్లు ఉన్నాయని డేటా చూపిస్తుంది. ఈ రైల్వే స్టేషన్లలో కొన్ని వాటి ప్రత్యేకత, అందాలకు ప్రసిద్ధి చెందాయి. ఆ విధంగా మీరు భారతదేశంలోని కొన్ని ప్రత్యేకమైన రైల్వే స్టేషన్ల గురించి తెలుసుకుందాం.

**భవానీ మండి రైల్వే స్టేషన్:**

భవానీ మండి రైల్వే స్టేషన్ ఢిల్లీ-ముంబై రైలు మార్గంలో ఉంది. ఇది వెస్ట్ సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలోకి వస్తుంది. ఈ రైల్వే స్టేషన్ రెండు రాష్ట్రాల మధ్య విభజించబడింది. ఈ రైల్వే స్టేషన్ ఉత్తర భాగం మధ్యప్రదేశ్‌లోని మందసూర్ జిల్లాలో ఉంది. దాని దక్షిణ భాగం రాజస్థాన్‌లోని ఝులావర్ జిల్లాలో ఉంది. దీని ప్రకారం రాజస్థాన్ రాష్ట్రంలోని టికెట్ కౌంటర్ లో టికెట్ కొని మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఆగే రైలు ఎక్కాలి. స్టేషన్‌కు ఒక చివర రాజస్థాన్ జెండా, మరొక చివర మధ్యప్రదేశ్ జెండా ఉంటుంది.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

### -అభినందించిన మాటేటి కృష్ణ ప్రియ, సంజీవ్ కుమార్



**సుల్తానాబాద్,డిసెంబర్ 21 (నినాదం న్యూస్ ):** టేబుల్ టెన్నిస్ క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. పెద్దపల్లి జిల్లాటేబుల్టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో మెన్, ఉమెన్, అండర్ 11,13,15,17, 19 బాల బాలికల విభాగంలో మొదటి స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిని ఐపీఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ సంజీవ్ కుమార్వి ద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

### -ప్రిన్సిపల్ గోల్డిబల్బీర్ కౌర్



**సుల్తానాబాద్, డిసెంబర్ 21 (నినాదం న్యూస్):** గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా గర్రెపల్లి మోడల్ స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసర చన గణిత టాలెంట్ టెస్ట్,గణిత రంగోలి క్విజ్ పో టీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వి ద్యార్థులకు ప్రిన్సిపల్ గోల్డిబల్బీర్ కౌర్ బహుమ తులు అందజేశారు .దీనిలో భాగంగా స్టేట్ లెవెల్ సీఎం కప్ బ్యాట్మెంటన్ కు గర్రెపల్లి మోడల్ స్కూ ల్ విద్యార్థులు పదో తరగతి విద్యార్థి సిద్ధార్థ , ఇం టర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థి చిరంజీవాచారి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థుల ను ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



**మంథని టౌన్ డిసెంబర్ 21 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ తమిళనాడులో జన్మించి గణిత మేధావిగా ప్రశంసలను అందుకున్నాడు. రేపు ఆదివారం సెలవు దినం కారణంగా శనివారం ఆయన పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనాలు (టి ఎల్ ఎం) పరువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి అలాగే విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తిని,అభిరుచినిపెంపొందించుటకై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ,రంగవల్లి పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థిని,విద్యార్థులకుపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, గణిత ఉపాధ్యాయులు గీట్ల భరత్ రెడ్డి,పరంజ్యోతి,విజయ్ కుమార్ లు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**8 ఇంక్లైన్ కాలనీ,డిసెంబర్ 22, నినాదం న్యూస్:** ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు గడ్డం వెంకట స్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా తెలంగాణ చౌరస్తా వద్ద వెంకటస్వామి చిత్రప టానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ కాకా చేసిన సేవలు కొనియాడారు..ముక్య అతిధిగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి...కార్పొరేటర్లు శంకర్ నాయక్,సాగంటి శంకర్, కొండగట్టు మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు,చాట్ల సదానందం,శనిగరం తిరుపతి,మార్క రాజు,కేశవులు, తిరుపతి రెడ్డి, అన్వర్,రాజేశం, ఇరికి మహేష్, సంపత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన ఎస్సై నారాయణ బాబును పరామర్శించిన బాల్య మిత్రులు



**సుల్తానాబాద్, డిసెంబర్ 22(నినాదం న్యూస్):** ప్రమాదంలో గాయపడిన ఎస్సై నారాయణ బా బు ను బాల్య మిత్రులు హెడ్ కానిస్టేబుల్ అలీ బై, జాగిరి సాయిలు గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ నిజాయితీ తో కూడిన స్నేహ ముండాలని, బాల్య మిత్రులు అం దరూ ఒకరి బాధలో ఒకరు పాలుపంచుకోవాలని సూచించారు. అలాగే పెద్ద పల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## నిరుపేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ



**మంథని టౌన్ డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** మంథని మండలంలోని నిరుపేద క్రైస్తవులకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారంమంథనిపట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు దుస్తులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ వల్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ యేసుక్రీస్తుప్రేమనుచూపుతూ ఇతరులకు సహాయం చేసేవారిగా ఉండాలన్నారు. యేసుక్రీస్తు బోధనలు అందరూ ఆచరించదగినవని, ఆయనను అనుసరించి జీవించాలని అన్నారు. కన్య గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తనపవిత్రతనుచాటుకున్నాడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దగినవన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్ధన మందిరం స్థానిక పాస్టర్ దూడ మహేష్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్,చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందె రమేష్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం వెంకటస్వామి (కాక) వర్ధంతి వేడుకలు



మంథని డిసెంబర్ 22 (నినాదం న్యూస్): ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గడ్డం వెంకటస్వామి (కాక) వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాక చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి మంథని సురేష్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాద రావు, వెంకటస్వామిల అనుబంధం ఎనలేనిదని, వీరు ఎన్నో పోరాటాలు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో సేవలను అందించారనీ అన్నారు. సింగరేణి కంపెనీలు నష్టాల్లో కూరుకుపోతున్న సమయంలో కేంద్రంతో మాట్లాడి సంస్థలను కాపాడింది కాక వెంకట స్వామి అని కొనియాడారు. 20 ఏండ్లు నిండకుండానే ఉద్యమం సాగించారనీ, నిజాం వ్యతిరేక పోరాటంలో కాకా వెంకటస్వామి జైలుకెళ్ళారని, ఇలాంటి పట్టుదలే తెలంగాణ ఉద్యమం ఆయన్ని తిరుగులేని నేతగా మార్చిందని అన్నారు. భవన నిర్మాణ కూలీగా, ఉద్యమకారుడిగా మొదలైన కాకా వెంకటస్వామి ప్రస్థానం... పేదలు, కార్మికుల నాయకుడిగా, ఆ తరువాత ఎంపీగా, కేంద్ర మంత్రిగా జాతీయ స్థాయికి చేరిందని అన్నారు. మెట్రిక్ మాత్రమే చదివిన ఆయ నకు జీవితం నేర్పిన అనుభవమే అంతర్జాతీయ స్థాయి లో కార్మికుల తరపున ప్రసంగించే స్థాయికి తీసుకెళ్లిందన్నారు, స్వాతంత్ర్యోద్యమం నుంచి తెలంగాణ సాధన ఉద్యమం దాకా అన్నింటిలోనూ పాల్గొన్న కాకా దేశంలోనే సీనియర్ రాజకీయ నేతల్లో ఒకరిగా నిలిచారని అన్నారు. అప్పట్లో హైదరాబాద్‌లో బతక డానికి వచ్చిన పేదలు ఖాళీ జాగాల్లో గుడిసెలు వేసుకునే వారని, భూ ముల విలువ పెరగడం తో భూస్వాములు పేద లను వెళ్లగొట్టడం మొదలుపెట్టారని, గూండా లతో దౌర్జన్యంగా వెళ్లగొడుతున్న తీరును చూసి వెంకటస్వామి చాలిచి పోయారని, 1949లో దేశంలోనే మొదటి సారిగా జాతీయ గుడిసెల సంఘం పెట్టారని, కాకా పోరాటంతో హైదరాబాద్ నగరంలోనే దాదాపు 80 వేల మందికి సొంత గూడు దక్కిందన్నారు. భవన నిర్మాణ కూలీలు, రిక్షా కార్మికుల సమస్యలపైనా కాకా పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు నరేడ్ల ఓదెలు, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు జంజర్ల శైలేందర్, లైసెట్టి రాజు, జనగామ సదవలి, గొల్లపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎరుకల మధు, పొనగంటి రమేష్, అక్కపాక సది, తల్లపల్లి సత్యం, యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఫహీం, చంద్రు విజయ్, నితీష్, ఎరుకల రమేష్ బాబు, రంజిత్, జ్ఞాని పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకే సీఎం కప్






- క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- ముగిసిన పెద్దపల్లి జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు
- విజేతలకు బహుమతులు అందజేత

**సుల్తానాబాద్, డిసెంబర్ 21 (నినాదం న్యూస్):** గ్రామీణ క్రీడలను ప్రోత్సహిం చేందుకే ప్రభుత్వం సీ ఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించింద ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న సీఎం క ప్ పెద్దపల్లి జిల్లాస్థాయి టోర్నమెంట్స్ శనివారం సా యంత్రం ముగిసాయి. వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలో గెలుపొందిన జట్టులకు, విజే తలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామస్థాయిలో నైపుణ్యం కలిగి ఉన్న క్రీడాకారులను వెలికితీసేందుకే సీఎం రేవంత్ రెడ్డి సీఎం కప్ టోర్నమెంట్స్ను ప్రవేశపెట్టారని చెప్పా రు. ఇది క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోం దన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఇటీవల శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తీసుకున్నామని చెప్పా రు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చై ర్మన్ మినుపాల ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్య క్షుడు ఎం. రవీందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్యగౌడ్, చిలుక సతీష్, డివైస్ఓ సురేష్, ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, ఎం పీడీవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, పి ఈటిలు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి 10వ వార్షికోత్సవంను విజయవంతం చేయండి

- పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్
- 10వ వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వామి నగర సంకీర్తన కార్యక్రమం



**సుల్తానాబాద్, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** అయ్యప్ప స్వామి 10 వ వార్షికోత్సవం ను పట్టణ ప్రజలు విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ప్రజల కు పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ మండల కేంద్రం లోని నీరుకుల్ల రోడ్డు గల శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం పదవ వార్షికోత్సవం ను పుర స్కరించుకొని దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వ ర్యంలోఅంగరంగ వైభవంగాఉత్సవాలు నిర్వహిం చబడును. సోమవారం అయ్యప్ప స్వామి వారి ఉ త్సవ విగ్రహాన్ని ప్రజల సందర్శనార్థం నగర సంకీర్తనలో భాగంగారథోత్సవంతోఅయ్యప్ప మాలధా రులు, భక్తులు, మహిళలచే కోలాట నృత్యం, మేల తాళాలతో అయ్యప్ప నామ సంకీర్తనలతో అంగ రంగ వైభవంగా దేవాలయం నుండి బయలుదేరి పురవీధుల తిరుగుతూ వేణుగోపాలస్వామి గుడి కి చేరుకొని, అక్కడ స్వామివారికి జలాభి షేకం, పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమానికి స్వాములు, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని అయ్యప్ప స్వామి కరుణాకటాక్ష కృప కు పాత్రులవగలరని కోరుచున్నాము. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడును.

## అల్లు అర్జున్ ఇంటిపై దాడి-ఓయూ జేఏసీ ముట్టడి..!



**హైదరాబాద్, నినాదం న్యూస్ :** పుష్ప2 సినిమా విడుదల సందర్భంగా చోటు చేసుకున్న తొక్కిసలాట, ఓ మహిళ మృతి, దీనిపై పోలీసుల కేసు, అల్లు అర్జున్ జైలుకు వెళ్లడం, బెయిల్ పై విడుదల కావడం, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు, దానికి అల్లు అర్జున్ ఇలా వరుస పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇదే క్రమంలో అల్లు అర్జున్ తీరుపై అధికార పార్టీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ జుబ్లీహిల్స్ లోని అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి జరిగింది. హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని హీరో అల్లు అర్జున్ ఇంటిని ఇవాళ ఓయూ జేఏసీ నాయకులు ముట్టడించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడిన రేవతి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు నినాదాలు చేశారు. ఇంటి గోడలు ఎక్కి రాళ్లు రువ్వారు. అనంతరం ఇంటి ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆ సమయంలో అల్లు అర్జున్ కుటుంబ సభ్యులెవరూ అక్కడ లేకపోవడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. %ూశ్రీంశీ =ముం% "సినీ ఇండస్ట్రీపై కుట్ర, ఆ పార్టీ ఐరన్ లెగ్.. బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు" అల్లు అర్జున్ ఇంటిపై ఓయూ జేఏసీ నాయకులు ఇవాళ చేసిన రాళ్ల దాడిలో ఇంటి ఆవరణలోని పూలకుండీలు ధ్వంసం అయ్యాయి. ఇంటిపైకి రాళ్లతో పాటు ఆకతాయిలు టమాటాలు కూడా విసిరినట్లు తెలుస్తోంది. రేవతి కుటుంబానికి న్యాయం చేయాలి, న్యాయం చేయాలి అంటూ వారు నినాదాలు చేశారు. దీంతో వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు అల్లు అర్జున్ ఇంటి వద్దకు చేరుకుని ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు. అలాగే అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి అక్కడికి చేరుకుని దాడిపై ఆరా తీశారు. %ూశీషవతీవు దీఎ% ఇప్పటికే అల్లు అర్జున్ అరెస్టు, జైలు ఘటనల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్ పై సీరియస్ గా ఉన్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు కూడా అల్లు అర్జున్ పై విమర్శలు ఎక్కుపెడుతున్నారు. మరోవైపు నిన్న అల్లు అర్జున్ ప్రెస్ మీట్ తర్వాత పోలీసులు వరుసగా సంధ్య థియేటర్ ఘటన వీడియోలు బయటపెట్టడంతో పాటు ప్రెస్ మీట్లు కూడా పెట్టి వివరణలు ఇస్తున్నారు. అలాగే అల్లు అర్జున్ కు వార్నింగ్ కూడా ఇస్తున్నారు. ఇలాంటి సమయంలో అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన రాళ్ల దాడి ఏ పరిణామాలకు దారి తీస్తుందన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.

## ఎంఐఎం ఐరన్ లెగ్ పార్టీ : బండి సంజయ్



హైదరాబాద్, నినాదం న్యూస్ :ఎంఐఎం ఐరన్ లెగ్ పార్టీ అని బండి సంజయ్ అన్నారు. గతంలో బీఆర్ఎస్‌ను ఎంఐఎం నిండా ముంచిందని.. ఎంఐఎంను నమ్మితే కాంగ్రెస్‌కు కూడా బీఆర్ఎస్ గతే పడుతుందన్నారు బండి సంజయ్. ఎంఐఎంతో కలిసి క్కా ప్రణాళిక ప్రకారం పవిత్రమైన అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం సినీ ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేస్తోందన్నారు. మీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కలుషిత ఆహారం తిని గురుకుల విద్యార్థులు చనిపోతున్నారనని.. వారి కుటుంబాలను సీఎం రేవంత్ ఏనాడైనా పరామర్శించారా? అని ప్రశ్నించారు. ఆ మరణాలకు మీరు బాధ్యత వహించారా? మీకో న్యాయం.. ఇతరులకు మరో న్యాయా? ఇకనైనా రేవంత్ కక్ష సాధింపు చర్యలు వీడాలి అని బండి సంజయ్ హితవు పలికారు. సినిమా ఓపెనింగ్ రోజు అగ్ర హీరోలు ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌కు రావడం 50 ఏళ్లు షరా మామూలేనని చెప్పారు. పాన్ ఇండియా సినిమా బెన్ ఫిట్ షోకు భారీ ఎత్తున ప్రేక్షకులు రావడం కద్దూ సాధారణమేనని అన్నారు. ఈ విషయం తెలిసి కూడా ముందస్తు రక్షణ ఏర్పాట్లు చేయకపోవడం ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి మాయక మహిళ బలైందని.. ఆమె కుమారుడు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంటే.. ఆ తప్పును ఇతరులపై నెట్టడం సిగ్గు చేటని బండి సంజయ్ విమర్శించారు.

## సినిమాల్లో హీరోలు కావొచ్చు గానీ : అల్లు అర్జున్‌పై తెలంగాణ డీజీపీ కీలక వ్యాఖ్యలు



అల్లు అర్జున్ అరెస్ట్ నటించిన పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట చోటు చేసుకున్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డ తొమ్మిదేళ్ల బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండట్లేదు. ఆరోగ్యం ఇంకా విషమంగానే ఉంది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. తొమ్మిది సంవత్సరాల వయస్సున్న ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. కిమ్స్ ఆసుపత్రి పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నాడు. %ూశ్రీంశీ =ముం% "రేవంత్ కు మద్దతుగా బరిలోకి టీడీపీ- సోషల్ మీడియాలో హోరు..!" ఈ ఘటనను తీవ్రంగా పరిగణనలోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఇక ముందు రాష్ట్రంలో ఎలాంటి బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వకూడదని నిర్ణయించింది. అలాంటి షోలు రద్దు చేస్తామంటూ నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా వెల్లడించారు. రేవతి మృతిపట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సభలో ప్రసంగించిన అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అనుమతి లేకుండా, బాధ్యతారహితంగా సంధ్యా థియేటర్‌కు వెళ్లాననడం సరికాదని, అది తప్పుడు సమాచారమని అన్నారు. ఇదొక యాక్సిడెంట్ మాత్రమేనని, ఇందులో ఎవరి తప్పులేదని చెప్పారు. సంధ్య థియేటర్ వద్ద రోడ్‌షో చేయలేదని, పోలీసుల డైరెక్షన్‌లోనే థియేటర్‌కు వెళ్లాననీ అన్నారు. ఈ ఉదంతంపై తెలంగాణ పోలీస్ డైరెక్టర్ జనరల్ జితేందర్ స్పందించారు. ఈ వ్యవహారంపై ఆయన మాట్లాడటం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కరీంనగర్ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విలేకరులు- అల్లు అర్జున్ గురించి ప్రశ్నించగా ఆయన బదులిచ్చారు. ఎవరినీ కూడా వ్యక్తిగతంగా ఇబ్బందులు పెట్టాలని తాము అనుకోవట్లేదని జితేందర్ అన్నారు. రాష్ట్ర ప్రజలుగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. ప్రతి ఒక్కరి భద్రత గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని, అన్నింటికంటే సేఫ్టీ అండ్ సెక్యూరిటీకి అధిక ప్రాధాన్యతన ఇవ్వాలని, తాము స్వయంగా వాటిని అనుసరించాలని చెప్పారు. సినిమాల్లో హీరోలు కావొచ్చు గానీ.. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోందో, సామాజిక సమస్యలేమిటనేది అర్థం చేసుకోవాలని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. ప్రజల భద్రత కంటే కూడా సినిమా ప్రమోషన్ అనేది ఎంతమాత్రమూ ప్రాధాన్యత గల అంశం కాదని ఆయన స్పష్టం చేశారు. ఏదేమైనప్పటికీ తప్పు జరిగిపోయిందని, ఇలాంటి సంఘటనలు సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదని వ్యాఖ్యానించారు.

## హిందువులపై దాడులతో కుతకుతలాడుతున్న బంగ్లా

**హైదరాబాద్ (నినాదం న్యూస్) :** పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు, గృహ దహనాలు, అఘాయిత్యాలు, ఆకృత్యాలతో ఈ ఏడాది చివరి అయిదు నెలలు అట్టుడికిపో తున్నాయి. రోజుల తరబడి ఇవి కొనసాగుతూ వస్తోన్నాయి. భారత్ సహా ఇతర దేశాలు బంగ్లాదేశ్ ప్రభుత్వంపై అన్ని రకాలుగా ఒత్తిళ్లు తీసుకొస్తోన్నప్పటికీ- దీనికి మాత్రం బ్రేకులు పడట్లేదు. ఈ ఏడాది ఆగస్టు 5వ తేదీన ప్రధానమంత్రి షేక్ హసీనా సారథ్యంలోని ప్రభుత్వం కుప్పకూలిన విషయం తెలిసిందే. అప్పటి నుంచీ బంగ్లాదేశ్‌లో అమానుష ఘటనలు చోటు చేసుకుంటూ వస్తోన్నాయి. ప్రత్యేకించి- హిందువులపై విపరీతంగా దాడులు సాగుతున్నాయి. దోపిడీలు, గృహ దహనాలు నిత్యకృత్యం అయ్యాయి. హిందువులతో పాటు ఇతర మైనారిటీలపై ఇస్లామిక్ మతఛాందసవాదులు విరుచుకుపడుతున్నారు. హైందవ ఆలయాలను ధ్వంసం చేయడం, భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న విగ్రహాలను పగులగొట్టడం, మంటల్లో పడేయడం, తగులబెట్టడం రోజువారీ కార్యక్రమంగా మారింది. ఆయా ఘటనల్లో అరెస్టయిన వారిని వేళ్ల మీద లెక్క పెట్టొచ్చు. ఈ అయిదు నెలల వ్యవధిలో బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులపై దాడులకు సంబంధించిన 2,200లకు పైగా కేసులు నమోదయ్యాయంటే అక్కడి తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. రాజధాని ఢాకా- 79 మొదలుకుని ప్రధాన నగరాలైన రంగ్‌పూర్- 219, మైమెన్‌సింగ్- 183, రాజాషాహి- 155, బారిషాల్- 68, చిట్టోగ్రామ్- 45, సియాల్హట్- 25లల్లో ఈ కేసులు నమోదయ్యాయి. నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనుస్ సారథ్యంలో మధ్యంతర ప్రభుత్వం అక్కడ ఏర్పడినప్పటికీ ఎలాంటి ఫలితమూ ఉండట్లేదు. ఇస్కాన్ ప్రతినిధి చిన్మయ్ కృష్ణ దాస్‌ను అరెస్ట్ చేయడం దీనికి పరాకాష్ఠగా మారింది. తమ దేశ జాతీయ పతాకాన్ని అవమానపరిచారనే కారణంతో ఆయనను అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారు.




## మెదక్ చర్చి 100 సంవత్సరాలుగా విశ్వాసం, నమ్మకం,

# దేవుని కృపకు మార్గనిర్దేశం

- అనేక మంది జీవితాల మార్పుకు శ్రీకారం
- విజయానికి, క్రీస్తు బోధనలకు జీవం ఇచ్చే ప్రతీక
- శాంతి కోరేవారికి మెదక్ చర్చి ప్రతీక
- గవర్నర్ విష్ణు దేవ్ వర్మ

**మెదక్ ప్రతినిధి డిసెంబర్ 22( నినాదం న్యూస్) :** గవర్నర్ కు ఘనంగా స్వాగతం పలికిన మెదక్ శాసనసభ్యులు మైనం పల్లి రోహిత్ రావు ఆదివారం మెదక్ జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్ ముందుగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ ,అదనపు కలెక్టర్ లు, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు, పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణు దేవ్ వర్మ ఆదివారం మెదక్ చర్చి కి రాక సందర్భంగా గురువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తొలుత చర్చి ప్రాంగణంలోకి రాగానే మెదక్ ఆర్డీఓ రమాదేవి గవర్నర్ గారికి పూల బొకె అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. చర్చి నిర్వాహకులు రెడ్ కార్పెట్ వేసి ఘనమైన స్వాగతం పలికారు. గవర్నర్ క్రీస్తు శిలువ వద్దకు వెళ్లి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం గురువులు గవర్నర్ ను శాలువా, చర్చి నమూనా విగ్రహాన్ని గవర్నర్ కు అందజేశారు.మెదక్ చర్చి 100 సం:రాలు పూర్తి అయిన సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ సన్మాననీయ అతిథులు, సోదరులు, సోదరీమణులు, మరియు పిల్లలు, ఈరోజు మెదక్ కాథెడ్రల్‌లో ఈ ఆనందకరమైన సందర్భంగా ఒకటిగా సమావేశమై ఉన్న మీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.మెదక్ కాథెడ్రల్ 2024 శతాబ్ది ఉత్సవాలలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందాన్నిస్తుందన్నారు. ఇది కేవలం 100 సంవత్సరాల సంబరమే కాదు, విశ్వాసం, తపన, మరియు భగవంతుని అమోఘమైన కృపకు నిదర్శనంగా నిలిచే ఒక మహత్తర ఘట్టం అని పేర్కొన్నారు.ఈరోజు మనం ఇక్కడ సమావేశమైన ఈ సందర్భంలో క్రీస్తు చెప్పిన మాటలను ఆలోచిద్దాం: "ఎక్కడ ఇద్దరు లేదా ముగ్గురు నా నామంలో కూడి ఉన్నారో, అక్కడ నేను వారితో ఉంటాను." గత శతాబ్దంగా, మెదక్ కాథెడ్రల్ అనేక మందికి దైవ సాన్నిధ్యానికి కేంద్రంగా నిలిచిందనీ, ఒక విశ్వాసం పెంపొం దిన స్థలంగానే కాక అనేకమంది జీవితాలు మారిన ప్రదేశంగా నిలిచిందన్నారు.మెదక్ కాథెడ్రల్ పునాదిని 20వ శతాబ్దం ప్రారంభంలో మహా కష్టకాలంలో, కరువు వేధించిన సమయంలో వేశారు. రేవరెండ్ చార్లెస్ వాకర్ గారు తమ అపారమైన విశ్వాసంతో మరియు దయతో నడిపింపబడుతూ, ప్రజలకు ఉపశమనం ఇచ్చి, భవిష్యత్తు తరాల కోసం ఆశకి సౌధంగా నిలిచే దేవాలయాన్ని నిర్మించే స్వప్నం చూసారన్నారు.గోతిక్ రివైవల్ శైలిలో నిర్మించబడిన ఈ కాథెడ్రల్, ఏషియా ఖండంలోని అతిపెద్ద చర్చిలలో ఒకటిగా నిలుస్తోందనీ. 5,000 మందికి పైగా భక్తులను ఆశ్రయించే సామర్థ్యం గల ఈ చర్చి, దాని అద్భుతమైన మినారులు, అందమైన స్టెయిన్డ్ గ్లాస్ విండోలు, స్ఫూర్తిదాయకమైన రూపకల్పన తో, కేవలం శిల్పకళా మాత్రమే కాకుండా, ఈ సమాజం ఉమ్మడిగా కలిసికట్టుగా సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచిందన్నారు.మెదక్ కాథెడ్రల్ కేవలం ఒక నిర్మాణం కాదుబీ ఇది క్రీస్తు బోధనలకు జీవమిచ్చే ప్రతీక. "మీకు తెలిసిన ఈ నా అన్నదమ్ములలో ఎవరికి చేసినా, నాకు చేసినట్లే." ఈ మాటలకు అనుగుణంగా గత శతాబ్దంగా ఈ చర్చి అనేకమందికి విద్య, వైద్యం, ఆధ్యాత్మిక మార్గనిర్దే శనం అందించిందనీ గుర్తు చేశారు.ఈ శతాబ్ది ఉత్సవం కృతజ్ఞతతో పాటు, క్రియాశీలతకు పిలుపుగా కూడా నిలుస్తుందనీ. ఈ పవిత్ర స్థలం వారసత్వాన్ని గౌరవించే సమయంలో, దాని ప్రేమ, సేవ, న్యాయానికి చేసే కృషికి మనమందరం మరోసారి సంకల్పం చేసుకుందమని. "నేను మిమ్మల్ని ప్రేమించినట్లే, మీరు ఒకరిని మరొకరు ప్రేమించండి" అనే క్రీస్తు బోధనకు ఈ కాథెడ్రల్ ప్రతీకగా నిలుస్తుందనీ పేర్కొన్నారు.ఈ శతాబ్ది ఘట్టం మెదక్



కాథెడ్రల్ పనిని కొనసాగించడానికి మనందరినీ ప్రేరేపించాలన్నారు. అవసరమైన వారికి చేయూత అందించటంలో, సామాజిక న్యాయానికి బలంగా నిలవడంలో, ఈ ప్రపంచంలో ప్రేమా దీప్తిని వ్యాపింపజేయడంలో మన కృషి కొనసాగించాలనీ పిలుపునిచ్చారు. ఈ 100 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన చర్చిలో కృపానుగ్రహాన్ని దేవునికి సమర్పించుకుంటూ, ఈ గొప్ప దేవాలయాన్ని మనకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానీ. అలాగే, ఈ ప్రయాణాన్ని సాధ్యం చేసిన అనేకమంది మిషనరీలు, కార్మికులు, సమాజ నాయకులు, భక్తుల అంకితభావానికి మన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంద మన్నారు. క్రీస్తు మాటలను నెరవేరుస్తూ, "మీరు ప్రపంచానికి వెలుగై ఉండాలి. కొండమీద ఒక పట్టణం దాచబడలేదు," మెదక్ కాథెడ్రల్ ఆ పట్టణంలా నిలిచి, ఆధ్యాత్మిక శక్తి , శాంతిని కోరేవారికి మార్గదర్శిగా ఉండాలన్నారుమెదక్ కాథెడ్రల్ భక్తులందరికీ శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ శతాబ్ది ఉత్సవం, మరొక శతాబ్దపు సేవ, విశ్వాసం, పరివర్తనకర ప్రభావానికి నాంది కావాలని కోరుకుంటున్నానారు. మీ అందరికీ ఒక శుభక్రిస్మస్ , నూతన సంవత్సర శుభాకాంక్షలు అన్నారు. "గౌరవం దేవునికి భూమిమీద శాంతి అందరికీ" అనే సందేశం మన ప్రభువైన యేసు క్రీస్తు మనకు అందించారనీ. అందరి జీవితాల్లో శాంతి, అభివృద్ధి, విజయాలు ఉండాలని కోరుకుంటున్నాన్నారు.జై హింద్, జై భారత్ అంటూ ముగించారు. చర్చి కమిటీ సభ్యులు శాలూవాతో సన్మానించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో ఎంఎల్ఏ రోహిత్ రావు,గవర్నర్ కార్యదర్శి దన కిషోర్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, ప్రెస్ బ్రీటర్ ఇంచార్జ్ శాంతయ్య , చర్చి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

- సంక్రాంతి నుంచి ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు
- నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ ద్వారా పనులు
- డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణకు కోటి 15 లక్షలు, స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం, డిసెంబర్ 22( నినాదం న్యూస్):** ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ఆదివారం మంత్రి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 57 వ డివిజన్ రమణ గుట్టలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,అభివృద్ధి పనులకు, రోడ్డుకు భూమి ఇచ్చిన మదన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నిర్మాణం బాగా ఉంటే భూముల ధరలు పెరుగుతాయని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు పేదలకు సహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సంక్రాంతి నుంచి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందని, హౌసింగ్ శాఖ మన జిల్లా మంత్రి దగ్గర ఉంది కాబట్టి ఖమ్మంలో అధికంగా కేటాయింపు ఇవ్వాలని, నగరంలో జనాభా పెరిగిందని పేదలు ఎక్కువగా ఉన్నారని, ఇక్కడ అధికంగా మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో పేదలకు గతంలో లాగా కాలనీలలో ఇండ్లు నిర్మించి అందించడం జరుగుతుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందకపోతే స్థానిక ప్రజాప్రతినిధులు, కమీషనర్ ని కలవాలని, అర్హులందరికీ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ క్రింద పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో వరదల కారణంగా ముంపు రాకుండా ఉండేందుకు పనులు చేపట్టేందుకు 250 కోట్లు మంజూరు చేసామని, త్వరలో పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో అటువంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మొన్న వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకుని నూతనంగా నిపుణుల కమిటీచే అంచనాలు తయారు చేస్తున్నామని అన్నారు. డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణ కోసం కోటి 15 లక్షలు మంజూరు చేశామని అన్నారు. నగరంలో స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు చేసామని, 500 ఎకరాలలో ఉన్న వెలుగు మట్ల అర్బన్ పార్కును నెహ్రూ జూలాజికల్ పార్క్ లాగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద పదిహేను, ఇరవై కోట్లు ఖర్చు పెట్టి రోప్ వే ఏర్పాటు చేయడానికి, అక్కడ కొంత సమయం ఆహ్లాదంగా గడిపే పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. డివిజన్ ల వారీగా అవసరమైన చోట నూతన రోడ్లు, డ్రైయిన్లు మంజూరు చేస్తున్నామని, వీటిని నాణ్యతతో నిర్మించి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా అధికారులు పని చేయాలని అన్నారు. రహదారుల వెంబడి, ప్రభుత్వ భూములలో ఆక్రమణలు జరుగుతుంటే మొదటి స్థాయిలోనే అధికారులు అరికట్టాలని, లేనిపక్షంలో అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో పారిశుధ్య చర్యలు మరింత మెరుగ్గా అమలు కావాల్సిన అవసరం ఉందని, కార్పొరేటర్లు బాధ్యత తీసుకొని తమ డివిజన్ లు అందంగా తీర్చిదిద్దాలని, అవసరమైన చోట మొక్కలు ఏర్పాటు చేసి సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. 57వ డివిజన్ లో నూతనంగా అంగన్వాడి కేంద్రం మంజూరు చేస్తామని, ఇక్కడ అవసరమైన విద్యుత్ స్తంభాలు, అవసరమైన ప్రజలకు విద్యుత్ మీటర్లు ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు అవుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్లు కూడా ప్రారంభమయ్యాయని, నిన్న కల్లూరు లో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించామని అన్నారు. చక్కని ఎమ్మెల్యేను ఎన్నుకున్నారని, సమయాన్ని వృధా చేయకుండా నిరంతరం ప్రజల కోసం మంత్రి తుమ్మల పాటు పడతారని అన్నారు. మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, నేడు 750 మీటర్ల రోడ్డు నిర్మాణం, 330 మీటర్ల డ్రైయిన్ నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసామని, వీటిని వారం రోజులలో ప్రారంభించి మూడు నెలలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని అన్నారు. టౌన్ ప్లానింగ్ కు సంబంధించి ఏవరైనా అక్రమ నిర్మాణాలు, పారిశుధ్య నిర్వహణపై ఫిర్యాదులు నమోదు చేసేందుకు పురపాలక కార్యాలయంలో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 57 వ డివిజన్ అభివృద్ధి కోసం 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేసుకుంటామని అన్నారు. ఈ డివిజన్ లో ఉన్న సమస్యలను స్థానిక కార్పొరేటర్ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారని, మున్సిపల్ శాఖ, ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ యం.డి. రఫీద బేగం, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ ఇంటిపై ఆకతాయిల దాడి



అల్లు అర్జున్ ఇంటిపై దుండగులు దాడికి దిగారు. బన్నీ నివాసానికి వెళ్లిన కొందరు ఇంటి ఆవరణలోని పూల కుండీలను ధ్వంసం చేశారు. అలాగే ఇంటిపైకి టమాటాలు విసిరారు. న్యాయం జరగాలంటూ నినాదాలు చేశారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన ఆకతాయిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అల్లు అర్జున్ నివాసం దగ్గర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆదివారం సాయంత్రం సమయంలో అల్లు అర్జున్ ఇంటి ఆవరణకు వెళ్లి ఓయూ జేఏసీ నిరసనలు తెలిపింది. అంతటితో ఆగకుండా జేఏసీ నేతలు ఇంటిపైకి రాళ్లు, టమాటాలు విసిరారు. ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. కాంపౌండ్ వాల్ ఎక్కి ఆందోళనలు చేశారు. బాధితురాలికి న్యాయం చేయాలంటూ అల్లు అర్జున్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో జేఏసీ నేతలను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట విషయంపై అసెంబ్లీలో సీఎం రేవంత్ మాట్లాడిన తర్వాత అల్లు అర్జున్ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. దీనిపై సోషల్‌మీడియాలో కూడా పెద్దగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఫ్యాన్స్‌కు అల్లు అర్జున్ కీలక సూచనలు చేశారు. తన ఫ్యాన్స్ తమ అభిప్రాయాలను బాధ్యతాయుతంగా వ్యక్తపరచాలని, ఎవరినీ వ్యక్తిగతంగా కించపరిచే విధంగా పోస్టులు వేయవద్దని సూచించారు. ఫ్యాన్స్ ముసుగులో గత కొన్ని రోజులుగా ఫేక్ ఐడీ, ఫేక్ ప్రొఫైల్స్‌తో పోస్టులు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. నెగెటివ్ పోస్టులు వేస్తున్న వారికి దూరంగా వుండాలని నా ఫ్యాన్స్‌కు సూచించారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట

# బౌన్సర్లకు సీపీ స్ట్రాంగ్ వార్నింగ్



సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక మీడియా సమావేశంలో సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ఘటన సమయంలో అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు ఎస్‌హెచ్‌వో కూడా తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు. అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తిరస్కరించామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. థియేటర్ వాళ్లు అల్లు అర్జున్‌కు విషయం చెప్పారో.. లేదో తమకు తెలియదని అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై మాట్లాడిన అనంతరం బౌన్సర్ల సప్లై ఏజెన్సీలకు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బౌన్సర్లు ఇకపై పోలీసులను ముట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే.. ఊరుకునేది లేదని అన్నారు. బౌన్సర్ల ప్రవర్తనకు సప్లై ఏజెన్సీలదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజల ఇబ్బంది గురించి ఆలోచించే బాధ్యత వీఐపీలదే అని పేర్కొన్నారు. అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్ వద్దకు వెళ్లి తొక్కిసలాట విషయం చెప్పామని ఏసీపీ రమేశ్ కుమార్ తెలిపారు. ఒక బాలుడు పరిస్థితి విషమంగా ఉందని.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించామని పేర్కొన్నారు. మేనేజర్ మమ్మల్ని అల్లు అర్జున్ వద్దకు వెళ్లనీయలేదని చెప్పారు. అతి కష్టం మీద వారిని నెట్టుకుంటూ వెళ్లి అల్లు అర్జున్‌కు విషయం చెప్పామని అన్నారు. కానీ సినిమా చూసిన తర్వాతే అక్కడి నుంచి వెళ్తామని చెప్పారని అన్నారు. 10 నిమిషాలు చూసిన తర్వాత డీసీపీ ఆదేశాల మేరకు అల్లు అర్జున్‌ను బయటకు తీసుకొచ్చామని వివరించారు.

# అయిష్టంగానే.. అబ్బాయిగా!



ఎంతోమంది ఆర్టిస్టులు బాలనటులుగా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. సహజమైన నటనతో మెప్పించి.. సక్సెస్ కొట్టారు. అలా.. బాలనటుడిగా ఒక తరానికి గుర్తుండిపోయిన నటి.. అహ్సాస్ చన్నా! పరిశ్రమలోకి అబ్బాయిగా అడుగుపెట్టి.. ఇప్పుడు హీరోయిన్‌గా రాణిస్తున్నది. అయితే, బాల్యంలో తాను బలవంతంగానే బాలుడి పాత్రలు వేసినట్లు తాజాగా చెప్పుకొచ్చింది.ముంబయిలోని పంజాబీ సిక్కు కుటుంబంలో జన్మించిన అహ్సాస్ చన్నా.. ఐదేళ్ల వయసులోనే బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. 'వాస్తు శాస్త్రం' చిత్రంలో సుస్మితాసేన్ కొడుకు 'రోహన్'గా వెండితెరకు పరిచయమైంది. 2004లో విడుదలైన ఈ చిత్రానికి సెన్సేషనల్ డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వం వహించారు. 2006లో కరణ్ జోహార్ దర్శకత్వం వహించిన హిట్ చిత్రం.. 'కభీ అల్విదా నా కెహనా'లోనూ షారుఖ్ ఖాన్ ప్రీతి జింటా కొడుకు 'అర్జున్' పాత్రలో ఒదిగిపోయింది. ఈ సినిమా అహ్సాస్‌కు మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఆ తర్వాత 'మై ఫ్రెండ్ గణేశ్' చిత్రంలో వినాయకుడి స్నేహితుడు 'ఆశు'గా అలరించింది. ఇలా.. బాలనటిగా కంటే, బాల నటుడిగానే ప్రేక్షకులకు దగ్గరైంది అహ్సాస్ చన్నా. అయితే, తనకు ఏమాత్రం ఇష్టం లేకుండానే సినిమాల్లో అబ్బాయి పాత్రలు చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది చన్నా! తాజాగా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ విషయాలను వెల్లడించింది. తమ కుటుంబ సంప్రదాయంలో భాగంగా.. చిన్నతనంలో ఆమెకు గుండు చేయించారట. అప్పుడే 'వాస్తుశాస్త్రం' ఆడిషన్స్ పాల్గొన్నది చన్నా. ఆమె నటనకు ఫిదా అయిన సినిమా బృందం.. బాలనటుడి పాత్రకు ఎంపిక చేసింది. ఆ సినిమా హిట్ అవ్వడంతో.. చన్నాకు వరుస అవకాశాలు దక్కాయి. అయితే.. అవన్నీ అబ్బాయి పాత్రలే! దాంతో బాలీవుడ్ డిమాండ్ మేరకు.. తాను ఎప్పుడూ జుట్టు కత్తిరించుకొనే ఉండేదాన్ననీ, అబ్బాయిల్లానే డ్రెస్సింగ్ చేసుకునేదాన్ననీ వెల్లడించింది. ఈ విధానం తనను మానసికంగా చాలా ప్రభావితం చేసిందనీ చెప్పుకొచ్చింది. "కభీ అల్విదా..' తర్వాత అబ్బాయి పాత్రలు మానేద్దామని అనుకున్నా.. మంచి అవకాశాలు రావడంతో కొనసాగించక తప్పలేద'ని ఆమె వాపోయింది. ప్రస్తుతం హీరోయిన్‌గా సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ బిజీగా మారిపోయిందీ భామ. ఇన్‌స్టాలోనూ అనేక బ్రాండ్లకు అంబాసిడర్‌గా పనిచేస్తున్నది.

# అలా సెర్చ్ చేయడం బాధించింది



కష్ట సమయాల్లో ఇష్టమైనవారి ప్రేమను పొందడమే అసలైన లగ్జరీ.. అంటున్నది బుల్లితెర నటి హీనా ఖాన్! అందానికి తగ్గ అభినయంతో.. టీవీ స్టార్‌గా ఎదిగింది హీనా! జెట్ వేగంతో దూసుకెళ్తున్న ఆమె కెరీర్‌కు.. 'క్యాన్సర్' సడెన్ బ్రేకులు వేసింది. ఈ ఏడాది ప్రారంభంలోనే తాను బ్రెస్ట్ క్యాన్సర్ బారినపడ్డట్టు చెప్పి.. అభిమానులను షాక్‌కు గురిచేసింది. ఒక పక్క కీమోథెరపీ చేయించుకుంటూనే.. అడపాదడపా కెరీర్‌కు సంబంధించిన ఈవెంట్లలోనూ మెరుస్తున్నది. ఇటీవలే.. గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన టాప్-10 నటీనటుల జాబితాలోనూ చోటు దక్కించుకున్నది. అయితే, ఇది తనకు ఏమాత్రం గర్వించదగ్గ విషయం కాదనీ.. అనారోగ్య పరిస్థితుల వల్ల ఇలా గూగుల్ మోస్ట్ సెర్చ్‌లో ఉండే పరిస్థితి ఎవరికీ రావొద్దని కోరుకుంటున్నట్టు 'ఇన్‌స్టా'లో పోస్ట్ పెట్టింది. తానున్న ఈ క్లిష్ట పరిస్థితుల్లో.. తన వర్క్, తన విజయాల గురించి అభిమానులు వెతికి ఉంటే బాగుండేదని రాసుకొచ్చింది కూడా! తాజాగా, తన క్యాన్సర్ చికిత్స ప్రయాణాన్ని.. అందులో ఎదురవుతున్న సవాళ్లనూ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నది. కీమోథెరపీ వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలిపేసే ఫొటోను ఇన్‌స్టా పేజీలో షేర్ చేసింది. ఈ ఫొటో చూసిన ఆమె అభిమానులు.. కంటతడి ఎమోజీలతో తమ మద్దతు తెలుపుతున్నారు. కఠినమైన సవాళ్లు ఎదురవుతున్నా.. సానుకూలంగా స్పందిస్తూ సాగుతున్న హీనా ఖాన్ ప్రయాణం.. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నదని నెటిజన్లు కొనియాడుతున్నారు. 'ఏ రిశ్తా క్యా కహ్లాతా హై' ధారావాహికతో ఓవర్‌నైట్ స్టార్‌గా ఎదిగింది హీనా ఖాన్. ఆ తర్వాత హిందీ బిగ్‌బాస్‌లోనూ ఎంట్రీ ఇచ్చింది.

# అనుకున్నట్టే ట్రోల్ చేశారు



మాటల్లో పొరపాట్లు దొర్లడం సహజం. ముఖ్యంగా సినిమాల విషయంలో ఓ పేరుకు బదులు మరో పేరు చెప్పేయడం ప్రతి ఒక్కరికీ జరుగుతూనే ఉంటుంది. ఇటీవల రష్మిక మందన్నా ఓ ఇంటర్వ్యూలో అలాంటి పొరపాటే చేసింది. విజయ్ 'గిల్లీ' సినిమా గురించి మాట్లాడుతూ 'నేను థియేటర్లో చూసిన తొలి సినిమా 'గిల్లీ'. వెండితెరపై చూసిన తొలి హీరో విజయ్ సార్. అందులోని పాటలంటే నాకు చాలా ఇష్టం. ఆ పాటలకు ఎన్నోసార్లు స్టేజ్‌పై డాన్సులు చేశా.' అని చెప్పుకొచ్చింది. అంతవరకూ బాగానే ఉంది.. చివర్లో 'గిల్లీ.. తెలుగులో మహేశ్ సార్ నటించిన 'పోకిరి'కి రీమేక్' అని సెలవిచ్చేసింది. నిజానికి 'గిల్లీ'.. మహేశ్ 'ఒక్కడు' సినిమాకు రీమేక్. మరి సోషల్ మీడియా ఊరుకుంటుందా!? ట్రోల్స్ మొదలయ్యాయి. ఆ వీడియో షేర్ చేస్తూ, రష్మికను ఆటపట్టించడం మొదలుపెట్టారు. దాంతో నాలిక కరుచుకున్న మన నేషనల్ క్రష్.. వెంటనే మరో వీడియో పోస్ట్ చేసింది.. 'గిల్లీ.. ఒక్కడు రీమేక్ కదా.. ఇంటర్వ్యూ అవ్వగానే అనుకున్నా వీడియోను ట్రోల్ చేస్తారని. అనుకున్నట్టే జరిగింది.. నిజంగా సారీ.. 'పోకిరి'ని అదే పేరుతో తమిళంలో రీమేక్ చేశారుకదా.. నాకు తెలుసు. ఏదేమైనా నాకు వారి సినిమాలన్నీ ఇష్టమే..' అంటూ ఫన్నీ ఎమోజీలు జోడించింది రష్మిక. ఇదిలావుంటే.. 'పుష్ప2' హిట్‌తో మంచి జోష్ మీదున్న ఈ అందాల భామ చేతులో ప్రస్తుతం దక్షిణాదితోపాటు బాలీవుడ్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. కుబేరా, ఛావా, సికిందర్, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాల్లో ఆమె నటిస్తున్నది.